ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 20.08.2024 | సంపుటి : 11 సంచిక : 41 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.APTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## 370 ఆర్టికల్‌ను పునరుద్ధరిస్తాం

ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన నేషనల్ కాన్ఫరెన్స్

శ్రీనగర్(జనంసాక్షి): జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగడంతో రాజకీయ సందడి మొదలయ్యింది. ఈ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతలుగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా సోమవారం శ్రీనగర్‌లో తమ పార్టీ

మిగతా 2లో..



సంపూర్ణ రుణమాఫీ అయ్యేవరకు

## రైతుల పక్షాన పోరాడుతాం

- హరీశ్ రావు

హైదరాబాద్(జనంసాక్షి): రుణమాఫీ కాలేదన్న రైతులను అరెస్టులు చేస్తారా అని ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాపాలన అని ప్రచారం చేసుకుంటూ అప్రజాస్వామిక

మిగతా 2లో..

# ఒలింపిక్స్‌లో పతకాల పంట పండాలి



### తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీ పరిధిలోకే అన్ని క్రీడా విభాగాలు, శిక్షణ సంస్థలు

### క్రీడలకు కేంద్ర బిందువుగా రాష్ట్రం

### ప్రతీ క్రీడకు ప్రాధాన్యం దక్కాలి

- యంగ్ ఇండియా బ్రాండ్‌గా తెలంగాణ
- ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో క్రీడా పాఠశాల
- ఇతర దేశాల ఒలింపిక్స్ సన్నద్ధతపై సమగ్ర అధ్యయనం చేయాలి
- అక్కడ క్రీడాకారులకు శిక్షణ తీరు, ప్రోత్సాహంపై వివరాలు సేకరించాలి
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్(జనంసాక్షి): దేశ క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ యూనివర్సిటీపై ఆయన వారితో చర్చించారు. ఫోర్త్ సిటీలో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏవిధంగా ఉండాలనే దానిపై పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో ప్రతి క్రీడకు ప్రాధాన్యం ఉండాలని, అన్ని రకాల క్రీడలను, క్రీడా శిక్షణ సంస్థలను ఒకే గొడుగు కిందకు తేవడమే స్పోర్ట్స్ యూనివర్సిటీ లక్ష్యమన్నారు. మన దేశంతో పాటు తెలంగాణలోని భౌగోళిక పరిస్థితులు, మన శారీర నిర్మాణ తీరుకు అనువైన క్రీడలు ఏవో గుర్తించి, క్రీడలపై ఉత్సాహం ఉన్న వారిని గుర్తించి వారిని ఆయా క్రీడల్లో ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దశాబ్దాల క్రితమే ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యమిచ్చిన హైదరాబాద్‌ను భవిష్యత్తులో ఒలింపిక్స్‌కు వేదికగా మార్చాలని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించడమే కాకుండా ప్రతి క్రీడలో మన క్రీడాకారులు పతకాలు దక్కేలా వారిని తీర్చిదిద్దాలని, అందులో మన స్పోర్ట్స్ యూనివర్సిటీ క్రీడా కారులు కచ్చితంగా ఉండాల్సిదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

మిగతా 2లో..

## రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీ నామినేషన్

కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు


2లో

### సాంకేతిక కారణాల వల్ల నిలిచిన రుణాలన్నీ

# మాఫీ చేస్తాం

### ఇంతపెద్ద మొత్తంలో మాఫీ దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగలేదు

### విపక్షాల విమర్శలు అత్యంత దారుణం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో జరిగిన రుణమాఫీ.. దేశంలో ఇంతవరకు ఎప్పుడూ జరగలేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రైతులను రుణవిముక్తులను చేయాలని తాము సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ జరగలేదని, వారికి కూడా నూటికి నూరు శాతం రుణమాఫీ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాజకీయ దురుద్దేశంతోనే విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నామని మండిపడ్డారు. ఎర్రమంజిల్‌లోని జలసౌధలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 తర్వాత భాజపా ఎప్పుడూ రుణమాఫీ గురించి మాట్లాడలేదన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న ఆ పార్టీ రైతుల కోసం ఎలాంటి మంచి పనులు చేయలేదని విమర్శించారు. 1.20 లక్షల రైతు ఖాతాలకు ఆధార్ నంబర్లు సరిగా లేవు. అందుకే వారికి రుణమాఫీ జరగలేదు. వాటిని సవరించడానికి ప్రక్రియ మొదలుపెట్టాం. ప్రతి మండలంలో మండల వ్యవసాయాధికారులకు బాధ్యతలు అప్పగించాం. వారు రుణమాఫీ కానీ రైతుల వివరాలను తీసుకొని పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తే రుణమాఫీ చేస్తాం. కొన్ని ఖాతాల్లో వివరాలు సరిగా లేకపోవడం, రేషన్‌కార్డులు లేకపోవడం వల్ల రుణమాఫీ జరగలేదు. మండల వ్యవసాయాధికారులు ఈ సమస్యలను పరిష్కరిస్తారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు కచ్చితంగా ప్రభుత్వం రుణమాఫీ చేస్తుంది. ఈ ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుందని మంత్రి తెలిపారు. డిసెంబర్‌లో రుణమాఫీ చేస్తామని చెప్పి జూలైలోనే రుణమాఫీ మొదలు పెట్టామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని వారికి త్వరలో రుణమాఫీ చేస్తామన్నారు. లక్షా 20 వేల మంది రైతులు ఆధార్ నంబర్లు తప్పుగా ఇచ్చారని.. లక్షా 61 వేల రైతుల ఆధార్ కార్డుల్లో, అకౌంట్స్‌లో పేర్లు తప్పులు ఉన్నాయన్నారు. 4 లక్షల 83 వేల మందికి రేషన్ కార్డుల్లో తప్పులు ఉన్నాయని పేర్కొన్నారు. 8 లక్షల అకౌంట్స్ రెండు లక్షల కంటే ఎక్కువ రుణం తీసుకున్నారని.. 2 లక్షల కంటే ఎక్కువ ఉన్న వారు పై అమౌంట్ కడితే వెంటనే రుణమాఫీ అవుతుందన్నారు. నాడు బీఆర్ఎస్ రుణమాఫీ టోటల్ ఫెయిల్యూర్ అని.. నాడు కేసీఆర్ చేసిన రుణమాఫీ

మిగతా 2లో..



## శవపరీక్షలో భయంకరమైన నిజాలు

కొనఊపిరితో ఉండగానే అత్యాచారం

కోల్‌కతా వైద్యురాలి పోస్ట్‌మార్టమ్ నివేదికలో పలు కీలక విషయాలు

నిందితుడికి లైడిటెక్టర్ పరీక్షకు అనుమతి

కోల్‌కతా(జనంసాక్షి):జూనియర్ డాక్టర్ అభయపై కొన ఊపిరితో ఉన్నప్పుడే లైంగికదాడి జరిగినట్టు పోస్టుమార్టం నివేదికలో వైద్యులు తేల్చారు. గొంతునులమడంతో ఎములకు విరిగిపోయాయని తెలిపారు. ఒంటిపై మొత్తం 14తీవ్రమైన గాయాలున్నట్లు వెల్లడించారు. గొంతు ఎముకలు విరిగిపోయాయని, అభయ శరీరంపై కొరికిన గాట్లు, గోళ్లతో గీచిన గాయాలు ఉన్నాయని నివేదికలో తెలిపారు. బలవంతంగా లైంగిక దాడి జరిగిన ఆనవాళ్లు ఉన్నాయని, దీని కారణంగా ఆమె వ్యక్తిగత అవయవాల వద్ద లోతైన గాయం జరిగినట్లు

మిగతా 2లో..

### గురుకుల పాఠశాలకు భవనాల నిర్మాణానికి

# రూ.5 వేల కోట్లు

- స్థలాల ఎంపిక,డిజైన్లు పూర్తి చేయాలి
- అధికారులతో సమీక్షలో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,ఆగస్ట్19(జనంసాక్షి): తెలంగాణ వ్యాప్తంగా ఈ ఏడాది రూ.5వేల కోట్లతో 30 ప్రాంతాల్లో 120 గురుకుల పాఠశాల భవనాలు నిర్మించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సమీకృత గురుకుల సముదాయాల కోసం నియోజకవర్గాల్లో స్థలాలు, డిజైన్ల ఎంపిక వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. గురుకులాల ఏర్పాటుకు గ్రామీణ ప్రాంతాల్లో 15 నుంచి 25 ఎకరాలు, పట్టణాల్లో 10 నుంచి 15 ఎకరాల భూమి సేకరించాలన్నారు. గురుకులాల్లో అవసరమైన సదుపాయాలపై ఈ నెల 29లోగా నివేదిక

మిగతా 2లో..



## కర్ణాటక ముఖ్యమంత్రికి ఉపశమనం

సిద్దరామయ్యపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశం

వార్త 2లో

### ప్రజాభిప్రాయం మేరకు ఆర్‌వోఆర్ చట్టంలో

# మార్పులు చేస్తాం

### గ్రామ స్థాయిలో నుంచి త్వరలో పటిష్ట రెవెన్యూ వ్యవస్థ అమలు చేస్తాం

### నూతన చట్టంలో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుంది : మంత్రి పొంగులేటి



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో గ్రామ స్థాయిలో రెవిన్యూ వ్యవస్థను ప్రవేశ పెడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రూపకల్పన చేస్తున్న ఈ కొత్త రెవిన్యూ చట్టంలో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు, రైతులకు మంచి జరుగుతుందన్నారు. త్వరలో రెవిన్యూ అధికారులకు ప్రమోషన్స్ ఉంటాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెవిన్యే వ్యవస్థను చులకన చేసిందంటూ.. గ్రామ రెవిన్యూ అధికారులను నియమిస్తామన్నారు. ప్రస్తుతం గ్రామ స్థాయిలో రెవెన్యూలో గ్రామ స్థాయిలో విఆర్‌ఏ లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఈవ్యవస్థ బాగుపడాలంటే అందరం చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ప్రభుత్వంలో తనను నెంబర్1 నెంబర్ 2 అంటున్నారని .. నెంబర్లు ముఖ్యం కాదు పరిపాలన ముఖ్యమన్నారు.రెవిన్యూ మంత్రిగా రైతుల అభివృద్ధి కోసం కోట్లాడతానన్నారు. కాగా అంకిత భావంతో సృజనాత్మకంగా తీసిన ఒక ఫొటో కొన్ని పేజీల వార్తా సారాంశాన్ని అర్థవంతంగా తెలియజేసి, పాఠకులను ఆలోచింప చేస్తుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భం గా సోమవారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఫొటోగ్రఫీ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..

## రాష్ట్రంలో భారీ వర్షాలు

- హైదరాబాద్ నగరంలో కుంభవృష్టి
- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఇబ్బందులు
- మరో మూడు రోజుల పాటు వానలు
- పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలెర్ట్‌లు

హైదరాబాద్(జనంసాక్షి): ఉపరితల ఆవర్తనం ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఉత్తర కర్ణాటకను ఆనుకుని ఉన్న తెలంగాణలో ఆవర్తనం విస్తరించి ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు

మిగతా 2లో..





## ఆర్టీసీ బస్సులో గర్భిణీ ప్రసవం

12లో

పురుడు పోసిన కండక్టర్ , ఏఎన్ఎం

అభినందించిన సంస్థ ఎండి సజ్జన్నార్

## క్యాబ్ డ్రైవర్ల పరిస్థితి దయనీయం

క్యాబ్‌లో ప్రయాణించి సమస్యలు తెలుసుకున్న రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ(జనంసాక్షి):క్యాబ్ డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారుతోంది. రైడ్ బుక్ అయితేనే పని. లేదంటే లేదు.. తొలుత ఉబెర్, ఓలా ఇతర కంపెనీలు డ్రైవర్లకు మంచి కమిషన్ ఇచ్చేవి. తర్వాత కమిషన్లు తగ్గించాయి. రైడ్స్ ఆశించిన స్థాయిలో రావడం లేదు. మెట్రోపాలిటన్ సిటీలో కుటుంబాన్ని పోషించేంత ఆదాయం డ్రైవర్లు పొందడం లేదు. ఇదే విషయాన్ని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గుర్తుచేశారు. సోమవారం రాహుల్ గాంధీ ఉబెర్ క్యాబ్ బుక్ చేసుకొని ఢిల్లీలో ప్రయాణించారు. ఉత్తరప్రదేశ్ ఎటాహ్‌కు చెందిన డ్రైవర్ సునీల్ ఉపాధ్యాయత్‌లో 11 నిమిషాల పాటు మాట్లాడారు. డ్రైవర్ తన సమస్యలను రాహుల్ గాంధీకి వివరించారు. ఆ వీడియోను రాహుల్ గాంధీ సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో క్యాబ్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు స్పష్టమైన విధానాలను రూపొందిస్తామని రాహుల్ గాంధీ వివరించారు. ఆ విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు ఇండియా కూటమి కృషి చేస్తోందని స్పష్టం చేశారు. 'తక్కువ ఆదాయం, ద్రవ్యోల్బణం వల్ల క్యాబ్ డ్రైవర్లు లాంటి చిరుద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. ఇది దేశంలోని కార్మికుల పరిస్థితికి అద్దం పడుతోంది. ఉబెర్ కారులో ప్రయాణించే సమయంలో డ్రైవర్ సునీల్ ఉపాధ్యాయ్‌తో ఇదే విషయం మాట్లాడా. తర్వాత అతని

మిగతా 7లో..

# కాళేశ్వరంపై రేపటి నుంచి బహిరంగ విచారణ

### అఫిడవిట్లు దాఖలు చేసిన అధికారులను విచారించనున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ • త్వరలో సోమేశ్ కుమార్‌కు నోటీసులు





హైదరాబాద్(జనంసాక్షి):కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలకు సంబంధించిన అంశాలపై విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్, బుధవారం నుంచి బహిరంగ విచారణ చేపట్టనుంది. ఇప్పటి వరకు అఫిడవిట్లు దాఖలు చేసిన అధికారులను హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో విచారణ చేయనున్నారు. అఫిడవిట్లలోని అంశాల ఆధారంగా జస్టిస్ పీసీ ఘోష్ వారిని ప్రశ్నించనున్నారు. కమిషన్ తర పున మొదట న్యాయవాదిని నియమించుకోవాలని అనుకున్నప్పటికీ, వివిధ కారణాలతో సాధ్యం కాకపోవడంతో నేరుగా జస్టిస్ పీసీ ఘోష్ వారిని ప్రశ్నించనున్నారు. కాళేశ్వరం ఆనకట్టల అంశాలపై రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఇప్పటికే విచారణ చేసిన నేపథ్యంలో అందుకు సంబంధించిన మధ్యంతర నివేదిక ఇవ్వాలని కమిషన్ ఆదేశించింది. మరోవైపు సోమవారం విజిలెన్స్ డీజీ సీవీ ఆనంద్ జస్టిస్ పీసీ ఘోష్ ముందు హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల అంశాలకు

మిగతా 7లో..

### సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహాన్ని ఆమోదించం

కాంగ్రెస్ నిర్ణయంపై కెటిఆర్ ఆగ్రహం

2లో

### రుణమాఫీపై త్వరలో ఆందోళనలు

రైతుబంధు విషయంలో ప్రభుత్వం విఫలం: కేంద్రమంత్రి బండి

2లో

### మిలిటెంట్ల మెరుపుదాడి

కాశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారి మృతి

2లో

### భుజంగరావుకు బెయిల్

ఫోన్ ట్యాపింగ్‌లో కేసులో మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన కోర్టు

2లో

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
20.08.2024



## గరిబోళ్లకు అండగా ఉప్పల

**హైదరాబాద్(జనంసాక్షి):**నాగోల్ లో ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో సికింద్రాబాద్‌కు చెందిన రేఖ , సిద్దిపేట జిల్లా తడ్కపల్లి గ్రామానికి చెందిన అనూష వివాహానికి పూస్తే మట్టెలు చీర గాజులుటీపీసీసీ ఖఅఅ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అందజేయడం జరిగింది.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక పేద కుటుంబాలకు చెందిన వారికి పూస్తే మట్టెలు చీర గాజులు అందజేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ రావు, రమేష్ గురు స్వామి, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

### అన్నా చెల్లి అనుబంధానికి ప్రతిరూపం రక్షాబంధన్



**హైదరాబాద్(జనంసాక్షి):**రాఖీ పండుగ సందర్భంగా టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త మంజుల ,అఖిల , కాంగ్రెస్ నాయకులు గౌరీ సోదరీమణులు తదితరులు రాఖీ కట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతి రూపం రక్షా బంధన్ అని మమతానురాగాలకు, ప్రేమానురాగాలకు ప్రతీకగా రక్షాబంధన్ నిలుస్తుందన్నారు. సంస్కృతి, సాంప్రదాయ విలువలకు, పవిత్రతకు, సోదర ప్రేమ పటిష్టతకు నిదర్శనంగా, విజయానికి సంకేతమన్నారు. రాఖీ పండుగ ప్రజల జీవితాలలో సుఖశాంతులు నింపాలని ఆడపడుచులు అందరూ సంతోషంగా రాఖీ పండుగ జరుపుకోవాలి అని ఆయన ఆకాంక్షించారు.

## 370 ఆర్టికల్‌ను పునరుద్దరిస్తాం

మేనిఫెస్టోను విడుదల చేశారు. ఆర్టికల్ 370తోపాటు 35ఏని పునరుద్దరిస్తామని ఆయన స్పష్టం చేశారు. వీటితోపాటు మరో 10 అంశాలను మేనిఫెస్టో జాబితాలో పొందు పరిచారు. ప్రజా భద్రత చట్టాన్ని రద్దు చేస్తామన్నారు. అలాగే రాజకీయ ఖైదీలను విడుదల చేస్తామని తెలిపారు.

# ఒలిపింక్స్‌లో పతకాల పంట పండాలి

ఇందుకోసం వారికి నిపుణులైన శిక్షకులతో శిక్షణ ఇప్పించాల న్నారు.రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లోని క్రీడా విభాగాలు, ప్రభుత్వ ఆధ్వర్యంలోని క్రీడా పాఠశాలలు, అకాడమీలు, క్రీడా శిక్షణ సంస్థలు అన్నింటిని స్పోర్ట్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీలో మన దేశ క్రీడాకారులు ఒలింపిక్స్‌లో రాణించే షూటింగ్, రెజ్లింగ్, బాక్సింగ్, అర్చరీ, జావెలిన్ త్రో, హాకీకి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ తర్వాత శిక్షణ ద్వారా పతకాలు సాధించే అవకాశాలు ఉన్న క్రీడల్లో శిక్షణ ఇప్పించాలని సూచించారు. యూనివర్సి టీలో ఆయా క్రీడల్లో శిక్షణకు అవసరమైన వసతులు, ఆహారంతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశించారు... చిన్నతనంలోనే విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలు, వారికి ఏ క్రీడలపై మక్కువ ఉందో ఉపాధ్యాయులు గుర్తించాలని ముఖ్య మం త్రి సూచించారు. అటువంటి విద్యార్థులందరికీ ఆయా క్రీడల్లో శిక్షణ ఇచ్చేలా ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఒక స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. ఆ పాఠశాలల్లో విద్యా బోధనతో ఉంటుందని అయితే క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని, విద్యార్థులకు అక్కడ వారికి నచ్చిన క్రీడల్లో శిక్షణ ఇచ్చి, ప్రతిభ ఆధారంగా వారికి స్పోర్ట్స్ యూనివర్సిటీలో వసతి కల్పించి మరింత పదును తేలేలా శిక్షణ ఇప్పించాలన్నారు.. సమగ్ర అధ్యయ నం.... హైదరాబాద్‌లోని స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశా క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా ఉండాలని, అందుకోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇటీవల ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన దేశాలు, క్రీడాకారుల వివరాలను సేకరించి, ఆయా క్రీడాకారులు పతకాల సాధనకు శ్రమించిన తీరు, ఆయా దేశాలు వారిని ప్రోత్సహించిన తీరు, వారికి ఇచ్చిన శిక్షణ, ప్రోత్సాహం తదితరాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇప్పటికే స్కిల్ యూనివర్సిటీకి యంగ్ ఇండియా పేరు పెట్టామని, స్పోర్ట్స్ యూనివర్సిటీ యంగ్ ఇండియా పేరు ఖరారు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు యంగ్ ఇండియా పేరు పెడతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ యంగ్ ఇండియాకు బ్రాండ్‌గా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. క్రీడా నైపుణ్యాల్లో తెలంగాణ ఒక శక్తిమంతమైన రాష్ట్రంగా గుర్తింపు పొందడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## శవపరీక్షలో భయంకరమైన నిజాలు

ఆ నివేదికలో ఉంది. ఊపిరితిత్తుల్లో అధిక మొత్తం రక్తస్రావం జరిగినట్లు పోస్ట్‌మార్టంలో గుర్తించారు.ఆ సమయంలో ఆమె నిందితుడితో శక్తిమేరకు పోరాడి ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు. నిందితుడు సంజయ్ రాయ్‌కి వైద్య పరీక్షలు నిర్వహించినప్పుడు అతడి శరీరంపై గోళ్లతో రక్కిన గుర్తులు కన్పించాయని సామాచారం.. బాధితురాలి మృతదేహాన్ని పరిశీలించగా.. ఆమె గోళ్లలోని చర్మం, రక్త నమూనాలు నిందితుడి నమూనాలతో సరిపోలినట్లు తెలుస్తోంది. మరోవైపు, వైద్యురాలి మృతదేహాన్ని తొలిసారి చూసిన ఓ సాక్షి మీడియాతో మాట్లాడారు. సెమినార్ హాల్‌లోని పోడియం దగ్గర ఆమె విగతజీవిగా కన్పించింది. ఒంటిపై కుర్తా చిందరవందరగా చిరిగిపోయింది. ట్రౌజర్స్ కన్పించలేదు. మెడ నుంచి మోకాలి వరకు నీలం రంగు బెడ్‌షీట్ కప్పి ఉంది. ఆమె ల్యాప్‌టాప్, నోట్‌బుక్, సెల్‌ఫోన్, వాటర్‌బాటిల్ పక్కనే ఉన్నాయని ఆ సాక్షి ఓ జాతీయ మీడియాకు వివరించారు. సెమినార్ హాల్‌లో విశ్రాంతి తీసుకునేందుకు వచ్చిన ఆమె ఒంటరిగా ఉందని గ్రహించి నిందితుడు దారుణానికి పాల్పడి ఉంటాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**నిందితుడికి లై డిటెక్టర్ పరీక్షకు అనుమతి**

హత్యాచార ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్టయిన నిందితుడు సంజయ్ రాయ్‌కు పాలిగ్రాఫ్/లై డిటెక్టర్ పరీక్ష నిర్వహించేందుకు కలకత్తా హైకోర్టు అనుమతినిచ్చింది. ఈ మేరకు సీబీఐ వర్గాలు సోమవారం వెల్లడించాయి. మంగళవారం అతడికి ఈ పాలిగ్రాఫ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు సమాచారం. ఆగస్టు 9న వెలుగులోకి వచ్చిన ఈ దారుణం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆ జూనియర్ వైద్యురాలు ఆగస్టు 8వ తేదీ రాత్రి విధుల్లో ఉన్న సమయంలో ఈ అఘాయిత్యం జరిగింది. ఈ ఘటనలో సివిక్ వాలంటరీ సంజయ్ రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవడంతో కేసును సీబీఐకి అప్పగిస్తూ ఆగస్టు 13న కలకత్తా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో ఆమెపై సామూహిక అత్యాచారం జరిగి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. లేదా నిందితుడి వెనుక ఎవరైనా ఉండి ఉంటారనే వార్తలు వినిపించాయి. ఈ క్రమంలోనే నిజానిజాలు తెలుసుకునేందుకు సంజయ్ రాయ్‌కు పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహించేందుకు అనుమతినివ్వాలని న్యాయస్థానానికి సీబీఐ కోరింది. తాజాగా అందుకు అంగీకరించిన కోర్టు.. కేసు తదుపరి విచారణను ఆగస్టు 29వ తేదీకి వాయిదా వేసింది.

## రాష్ట్రంలో భారీ వర్షాలు

జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. దీంతో ఐఎండీ రైన్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాలకు తోడుగా గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఉరుములు, మెరుపులతోపాటు పిడుగులు పడే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రతగా ఉండాలని ఐఎండీ సూచించింది. పొలం పనులకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని చెట్లకింద. బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని ఐఎండీ పేర్కొంది. తెలంగాణలో వర్షాలు దంచికొడు తున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే 3 రోజుల పాటు తెలంగాణలో వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం 25 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఉపరితల ఆవర్తనం ద్రోణి ప్రభావంతో ఏపీలోనూ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమలోని కర్నూలు, అనంతపురం, సత్యసాయి, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లోనూ వర్షాలు కురుస్తాయన్నారు. కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. తెలంగాణలో రాగల మూడు రోజుల వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. ఆదివారం ఉత్తర అంతర్గత కర్ణాటక పరిసర తెలంగాణ ప్రాంతం వద్ద కొనసాగిన ఆవర్తనం రాయలసీమ దాని పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తు వరకు విస్తరించి కొనసాగుతోంది.

## తల్లి ఆత్మహత్యతో అనాథగా బాలిక దుర్గ

**ఆసరాగా ఉంటామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్(జనంసాక్షి):**ఆ చిన్నారి కష్టం పగవాడికి కూడా రాకూడదు. అప్పటి వరకు తల్లిచాటు బిడ్డగా ఎదిగిన ఆ చిన్నారికి ఒక్కసారిగా లోకం చీకటిగా మారిపోయింది. ఉన్న ఒక్క బంధం కూడా తెగిపోవడంతో ఒంటరిగా మిగిలిపోయింది. కన్న తల్లి చనిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న 11 ఏళ్ల బాలికకు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'నేనున్నానంటూ' బాసటగా నిలిచారు. బాలికకు అన్ని విధాలుగా అండగా నిలవాలని కలెక్టర్‌కు సీఎం ఆదేశాలు జారీ చేశారు. తల్లి ఆత్మహత్యతో ఒంటరిగా మిగిలిపోయిన బాలిక దుర్గకు అన్ని విధాలా అండగా నిలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నిర్మల్ జిల్లా తానూర్ మండలం బేల్‌తరోడా గ్రామానికి చెందిన ఒంటరి మహిళ మేర గంగామణి (36) శనివారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఆమె ఏకైక కుమార్తె దుర్గ (11) అనాథగా మిగిలింది. తల్లి అంత్యక్రియలకు డబ్బులేకపోవడంతో దుర్గ భిక్షాటన చేసింది. విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించారు. బాలికకు విద్య,వైద్య, ఇతర అవసరాలకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ అభినవ్‌ను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు బాలికకు ఉచిత విద్య అందించేందుకు గురుకుల పాఠశాలలో చేర్పుతామని కలెక్టర్ వెల్లడించారు. వైద్యం, ఇతర సమస్యలేమైనా ఉంటే వాటిని వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.మరోవైపు విషయం తెలుసుకున్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. తానున్నానంటూ భరోసా కల్పించారు. ప్రతిక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయలను తహసీల్దార్ లింగమూర్తి, ఎంపిడివో అబ్దుల్ సమద్ ద్వారా బాలికకు అందించారు. ఆర్థిక చేయూతను అందించి చిన్నారికి విద్యపరంగా ఉచితంగాఅన్ని సౌకర్యాలు కల్పించి పెళ్ళి అయ్యేవరకు బాధ్యత వహిస్తానని హామీ ఇచ్చారు

### ప్రజాభిప్రాయం మేరకు ఆర్‌వోఆర్ చట్టంలో మార్పులు చేస్తాం

ఆయన మాట్లాడుతూ.. ప్రతి రోజు దినపత్రికలు చదవటం అలవాటని, అన్ని వార్తలు చదవక పోయినా అన్ని పేజీలలోని ఫొటోలను చూసి, ఆ వార్తలోని అంశాన్ని అర్థం చేసుకుంటానని తెలిపారు. తెలం గాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభయహస్తం హామీలపై నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలకు వచ్చిన ఫొటో ఎంట్రీలను ఇక్కడ ప్రదర్శించారు. ఉత్తమ ఫొటో గ్రాఫర్లను సన్మానించి అభినందించారు. ఫొటోగ్రాఫర్ల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ అభ్యర్ధిగా సింఘ్వీ నామినేషన్

**హైదరాబాద్(జనంసాక్షి):**

కాంగ్రెస్ తరపున రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. రాజ్యసభలో తొమ్మిది రాష్ట్రాలకు చెందిన 12 స్థానాలకు సెప్టెంబరు 3న ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా, కామఖ్య ప్రసాద్, వివేక్ ఠాకూర్, రాజేభోస్లే, బిప్లబ్ కుమార్ దేబ్(భాజపా), మీసా భారతి(ఆర్జేడీ), దీపేంద్రసింగ్ హుడా, కె.సి.వేణుగోపాల్(కాంగ్రెస్) లోక్‌సభకు ఎన్నికయ్యారు.

## సంపూర్ణ రుణమాఫీ అయ్యేవరకు రైతుల పక్షాన పోరాడుతాం

విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించడం సిగ్గుచేటని విమర్శించారు. రుణమాఫీ కాలేదని అదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియచేస్తున్న రైతులను అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు. పోలీసు యాక్ట్ (30 ఒఆబి) పేరు చెప్పి, జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేయొద్దని పోలీసులు హుకుం జారీ చేయడం హక్కులను కాలరాయడమేనని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలియ చేస్తున్న రైతులను ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారని, అరెస్టులు చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని బీఆర్‌ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతులు రుణమాఫీ కాకపోవడంతో కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయం, బ్యాంకుల చుట్టూ తిరిగి విసిగి వేసారి పోతున్నారని చెప్పారు. ఏం చేయాలో తెలియక చివరకు రో÷-డడెక్కి ఆందోళన చేస్తున్నారని తెలిపారు. అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తున్నదని వెల్లడించారు. ప్రభుత్వం రైతుల రుణమాఫీ సమస్యకు పరిష్కారం చూపకుండా, పోలీసులను పురమాయించి గొంతెత్తిన వారిని బెదిరించడం, అణగదొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమని విమర్శించారు. ఒకవైపు రైతుబంధు రాక, మరోవైపు రుణమాఫీ కాక అన్నదాత ఆవేదనలో ఉన్నాడని చెప్పారు. వ్యవసాయ పనులు చేసుకోవాలా లేక రుణమాఫీ కోసం ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాలా అంటూ కన్నీరు పెట్టుకుంటున్నారని వెల్లడించారు. ఏకకాలంలో ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఆచరణలో మాత్రం అట్టర్ ఎ÷-లాప్ అయ్యారని ఎద్దేవాచేశారు. నమ్మి ఓటేసినందుకు రైతన్నను నట్టేట ముంచారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడ్డట్లు చరిత్రలో లేదన్న విషయాన్ని కాంగ్రెస్ పాలకులు మరిచిపోయినట్లున్నారని చెప్పారు. ఇప్పటికైనా కండ్లుతెరిచి రైతులందరికీ రుణమాఫీ చేయాలని, ఆందోళనలో ఉన్న రైతాంగానికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేశారు. అదిలాబాద్ సహా ఇతర జిల్లాల్లో రైతన్నలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహ రించుకోవాలని, లేదంటే అరెస్టు చేసిన రైతన్నలకు అండగా బీఆర్‌ఎస్ పార్టీ కార్యచరణ ప్రకటిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## సాంకేతిక కారణాల వల్ల నిలిచిన రుణాలన్నీ మాఫీ చేస్తాం

రైతుల బ్యాంకు వడ్డీలకే సరిపోయిందని మంత్రి విమర్శించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఒక తప్పుడు వాదనతో రైతుల్లో ఆందోళన కలుగజేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లుగా దేశంలో ఎక్కడా, ఎప్పుడు, ఏ రాష్ట్రం రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. పార్లమెంట్‌లో వ్యవసాయం గురించి అనేక అంశాలపై మాట్లాడానని.. బీజేపీ రైతు రుణమాఫీ గురించి ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని.. రైతుల మేలు కోసం ఒక్క స్టెప్ కూడా బీజేపీ తీసుకోలేదని మండిపడ్డారు. మన్మోహన్ సింగ్ సర్కారు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేసిందన్నారు. తాము ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. పంద్రాగస్టు నాటికి రుణమాఫీ చేశామని.. మిగిలిన వారికి కూడా రుణమాఫీ చేస్తామన్నారు. పంట నష్టం జరిగితే రైతులకు బీఆర్‌ఎస్ ఒక్క పైసా ఇవ్వలేదని.. నాడు అనేక ఆందోళనలు చేశామని మంత్రి తెలిపారు. ఈ పంట నుంచి సన్నాలకు 500 రూపాయల బోనస్ ఇవ్వనున్నామని పేర్కొన్నారు. రైతులకు పంట నష్టపరిహారం తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇస్తున్నామని వెల్లడించారు.బీఆర్ఎస్ రైతులను మోసం చేసిందని. రైతుల జీవితాలను నాశనం చేసిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు తీసుకున్న రుణం వడ్డీ మొత్తం మేము మాఫీ చేశామన్నారు. గతంలో ప్రజల ఆస్తి ఓఆర్ఆర్‌ను అమ్మి రుణమాఫీ చేశారని మంత్రి పేర్కొన్నారు. 2018లో రైతు రుణమాఫీలో అనేక ఫిర్యాదులు వస్తే వాటి పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన వెల్లడించారు. రైతులను మోసం చేయడం బీఆర్ఎస్‌కు అలవాటు అని.. అధికారంలో ఉన్నా లేకపోయినా బీఆర్ఎస్‌కు ఇది అలవాటేనంటూ ధ్వజమెత్తారు. రెండు లక్షల కంటే ఎక్కువగా రుణం ఉన్న వారు వెంటనే పైన డబ్బులు బ్యాంకులకు చెల్లిస్తే రుణమాఫీ అవుతుందన్నారు బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మవద్దంటూ వ్యాఖ్యానించారు. రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. రుణమాఫీ విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందన్నారు. ఈ సారి నుంచి సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామన్నారు. ప్రకృతి విపత్తులతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

# గురుకుల పాఠశాలకు భవనాల నిర్మాణానికి రూ.5వేల కోట్లు

సమర్పించాలని విద్యాశా ఖను ఆదేశించారు. ఈ సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారు. విదేశా ల్లో చదువుతున్న విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ రెండో విడత నిధులను వెంటనే విడు దల చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విన తిపై డిప్యూటీ సీఎం భట్టి సానుకూలంగా స్పం దించారు. పెండింగులో స్కాలర్‌షిప్ బకాయిల జాబితా ఇవ్వాలని అధికారులకు తెలిపారు. నిర్ణీత గడువులోగా ఓవర్సీస్ స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయించుకునే బాధ్యత అధికారుల దేనని చెప్పారు.

**ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలి**

ప్రభుత్వ ఉద్యోగులందరూ కలిసి రాష్ట్ర ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సచివాలయంలో ఎస్పీడీసీఎల్‌లో పదోన్నతులు పొందిన అధికారులు, ఉద్యోగులు.. ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కను అభినందించారు.ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి భట్టి విక్రమార్క ప్రసంగించారు. ప్రజల జీవితాల్లో మార్పు అంటే వారి జీవనస్థితిగతులు మారడం, కొనుగోలు శక్తి పెరగడం, రాష్ట్ర సంపదలో అంతా భాగస్వాములు కావడం ఆ మార్పు వచ్చినప్పుడే పోరాడి తెచ్చుకున్న ప్రత్యేక రాష్ట్రానికి ఫలితం ఉంటుందన్నారు. ఉద్యోగులందరూ కూడా ఈ రాష్ట్రం నాది, ఈ ప్రభుత్వం నాది, ఈ రాష్ట్ర ప్రజలు నా వాళ్ళు, వాళ్ల సేవ కోసమే నేను నియమించబడ్డారని మీరంతా భావించాలని ఉద్యోగులు, అధికారులకు సూచించారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఉద్యోగులు, అధికారులు బాగా పనిచేసే వాతావరణ కల్పించడం కోసం పదోన్నతులు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.

## మిలిటెంట్ల మెరుపుదాడి

శ్రీనగర్(జనంసాక్షి): జమ్మూ కశ్మీర్‌లో ఉదంపూర్ జిల్లాలోని దుడు ప్రాంతంలో సోమవారం ఉగ్రవాదులు మెరుపు దాడికి దిగారు. ఈ దాడిలో సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారి మరణించారు. దుడు ప్రాంతంలో సీఆర్పీఎఫ్ బెటాలియన్‌ను మరింతగా మోహరించేందుకు భారత సైన్యం చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో బెటాలియన్‌పై ఉగ్రవాదులు మెరుపు దాడికి దిగి.. కాల్పులు జరిపారు. దీంతో సీఆర్పీఎఫ్ అధికారి మరణించారు. జమ్మూలోని కొండ ప్రాంతంలో ఉగ్రవాద వ్యతిరేక చర్యలకు భారత సైన్యం శ్రీకారం చుట్టింది. ఆ ప్రదేశంలో సీఆర్పీఎఫ్ పోస్ట్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాకాలు చేస్తుంది. అందులోభాగంగా సీఆర్పీఎఫ్ బెటాలియన్.. సోమవారం ఆ ప్రాంతానికి చేరుకుంది. ఈ విషయాన్ని పసిగట్టిన ఉగ్రవాదులు.. సీఆర్పీఎఫ్ బృందంపై మెరుపు దాడికి దిగారు. మరోవైపు ఈ ఏడాది జూన్ నుంచి జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాద దాడుల సంఖ్య ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ఈ దాడుల్లో పలువురు భారత సైన్యానికి చెందిన అధికారులే కాక.. జమ్మూ కశ్మీర్ పోలీసులు సైతం భారీ సంఖ్యలో మరణించారు. ఈ దాడులకు తామే బాధ్యులమంటూ ఇప్పటికే పాకిస్థాన్‌కు చెందిన జై షే మహమ్మద్ జేబు సంస్థ కాశ్మీర్ టైగర్ ప్రకటించిన విషయం విధితమే. ఇక జులై 8వ తేదీ కతువా జిల్లాలో ఆర్మీ కాన్వాయిపై ఉగ్రవాదులు దాడికి తెగబడ్డారు. ఈ ఘటనలో ఐదుగురు ఆర్మీ సిబ్బంది మరణించారు. అలాగే జులై 6వ తేదీ కుల్గాం జిల్లాలో రెండు వేర్వేరు ఉగ్రవాద దాడుల్లో ఆరుగురు తీవ్రవాదులు మృతి చెందగా, ఇద్దరు సైనికులు సైతం మృతి చెందారు. రాష్ట్రంలో ఉగ్రవాద దాడులు మరింత పెరగడంతో.. వాటిని అణిచివేసేందుకు మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులోభాగంగా రాష్ట్రంలో ఉగ్రవాద దాడుల నిర్మూలనకు కఠిన చర్యలు అవలంభించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ఆ రాష్ట్ర ఉన్నతాధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికల నగారా మోగింది. దీంతో బీజేపీ కీలక నేతలు ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అలాగే ఇండియా కూటమిలోని కీలక నేతలు రాహుల్, ప్రియాంక తదితరులు సైతం ఆ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. అలాంటి వేళ.. ఎక్కడ ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రత చర్యలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు తెలుస్తుంది.

## భుజంగరావుకు బెయిల్

**హైదరాబాద్(జనంసాక్షి):**ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ2గా ఉన్న మాజీ అదనపు ఎస్పీ భుజంగరావుకు నాంపల్లి కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్యం కారణంగా తనకు బెయిల్ మంజూరు చేయాలని భుజంగరావు వేసిన పిటిషన్ ను విచారించిన ధర్మాసనం 15 రోజుల పాటు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది. కోర్టు ఆదేశాలు లేకుండా హైదరాబాద్ వదిలి వెళ్లరాదని ఆదేశించింది. కాగా, తెలంగాణలో సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావును పోలీసులు మార్చి 23న అరెస్టు చేశారు. బెయిల్ కోసం పలుమార్లు అభ్యర్థించగా.. ఆ పిటిషన్లను కోర్టు తిరస్కరించింది.

## సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహాన్ని ఆమోదించం

**హైదరాబాద్(జనంసాక్షి):**సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడమంటే తెలంగాణ ఆత్మగౌరవంపై దాడి చేసినట్లేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలనుకున్నట్లు వెల్లడించారు. రాఖీ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలపై మండిపడ్డారు. రాజకీయాల్లో అధికారం, పదవులు శాశ్వతం కాదన్నారు. రాష్ట్ర ఆత్మగౌరవాన్ని చాటేలా కేసీఆర్ సచివాలయాన్ని కడితే.. కాంగ్రెస్ సర్కారు రాజీవ్ విగ్రహం చేయడమేంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని.. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెడుతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణకు, రాజీవ్‌కు ఏం సంబంధం ఉందని ప్రశ్నించారు. వందలమంది ప్రాణాలు తీసిన నాయకుడి విగ్రహం పెడతారా ? నిలదీశారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం దారుణ మన్నారు. ప్రస్తుతం విగ్రహాన్ని పెట్టినా బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే తొలగించి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామని తేల్చి చెప్పారు. అలాగే, రాష్ట్రంలో రాజీవ్ పేరుతో ఉన్న రింగ్ రోడ్డు, హైదరాబాద్ విమానాశ్రయం సహా ఇతర సంస్థల పేర్లను సైతం మారుస్తామని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణలో ఇందిరా గాంధీ, రాజీవ్ పేర్లతో హైదరాబాద్‌లో చాలానే ఉన్నాయన్న కేటీఆర్.. కాంగ్రెస్ ఇప్పటికైనా మారకుంటే అధికారంలోకి వచ్చాక మారుస్తామని తేల్చిచెప్పారు. ఇప్పటికైనా కాంగ్రెస్ మనసు మార్చుకుని అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## కర్ణాటక సీఎంకు తాత్కాలిక ఉపశమనం

**బెంగళూరు(జనంసాక్షి):**కర్ణాటక సీఎం సిద్దరామయ్యకు హైకోర్టులో తాత్కాలిక ఉపశమనం లభించింది. ఆగస్ట్ 29వ తేదీ వరకు ఆయనపై ఎలాం టి చర్యలు తీసుకో వద్దని ట్రయిల్ కోర్టును కర్ణాటక హైకోర్టు ఆదేశించింది. ముడా కుంభకోణంలో సీఎం సిద్దరామయ్యను ప్రాసిక్యూషన్ చేసేందుకు ఆ రాష్ట్ర గవర్నర్ తవర్‌చంద్ గెహ్లాత్ అనుమతి ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. గవర్నర్ ఆదేశాలను నిలిపి వేయాలంటూ సీఎం సిద్దరామయ్య సోమవారం హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రిట్ పిటిషన్‌పై సింగిల్ బెంచ్ జడ్జి హేమంత్ చందన్‌గౌడ్ ఆధ్వర్యంలో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సీఎం సిద్దరామయ్య తరపు న్యాయవాదీ అభిషేక్ మను సింఘ్వీ తన వాదనలను వినిపించారు. ఆ క్రమంలో ఆగస్ట్ 29వ తేదీ వరకు సీఎం సిద్దరామయ్యను ఎలాంటి విచారణ జరప వద్దని న్యాయమూర్తికి వివరించారు. దీంతో న్యాయవాది సింఘ్వీ వాదనలతో సింగిల్ జడ్జి జస్టిస్ హేమంత్ చందన గౌడ్ ఏకీభవించారు. దీంతో ఆగస్ట్ 29వ తేదీ వరకు ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకో వద్దని ఆదేశించింది.

## రుణమాఫీపై త్వరలో ఆందోళనలు

**కరీంనగర్(జనంసాక్షి):**రుణమాఫీపై త్వరలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసమని.. రైతు బంధు విషయంలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. రైతులు రైతుబంధు రాక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం నాడు బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేస్తే.. రైతులు రోడ్డు ఎందుకు ఎక్కుతున్నారని ప్రశ్నించారు. రుణమాఫీ చేయకుండా ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీని అవమానించారని చెప్పారు. త్వరలో బీజేపీ ఆధ్వర్యంలో రుణమాఫీపై ఆందోళనలు చేపడతామని.. రైతులకు అండగా నిలుస్తామని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీలోకి వస్తే.. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్‌లోకి వెళ్తారా అని ప్రశ్నించారు.వాళ్లకైనా ఏదో ఒక పార్టీ ఉందని.. మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏ పార్టీలు లేవని విమర్శలు చేశారు. కేటీఆర్ బతుకు ఎటూ కాకుండా పోతుందని ఎద్దేవా చేశారు. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ అవసరం లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల అవసరం కాంగ్రెస్‌కే ఉందని.. అందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటుందని ఆరోపణలు చేశారు.

# సింగరేణి గెస్ట్‌హౌజ్‌పై రెడ్డిగారి పెత్తనం




- అయిన వారికీ రెడ్ కార్పెట్... కానివారికి నొసలి చిట్లింపు
- విశ్రాంతి, కాలకృత్యాల కోసం వచ్చే వారిపై చిర్రుబుర్రు
- విశ్రాంతి గృహంలో ప్రైవేటు వాహనాల పార్కింగ్‌పై నోరు మెదపని వైనం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూలై 19 (జనంసాక్షి) :** 130 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన బొగ్గు ఉత్పత్తి రంగ సంస్థ సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, అధికారుల శ్రమతో నేడు తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలిచింది. ఉత్పత్తి ,ఉత్పాదకత పెంచుకుంటూ దేశానికి వెలుగు జిలుగులు అందిస్తుంది. ఇంతటి మహోన్నతమైన శక్తి వెనుక దాగి ఉన్న శ్రామికుల కోసం యాజమాన్యం కూడా అనేక సౌకర్యాలు కల్పిస్తూ ఏటికేడాది లక్ష్యాలను అధిగమిస్తూ దేశ ప్రగతిలో కీలక భాగస్వామ్యం వహిస్తుంది. కేవలం లాభాల పై మాత్రమే దృష్టి సారించకుండా,కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది. ఇందులో భాగంగా సంస్థ విస్తరించి ఉన్న అరు జిల్లాల నుంచి వివిధ పనుల కోసం సింగరేణి ప్రధాన కార్యాలయం కు వచ్చే సిబ్బందికి విశ్రాంతి గృహాన్ని నిర్మించింది. సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడికి కుటుంబాలతో సహా వచ్చే కార్మికులు, అధికారులు గెస్ట్ హౌస్ లో ఉంటూ పనులు చక్క బెట్టుకుని తిరిగి తమ స్వస్థలాలకు వెళతారు. పెళ్ళిళ్ళు ఇతర శుభ కార్యాలకు వచ్చిన వారు కూడా ఇక్కడ గదుల్లో విశ్రాంతి తీసుకోవచ్చు. బయటి వారు నామ మాత్రపు రుసుము చెల్లించడం, కార్మిక సంఘాల నేతల సిఫార్సుతో స్టే చేయడం పరిపాటి. బయట లాడ్జిలు, ఇతర రెసిడెన్సీ లో వేలాది రూపాయల ఖర్చు, ఆర్థిక భారం పడకుండా సంస్థ ఈ అవకాశం కల్పించింది.ఇంత వరకు బాగానే ఉన్నా ,ఇక్కడ పని చేస్తున్న కొందరు సిబ్బంది నిర్వాకం కారణంగా గెస్ట్ హౌస్ కు చెడ్డ పేరు వస్తుంది. ఒకరిద్దరు ఉద్యోగులు సింగరేణి విశ్రాంతి గృహాన్ని సంస్థ అస్థిగా కాకుండా సొంత ఆస్తిగా భావిస్తూ స్వప్రయోజనాల కోసం వాడుకుంటున్నారనే అరోపణలు వినిపిస్తున్నాయి. గదుల కేటాయింపులో 'రెడ్డి' గారి చేతి వాటం ప్రదర్శన పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మిగిలిన సిబ్బందితో పోలిస్తే ఇతని వ్యవహారశైలి భిన్నంగా ఉంటుందని తనకు నచ్చితే ఒక రకంగా ,నచ్చక పోతే నొసలు చిట్లిస్తూ మాట్లాడతారని కొందరు కార్మికులు జనం సాక్షి బ్యూరో దృష్టికి తీసుకు వచ్చారు. బయటి వారు ముఖ్యంగా కాల కృత్యాలు తీర్చుకొనేందుకు వచ్చే పాత్రికేయులు ఇతర రంగాల ప్రముఖులను సైతం హేళన చేస్తూ పలుమార్లు అవమానకరంగా వ్యవహరించినట్లు తెలుస్తుంది. సంస్థ ఆస్థిని సొంత ప్రాపర్టీగా భావిస్తూ, ప్రైవేటు వాహనాలు సంవత్సరాల తరబడి గెస్ట్ హౌస్ లో ఉన్నా ఈ ' శ్రీనివాస్ ' రెడ్డికి కనపడక పోవడం విడ్డూరంగా ఉందని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గదుల కేటాయింపు లోనూ పలు అవకతవకలు చోటు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. నిష్పాక్షపాతంగా వ్యవహరించాల్సిన ఈ సింగరేణి అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఇక్కడే క్యాంటీన్ లో వర్క్ చేస్తున్న మరో కాంట్రాక్ట్ కార్మికుడు రామకృష్ణతో కలిసి కుమ్మక్కై ఈ విశ్రాంతి గృహాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని అరోపణలు వినిపిస్తున్నాయి. వాహనాలను పార్కింగ్ చేస్తున్న ప్రైవేట్ వ్యక్తుల నుంచి మాముళ్ళ వసూళ్ళతో పాటు వివిధ రూపాల్లో లబ్ధి పొందుతున్నట్లు అందుకే వారిని చూసీ చూడనట్లు వదిలేస్తున్నారని చర్చ జరుగుతుంది. ఇంతకు మునుపు ఇదే గెస్ట్ హౌస్ లో ఓ మేనేజర్ స్థాయి అధికారి పరుపులు, దిండ్లు, ఇతర ఫర్నిచర్ తరలించే ప్రయత్నం చేశారు. కొందరు సిబ్బంది అతనికి దగ్గరుండి ప్రోత్సహించారనే అపప్రధ ఉంది. దీనిపై విజిలెన్స్ అధికారులు విచారణ జరిపించి ఇక పై ఇటువంటి సంఘటనలు జరగకుండా ఇక్కడ సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశారు. ఈ విషయంపై అప్పట్లో మీడియాలో కథనాలు రావడంతో తమ ఆటలు సాగడం లేదనీ గ్రహించి సదరు వార్తా రాసిన పాత్రికేయుల పై కక్ష సాధింపు ధోరణి ప్రదర్శించడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఉన్నతాధికారుల పేరుతో అడ్డుకునే ప్రయత్నాలు జరిగాయి. తమకు పెద్ద స్థాయిలో పరిచయాలు ఉన్నాయనీ, కాంట్రాక్ట్ రద్దు చేసినా ఉద్యోగం నుంచి తొలగించినా, తిరిగి ఇక్కడికే వస్తాం మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని రామకృష్ణ అనే వ్యక్తీ అత్యుత్సాహం ప్రదర్శిస్తూ బహిరంగంగానే మాట్లాడడం కొసమెరుపు. దీన్ని బట్టి ఈ గెస్ట్ హౌస్ కొందరి చేతుల్లో బందీ అయిందనే విషయం చెప్పకనే చెబుతోంది. సంవత్సరాల తరబడి స్థానికంగా పని చేస్తుండడంతో ఇక్కడి ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల్లో ఉండే ప్రముఖులతో పరిచయాలు పెరిగి వారి పలుకుబడినీ ఉపయోగించి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారనే చర్చ జరుగుతుంది. ఇదిలా ఉండగా సంస్థ అతిథి గృహంలో ప్రైవేటు వాహనాలు ఎలా ఉంటున్నాయని కొందరు విలేకరులు సదరు సిబ్బందిని ప్రశ్నించగా తమని ఏమీ తెలియదని బుకాయించే ప్రయత్నం చేయడమే కాకుండా, వెంటనే సంభందిత వాహన యజమానులకు ఫోన్ చేసి చిచ్చు పెట్టే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయటం గమనార్హం. చర్యలు తీసుకోకుండా సమాచారం ఇచ్చిన వారిని ఇరికించే ప్రయత్నం చేయటం,విభజించి పాలించు అన్న చందాన మాట్లాడడం పట్ల విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంస్థ ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, గెస్ట్ హౌస్ లో దూకుడుగా వ్యవహరిస్తున్న తీరుపై విచారణ జరిపించి, వివాదాస్పదంగా మారుతున్న సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## విద్యుద్ఘాతంతో దంపతులు మృతి

- బట్టలు ఆరేస్తుండగా దుర్ఘటన

**ఖమ్మం, ఆగస్టు19 (జనంసాక్షి) :** పండుగపూట విషాదం చోటు చేసుకుంది. విద్యుత్ షాక్‌తో దంపతులు మృతి చెందారు. ఈ విషాదకర ఘటన ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం బస్వాపురం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. బస్వాపురం గ్రామానికి చెందిన బానోతు శ్రీను(42), షమిన(40)లు దాదాపు 20 ఏళ్ల క్రితం ప్రేమ పెళ్లి చేసుకున్నారు. అన్యోన్యంగా సాగిపోతున్న వారి దాంపత్య జీవితంలో ఓ కుమార్తె ప్రియాంక జన్మించింది. భార్యాభర్తలిద్దరూ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. అయితే ఉదయం బట్టలు ఉతికిన షమిన ఇంటి ముందున్న ఇనుప తీగపై ఆరేస్తుండగా.. ఆ తీగకు విద్యుత్ సరఫరా కావడంతో షాక్‌తో అక్కడికక్కడే పడిపోయింది. అదే సమయంలో వారి ఇంటికి వచ్చిన ఓ వ్యక్తి షమిన కిందపడి ఉండటాన్ని గమనించి ఇంట్లో ఉన్న ఆమె భర్త శ్రీనుకు చెప్పాడు. కొంత కాలంగా అనా రోగ్యంతో బాధపడుతున్న షమిన అప్పుడప్పుడు స్పృహతప్పి పడిపోతూ ఉండేది. అలాగే పడిపోయిందను కున్న శ్రీను తన భార్యను లేపేందుకు యత్నించాడు. దీంతో అతడికి కూడా విద్యుత్ షాక్ తగిలి కుప్పకూలిపోయాడు. దీనిని గమనించిన శ్రీను స్నేహితుడు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి ఆ దంపతులను వెంటనే ఇల్లెందు ప్రభుత్వ దవాఖానకు తరలిం చారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. రాఖీ పౌర్ణమి రోజు భార్యభర్తలిద్దరూ ప్రమాదవశాత్తు మృత్యువాత పడడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుల కుమార్తె ప్రియాంక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ రాజారాం తెలిపారు.

## ఆస్పత్రిలోనే రాఖీ కట్టి కన్నుమూసిన యువతి

**మహబూబాబాద్, ఆగస్ట్19 (జనంసాక్షి) :** పండుగపూట మహబూబాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. హాస్పిటల్‌లో కొన ఊపిరితో ఉన్న ఓ యువతి తన సోదరులకు దవాఖానలోనే రాఖీ కట్టి కన్నుమూసింది వివరాల్లోకి వెళ్తే.. నర్సింహులపేట మండలం కోదాడలో డిప్లొమా చదువుతున్న ఓ యువతి(17) ప్రేమ పేరుతో ఓ ఆకతాయి వేధిస్తుండటంతో మనస్తాపం చెంది గడ్డిమందు తాగి ఆత్మ హత్యాయత్నం చేసింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం హాస్పిటల్‌లో చేర్పించారు. కొన ఊపిరితో ఉన్న తాను రక్షాబంధన్ వరకు ఉంటానో లేదోనని భావించి శనివారం రాత్రి తమ్ముడు, అన్నలకు రాఖీ కట్టి గంటల వ్యవధిలో తుదిశ్వాస విడిచింది. కండ్ల ముందే తమ కూతురు ప్రాణాలు కోల్పోవడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

## మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవాళికి ఆదర్శం

- ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్
- సఫాబైతుల్ మాల్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో సీరతున్నబి టాలెంట్ టెస్ట్



**పెద్దపల్లి, ఆగస్టు 19 (జనంసాక్షి) :** మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవజాతికి ఆదర్శమని మజ్లిస్ తహాఫుజ్ ఖత్మె నబువ్వత్ ట్రస్ట్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ అన్నారు. రాబోయే మాసం రబివుల్ అవ్వల్ మాసం సందర్భంగా మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్క రించుకొని పెద్దపల్లి పట్టణంలోని ఎస్బీ, క్రిస్టల్ గెస్ట్ హౌస్ లలో.. సఫాబైతుల్ మాల్ పెద్దపల్లి జిల్లాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర పై టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మౌలాన లయీఖుల్లా, మౌలాన ఇంతియాజ్ ఖాన్ అసాధిల నిర్వహణలో జరిగినఈ కార్యక్రమానికి దాదాపు 200మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ సఫా బైతుల్ మాల్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రతిఏటా మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రను రాబోయే తరాలకు, యువతకు తెలపాల్సిన బాధ్యతను విద్యార్థుల మేదస్సు పెంచేందుకు సీరతున్నబి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయ మని మౌలాన ఇంతియాజ్ ఖాన్ అసాధిని అభినందించారు. వారసత్వంగా మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్తు తరాలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతి ముస్లింపై ఉందన్నారు. నేటి కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ యుగంలో యువత, విద్యార్థులు పెడదారిన పట్టకుండా, చెడు వ్యసనాల బారిన పడకుండా మహమ్మద్ ప్రవక్త జీవిత సూత్రాలు చెప్పారని, వాటిని కుల, మతాలకు అతీతంగా తెలియజేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందన్నారు. టాలెంట్ టెస్ట్ రాసిన విద్యార్థులకు త్వరలో బహుమతులు ప్రధాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మౌలాన జమీల్, మౌలాన అబ్దుల్ హన్నాన్, ముఫ్తి షఫీక్, మౌలాన ఇర్ఫాన్, మౌలాన తౌసీఫ్, హఫీజ్ అంజద్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు సయ్యద్ మస్రత్ తదితరులు పాల్గొన్నారు.

## పురుడు పోసుకోకుండానే తల్లి గర్భంలోనే శిశువుల మృతి


- రోడ్డు సౌకర్యం లేక సకాలంలో ఆసుపత్రికి చేరని మామూలు గ్రామాల ప్రజల దుస్థితి
- ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లే ఉండరు



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి) :** మారుమూల గిరిజన, ఆదివాసీ, దళిత, వెనుకబడిన గ్రామాల ప్రజల పరిస్థితి దారుణంగా తయారయింది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు వర్షాకాలంలో ఆసుపత్రులకు చేరాలంటే నరకమును అనుభవిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే ఆదివారం అర్ధరాత్రి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలంలోని మేరెగూడ గ్రామానికి చెందిన దళిత మహిళ దుర్గం పంచపూల ఆదివారం అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో పురిటి నొప్పులు రావడంతో45 కిలోమీటర్ల దూరంలో గల కాగజ్ నగర్ కు వైద్యం కోసం కాగజ్ నగర్ పట్టణానికి కుటుంబ సభ్యుల సహకారంతో బయలుదేరింది. పెంచికల్పేట్ మండల కేంద్రం నుంచి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో మేరెగూడ గ్రామం ఉంది. ఈ ఊరు చిన్న కుగ్రామం కావడంతో రోడ్డు సౌకర్యం లేదు. దీంతో చేసేది ఏమి లేక ఎడ్లబండి పై గర్భిణీ మహిళ పంచెపులను ఎడ్ల బండి పై ఎక్కించుకొని పెంచికల్పేట్ మండలంలోని ఏల్లూరు గ్రామానికి చేరుకున్నారు. అక్కడికి 108 అంబులెన్స్ రావడంతో అక్కడనుండి కాగజ్ నగర్ పట్టణంలోని ఎల్లా గౌడ్ తోటల గల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ డాక్టర్ లేకపోవడంతో కిందిస్థాయి సిబ్బంది వేరే ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్ళమని సలహా ఇచ్చారు. దీంతో గత్యంతరం లేక పంచ పూల భర్త పోచయ్య ఆమెను పట్టణంలోని జ్యోతి ప్రైవేట్ నర్సింగ్ హెూమ్ కు తీసుకెళ్లారు. అక్కడ పరీక్షలు నిర్వహించిన వైద్యురాలు శిశువు గర్భంలోనే మృతి చెందినట్లుగా నిర్ధారించారు. దీంతో ఆపరేషన్ ద్వారా శిశువును బయటకు తీసి తల్లి ప్రాణాలు కాపాడగలిగారు. కానీ శిశువు మృతి చెందడంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. పంచపుల కు ఇది మూడో కానుపు. తమ మారుమూల గిరిజన గ్రామాలకు ప్రభుత్వాలు మారిన, పాలపులు మారిన కనీసం రోడ్డు సౌకర్యం కల్పించని దౌర్భాగ్య పరిస్థితి నేటికీ దాపురించి ఉండడం బాధాకరమని గిరిజన, ఆదివాసి, దళిత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం గ్రామాల్లో ప్రభుత్వ డాక్టర్లు గాని, వైద్య సిబ్బంది గానీ చూసి పరీక్షలు చేసే పరిస్థితి నేటికీ లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాకాలంలో ఇప్పటికీ4 గురు మహిళలకు గర్భశోకం చెప్పలేదు. గర్భంలోనే శిశువులు చెందిన సంఘటనల పై సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ విషయంలో జిల్లా ఆదివాసి మంత్రి అయినా సీతక్క తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ సైతం చేశారు. అయినప్పటికీ డాక్టర్ల పనితీరులో ఏమాత్రం మార్పు కనబడలేదు లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలి

- మంత్రి శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యే హరీష్ బాబు వినతి



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు కార్మిక సంఘానికి ఎన్నికలు నిర్వహించాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు రాష్ట్ర పరిశ్రమ శాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. సోమవారం హైదరాబాదులో గల మంత్రి శ్రీధర్ బాబు అధికారిక నివాసంలో కలిసి వినతిపత్రం అందించారు. పేపర్ మిల్లు పునః ప్రారంభమై గత ఆరు సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించకపోవడంతో కార్మికుల హక్కులపై, సమస్యలపై మేనేజ్మెంట్ కు గాని ప్రభుత్వానికి గాని కార్మికుల సమస్యలను విన్నవించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పేపర్ మిల్లు గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించబడేవని అప్పుడు కార్మికులకు సంబంధించిన జీతాలు పెంపు గాని, బోనస్ ఇతర సమస్యలు ఏవి ఉన్నప్పటికీ గుర్తింపు కార్మిక సంఘం నాయకులు మేనేజ్మెంట్తో చర్చించే వారిని తెలిపారు. దీనికి మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే హరీష్ బాబు పేర్కొన్నారు. సంబంధిత కార్మిక శాఖ అధికారులకు సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు కార్మిక సంఘానికి ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు తనకు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## మెడికో హత్యాచారం ఘటనకు వ్యతిరేకంగా సీఎంఎస్ ర్యాలీ




**మేడ్చల్, ఆగస్టు 19 (జనంసాక్షి) :** మెడికో అమ్మాయిపై జరిగిన హత్యాచారానికి వ్యతిరేకంగా మేడ్చల్ జిల్లా, కాప్రా మండలం జవహర్ నగర్‌లోని ఈస్ట్ నందమూరి నగర్‌లో సీఎంఎస్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి జ్యోతి, గిరిజ, సావిత్రి, ఐపీవోడబ్ల్యూ స్టేట్ జంద్రల్ సెక్రెటరీ సునీత హాజరై వారు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హత్యాచారాలు, హత్యలకు సీఎంఎస్ తీవ్రంగా ఖండిస్తూ ఈస్ట్ నందమూరి నగర్ అంబేద్కర్ విగ్రహం నుండి వైఎస్ఆర్‌నగర్ వరకు ర్యాలీ నిర్వహించారని, మహిళా పని చేసే చోట రక్షణకు 2013 లో చట్టం తీసుకొచ్చారని, ఆ చట్టాన్ని పటిష్టంగా అమలుపరచాలని కోరారు. అదేవిధంగా దేశంలో 10 నిముషాలకు ఒక అత్యాచారం జరుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. బస్తీవాసులు ఏకమై మాట్లాడుతూ డ్రక్స్ కు బానిసైన పురుష సమాజం చిన్న పిల్లలపైన వ్యవహరిస్తున్న తీరును,ఈ మధ్య కాలంలో జరుగుతున్న దుర్మార్గాలను వినలేక పోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బస్తి మహిళలు జానకి, ఉమ, బాస్మతి, సైదా బేగం, శోభ, రాశిధ బేగం, శారోని, నిక్కిత, భారతి, కలమ్మ, కల, మనియమ్మ, సూదరమ్మ, ఫాతిమా బేగం, హారిక, సోనీ, రేష్మ, రవీనా, తదితరులు పాల్గొన్నారు.

## నంది అవార్డు గ్రహీత దుస వీరేశంను సన్మానించిన బండి సంజయ్



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 19 (జనం సాక్షి) :**జాతీయ పురస్కార నంది అవార్డు గ్రహీత, ఫిజికల్ డైరెక్టర్ దుస వీరేశం ను సోమవారం రోజున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించి సన్మానించారు. మాజీ ప్రధాని పి.వి నరసింహారావు జయంతి ఉత్సవాల సందర్భంగా 2024 సంవత్సరానికి తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో రాణించిన ఐదు రాష్ట్రాలకు చెందిన వారిని ఎంపిక చేశారు. ఇందులో తెలంగాణ రాష్టం నుండి క్రీడా రంగంలో ఫిజికల్ డైరెక్టర్ దుస వీరేశంను జాతీయ పురస్కారం నంది అవార్డ్ కోసం ఎంపికయ్యారు. దూస వీరేశం కరీంనగర్ పట్టణం 58వ డివిజన్ కు చెందిన నివాసి కావడంతో స్థానిక డివిజన్ బిజెపి నేత రాపర్తి ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం రోజున కేంద్ర హెూం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అవార్డు పొందిన దూస వీరేశమును అభినందించి సన్మానించారు.

## విద్యుద్ఘాతంతో పాడి గేదెలు మృతి



**నల్లబెల్లి ఆగస్ట్ 19 (జనం సాక్షి):** ప్రమాదవ శాత్తు విద్యుత్ ఘాతంతో పాడి గేదలు(జెర్సీ ఆవులు) మృతి చెందిన సంఘ టన మండలంలోని కన్న రావుపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన కథనం ప్రకారం కన్నరా వుపేట గ్రామానికి చెందిన పల్నాటి మూర్తి తనకున్నటువంటి పాడి గేదెల (జెర్సీ ఆవులు) పాలతో జీవనం సాగించేవాడు. ఈ నేపథ్యంలో సోమవారం గ్రామ శివారుతోపాటు అర్షన పెల్లి గ్రామ శివారు పచ్చిక బయలులో మేతకు వెల్లిన పాడి గేదలకు ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. మృతిచెందిన పాడి గేదెల విలువ సుమారుగా రూ. లక్ష 60 వెలు ఉంటుందని బాధిత రైతు కన్నీటి పర్యంతమ య్యారు. ప్రభుత్వం వెంటనే తనకు న్యాయం జరిగేలా చూడాలని బాధిత రైతు కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

- ఒకరికి గాయాలు.. కరీంనగర్ ఆస్పత్రికి తరలింపు




**కాసిపేట ఆగస్టు 19 (జనం సాక్షి) :** పాల ప్యాకెట్లతో వెళ్తున్న ట్రాలీ అతి వేగంగా డీవైడర్ ను డీ కొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మందమర్రి మండలం అందుగుల పేటకు చెందిన నవనందుల మల్లేష్ (22) , ఊరు మందమర్రికీ చెందిన బైరినేని బద్రి (18) బైరినేని శంకర్(32)లు ముగ్గురు కలిసి అందుగులపేట్ నుంచి సోమవారం ఉదయం తెల్లవారుజమున పాల ప్యాకెట్లు వేసేందుకు బెల్లంపల్లికి వెళ్తుండగా సోమగూడెం జాతీయ రహదారి కల్వరి చర్చి సమీపంలో ట్రాలీ నడుపుతున్న నవనందుల మల్లేష్ అతివేగంగా అజాగ్రత్తగా నడపగా ఒకసారిగా అదుపుతప్పడంతో ట్రాలీ డి వైడర్ న్ డీ కొట్టింది.. దీంతో అందులో వెళ్తున్న డ్రైవర్ నవనందుల మల్లేష్, బైరినేని బద్రి, అక్కడికక్కడే మృతి చెందారు.. బైరినేని శంకర్ కు గాయాలు కాగా కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని మందమర్రి సీఐ సందర్శించి ప్రమాదానికి గల కారణాన్ని తెలుసుకున్నారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
20 ఆగస్ట్ 2024

# ఆరేండ్లలో 1.91లక్షల అత్యాచారాలు

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223



భారత్‌తో హై అజాద్, హమ్ కబ్ అజాద్ కెహ్ లాయెంగే. అని ఒంటరిగా, నిస్సహాయంగా అత్యాచారాలకు, హత్యాచారాలకు గురి అవుతున్న మన భారతదేశం ఆడబిడ్డల ఆత్మలు ఘోషిస్తున్నాయి. చచ్చి బతుకుతున్న బాధితుల ఆర్థనాదాలు, అరణ్య రోదనలు అవుతున్నాయి. నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కల ప్రకారం 2017 నుంచి 2022 వరకు, అంటే ఆరు ఏండ్లలో మన దేశంలో 1.89 లక్షల అత్యాచారం కేసులు నమోదు అయ్యాయి. ఇందులో బాధితులు 1.91 లక్షల మంది ఉన్నారు. 2023,2024 జులై, ఆగస్టు రికార్డు అందుబాటులో లేదు. అయితే గతం కన్నా మహిళల మీద అత్యాచారాలు పెరిగాయి. గత ఆరు ఏండ్లలో లక్ష 13 వేల మంది అత్యాచారానికి గురిఅయిన వారు 18 నుంచి 30 సంవత్సరాల లోపు వయస్సు ఉన్నవారే ఉన్నారు.





**రేపిస్టులలో తెలిసిన వారే ఎక్కువ**


లక్ష 79 వేల రేప్ కేసులలో రేపిస్టులుగా ఉన్నవాళ్లు బాధితులకు తెలిసిన వారు కాగా, 9,670 కేసులలో ఉన్న రేపిస్టులు గుర్తు తెలియని వ్యక్తులు ఉన్నారు. 2019లో మాత్రమే రాజస్థాన్ లో 5,997, ఉత్తరప్రదేశ్ లో 3,065, మధ్యప్రదేశ్ లో 2,485, మహారాష్ట్రలో 2,299, కేరళలో 2,023 రేప్ కేసులు నమోదు అయ్యాయి. 2018లో ఒక బాలిక రేప్ కేసులో 26 ఏండ్ల యువకుడు కి ఉరి శిక్ష పడింది. 2019 లో ఒక రేప్, మర్డర్ కేసులో తెలంగాణాలో నలుగురు నిందితులను పోలీస్ లు కాల్చి చంపారు. 2020 లో హత్రాస్ గ్యాంగ్ రేప్, మర్డర్ జరిగింది. ఇక్కడ అయితే ఆ దళిత యువతి శవం కూడ కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా కాల్చేశారు. అంకిత బండారి కేసు నిగ్గు తేలలేదు. ఈ నెల 9న జరిగిన కొల్కొతలో ఒక ట్రైని వైద్యురాలి మీద జరిగిన ఘోర అత్యాచారం, ఆమె హత్య. ఇందుకు సంబంధించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ దేశం అంతా ఆందోళనలు జరుగుతున్నాయి. తెలంగాణ లోనూ ఐఎంఎ ఆధ్వర్యంలో వైద్యులు ఓపి లను సైతం కొన్ని గంటలు బంద్ పెట్టి, నల్ల బ్యాడ్జిలతో ర్యాలీ లు నిర్వహించారు. ప్రభుత్వ, సింగరేణి, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు కూడ నిరసనలను వ్యక్తం చేశారు.

**ఉత్తరఖండ్‌లో నర్స్, బాలిక, మీద..**

డాక్టర్స్‌లో ఆక్రోశం కట్టలు తెంచుకుంటున్న నేపథ్యంలో జులై 30 న ఉత్తరఖాండ్ లో జరిగిన ఒక ఘోర సంఘటన వెలుగు చూసింది. ఒక నర్స్ రేప్, దారుణ హత్య జరిగింది. ఆమె విధులు నిర్వహించి ఇంటికి వెళుతున్న సందర్భంగా నర్స్ ను ఫాలో చేసి, ఆమె వద్ద సొమ్ములు దొంగిలించి, ఆమె మీద బండల తో దాడి చేసి కొట్టి చెరచి చంపేశాడు. ఈ సంఘటన కూడ వారం తర్వాత బయట కు వచ్చింది. ఈ నెల 13 న ఇదే రాష్ట్రంలో దేహరాదూన్ అంతరాష్ట్ర బస్ టర్మినల్ వద్ద ఆగి ఉన్న బస్సులో ఐదుగురు ఒక అనాధ బాలిక పై అత్యాచారం జరిపారు. ఇది కూడ అతి పెద్ద గ్యాంగ్ రేప్, ఇందులో ఇద్దరు కామాంధులను పోలీస్ లు అరెస్ట్ చేశారు. ఇలా ఒకదాని వెనుకాల ఒక సంఘటన చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తున్నది. ఒకరి ప్రాణాలు కాపాడే ప్రాణ దాతలకు రక్షణ లేని పరిస్థితి ఉన్నది. ఇంకా సంపూర్ణంగా నిగ్గు తేలని కొల్కొత లో డాక్టర్ పై అత్యాచారం, హత్య సంఘటనకు ఇంకా బాధ్యులుగా ఉన్నవారి మీద చర్యలు తీసుకోవాలని పోరాటం కొనసాగుతున్నది. ప్రభుత్వం ఇస్తున్న హామీలతో వైద్యులు, సామాన్య పౌరులు సైతం సంతృప్తిగా లేరు. సామాన్య, కూలి చేసుకుని, దూర ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకునే వలస జీవులు అయితే, దేశంలో మహిళలకు రక్షణ లేని పరిస్థితిని చూసి ఆందోళన చెందుతున్నారు. లాల్ ఖిలా నుంచి మహిళలపై అత్యాచారాలు, హత్యల పట్ల, వారి రక్షణ పట్ల ఆందోళన వ్యక్తం చేసిన పీఎం నరేంద్ర మోడీ ఎన్నడయిన కనీసం ఒక్క బాధితురాలి ఇంటికి వెళ్లి, కనీసం తనవద్దకు పిలిపించి పరామర్శించిన దాఖలా ఉన్నదా? పీఎం మోడీ నియోజకవర్గం లోని బనారస్ యూనివర్సిటీ లో ఒక యువతి పై అత్యాచారం చేసి బీజేపీ ఐటి సెల్ సభ్యుల గురించి, ఆ సంఘటన గురించి మాట్లాడింది లేదు! అటు మణిపూర్ లో ఇద్దరు యువతులను నగ్నంగా ఊరేగించిన సంఘటన జరిగినా అక్కడి కి పీఎం వెళ్ళలేదు. కొల్కొత డాక్టర్ హత్యాచారం కేసును సుప్రీం కోర్ట్ సుమోటోగా స్వీకరించింది. న్యాయ పోరాటం ఇంకా కొనసాగుతూనే ఉన్నది.

# రాజ్యం రాజ్యాంగం వేరుగా ఉంటాయా?

*రాజ్యం రాజ్యాంగం వేరు కాదు. రాజ్యాంగం రాజ్యంలో భాగమే .రాజ్యంలో కోర్టులు రాజ్యాంగం, చట్టాలు పార్లమెంట్ ,మిలటరీ వగైరా రాజ్యానికి సేవ చేసేవే తప్ప రాజ్యాన్ని వ్యతిరేకించేవి కావు. కాగపోగా రాజ్యాన్ని కాపాడే శక్తివంతమైన నిర్మాణాలే అవి. వీటిని మొత్తం కలిపి రాజ్యాంగ యంత్రము అంటారు.*





వర్గ సమాజాలలో బానిస రాజ్యం, భూస్వామ్య రాజ్యం ,పెట్టుబడిదారీ రాజ్యాలు వున్నాయి. వర్గ రహిత సమాజము నెలకొల్పడంలో భాగంగా సోషలిస్టు రాజ్యాలు గత కాలంలో అస్తిత్వంలో ఉన్నాయి. నేడు భారతదేశములో పెట్టుబడిదారీ రాజ్యం కొనసాగుతున్నది. రాజ్యం అంటే ప్రభుత్వం కాదు. ప్రభుత్వాలు ప్రతి 5 సంవత్సరాలకు ముందుగానీ వెనుక గాని ఎలక్షన్ల రీత్యా గాని ఇతర కారణాల రీత్యా గాని మారవచ్చు. ప్రభుత్వాలు అంటే వివిధ పార్టీల చేత ఏర్పరిచే ప్రభుత్వమని అర్థం. ప్రభుత్వాలు ఎన్ని మారినా రాజ్యం మారదు. రాజ్య స్వభావము మారదు. రాజ్యం అంటే ఒక వర్గ అధిపత్యం కొనసాగించడం కోసం ఏర్పరిచేదే రాజ్యం. భారతదేశంలో వర్గాలు ఏర్పడిన తర్వాత వర్ణాలు ఏర్పడిన తర్వాత చాతురు వర్ణ వ్యవస్థలో క్షత్రియ బ్రాహ్మణ వైశ్య కూటమి కలిగిన పాలకవర్గాలతో అనేక చిన్న చిన్న రాజ్యాలు ప్రాథమిక దశలో కొనసాగినవి. భూస్వామ్యం వ్యవస్థ క్రీస్తు శకం 5వ శతాబ్దంలో ఏర్పడినప్పుడు భూస్వామ్య వ్యవస్థలో భాగంగా నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ ఏర్పాటు చేసినారు. ఆనాడు కేంద్రీకృత రాజ్యాంగా లేదా రాజ్యాలుగా భూస్వామ్య రాజ్యాలు గానే ఉన్నాయి. బ్రిటిష్ వలస పరిపాలనలో భూస్వాములతో కుమ్మక్కు కొనసాగుతూనే పెట్టుబడిదారీ వలస సామ్రాజ్యం కొనసాగింది. వలసధిపత్యానికి తగిన విధమైన చట్టాలు కోర్టులు మిలటరీ పాలన వ్యవస్థ కొనసాగింది. 1947 తర్వాత భారత దేశం పెట్టుబడిదారీ రాజ్యము గానే కొనసాగుతూ ఉన్నది. సైనిక బలగాలు చట్టాలు కోర్టులు పాలనయంత్రాంగం బానిస సమాజంలో ప్రాథమిక రూపంలో ప్రారంభమైతే భూస్వామ్య సమాజంలో ఉన్నత రూపం తీసుకున్నది బానిస సమాజంతో పోల్చుకుంటే భూస్వామ్య సమాజంలో రెగ్యులర్ సైన్యం పెరిగింది కౌటిల్య అర్థశాస్త్రం మనుశాస్త్రం లాంటివి భూస్వామ్య వ్యవస్థకు చట్టాలుగా ఉన్నాయి. రాజు నుండి గ్రామంలో భూస్వామి వరకు పంచాయతీల రూపంలో తీర్పులు చెప్పేవారు ఇవి ఆనాటి కోర్టులే. పెట్టుబడిదారీ సమాజంలో సైన్యం ఆధునికరించబడింది రెగ్యులర్ సైన్యం పారా మిలిటరీ బలగాలు వగైరా పోలీసు బలగాలు ఉనికిలోకి వచ్చినాయి. రాజ్యాంగం ఏర్పడింది రాజ్యాంగం ఆధారంగా వివిధ చట్టాలు చేస్తున్నారు. రాజుకు బదులుగా భూస్వామికి బదులుగా పార్లమెంట్ అసెంబ్లీ గ్రామ ప్రెసిడెంట్ వరకు బూర్జువా ప్రజాస్వామ్య సంస్థలు ఏర్పడినాయి. పెట్టుబడిదారీ రాజ్యంలో అన్నిచోట్ల పెట్టుబడిదారీ వర్గాల అధిపత్యమే కొనసాగుతున్నది. పెట్టుబడిదారీ వర్గాల అధిపత్యము లేని చోటు లేదు. పెట్టుబడిదారీ వర్గాల అధిపత్యము లేని రంగం లేదు. పెట్టుబడిదారీ వర్గ దోపిడికి అతీతమైన వర్గం లేదు. శ్రమ దోపిడీలో మానవ వనరుల దోపిడీలో పెట్టుబడిదారీ వర్గము ఏ విధంగానైతే ఆధిపత్య పాత్ర వహిస్తుందో సమాజంలోని అధిక సంఖ్య ఉత్పత్తి వర్గాలకు శ్రామిక వర్గాలకు వ్యతిరేకమైన శత్రువర్గంగా పెట్టుబడిదారీ వర్గంగా కాకుండా మరొక వర్గం ఏమున్నది? భావజాల రంగంలో మనకు కనపడే కుల మత ప్రాంత పితృస్వామ్యతో పాటుగా మార్కెట్ సంస్కృతి ,విశృంఖల సెక్స్ సంస్కృతి నేడు ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నవి. ఈ ఫ్యూడల్ మరియు పెట్టుబడి దారి సంస్కృతిని పెంచి పోషించేది పెట్టుబడిదారి వర్గాలే. ఫ్యూడల్ సమాజంలోని మత పూజారులను ఆసరా చేసుకుని ఫ్యూడల్ సంస్కృతిని గతానికంటే పది రెట్లు ఎక్కువగా విస్తారంగా ప్రచారం చేస్తున్నారు. ఫ్యూడల్ సంస్కృతితో పాటుగా పెట్టుబడుదారి సంస్కృతి దట్టమైన అబూజ్ మదు కొండలో సైతం అతి తీవ్రంగా వ్యాపిస్తున్నది. ఈ భావజాల వ్యాప్తిలో మార్కెట్ అవసరాల రీత్యా రాజకీయ కారణాల రీత్యా పెట్టుబడిదారీ వర్గాల పాత్రే కీలకమైనది. పెట్టుబడిదారీ వర్గాల అధిపత్యం కొనసాగినంత కాలం శ్రామిక వర్గ ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం ప్రజాస్వామ్యం అధికారం అందని ద్రాక్ష పండే



జంపన్న
(మార్క్సిస్ట్ లెనినిస్ట్ నాయకుడు)

# జూనియర్ వైద్యుల పోరాటం

**న్యాయం కోసం ఆర్‌జీ కర్ హాస్పిటల్**

> *ఏదైనా ఒక హాస్పిటల్ చావు దశలో ఉన్న ఒక రోగిని లేదా మనిషిని బతికించడంలో వార్తల్లోకి వస్తుంది. లేదా, ఒక వినూత్నమైన సర్జరీ చేసి ప్రింట్ మీడియా పేజీలను ఆక్రమిస్తుంది. లేదా, ప్రజల ఆరోగ్య సమస్యల్ని పరిష్కరిస్తూ, ప్రజలకు కోల్పోయిన ఆనందాలను అందిస్తూ కొత్త జీవితాన్ని ప్రజలకు ప్రసాదిస్తుంది. ప్రపంచంలోని ఏదైనా హాస్పిటల్, అది ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్నదైనా, ప్రైవేట్ వారి చేతుల్లో ఉన్నా ప్రజలు ఆశించేది ఇలాంటి చర్యల్నే. కానీ, అత్యంత అమానుషంగా హాస్పిటల్లో ఒక మనిషిని చంపేయడం, అలా, వార్తల్లోకి రావడం చాలా బాధాకరమైన విషయం.*



కేశవ్

ప్రజాస్వామ్యం సిగ్గుతో తలదించుకోవాల్సిన సమయం. Where the head is held high అని రవీంద్రుడు మాట్లాడిన నేలమీద ఇంత రాక్షసత్వమా? ఒక మనిషి ఒక నయం కాని జబ్బుతో హాస్పిటల్ లోకి అడ్మిట్ అయితే, అప్పుడు కూడా ఆ రోగిని బతికించడానికి వైద్యులు నానా రకాలుగా కష్టాలు పడతారు. అయినా సరే, చనిపోవడం అన్నది సాధారణ విషయం. కానీ, ఒక రోగికి ట్రీట్మెంట్ ఇవ్వడానికి, జబ్బుల్ని నయం చేయడానికి, కొత్త జీవితాన్ని అందించడానికి, రోగుల ముఖాల్లో ఆనందపు కిరణాల్ని వెలిగేలా చెయ్యడానికి శ్రమిస్తున్న ఒక వైద్యుడు లేదా వైద్యురాలు ఒక హత్యకు గురయ్యేటప్పుడు అది కూడా హాస్పిటల్ ఆవరణలో అలా జరిగేటప్పుడు ప్రజలు ఒక్కసారిగా షాక్ అవుతారు. అదే జరిగింది ఆర్ జి కర్ హాస్పిటల్ లో. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని 24 పరగణాలు జిల్లాలోని ఒక మెడికల్ కాలేజ్ హాస్పిటల్ ఆర్జీ కర్ హాస్పిటల్. కొన్ని వేల మంది రోగులకు ఆశాదీపం గా నిలుస్తుంది. ఈ హాస్పిటల్. 24 పరగణాలు జిల్లా జనాభా కూడా చాలా ఎక్కువ. పారిశ్రామిక ప్రాంతం కావడంతో ప్రజల సంఖ్య కూడా ఈ జిల్లాలో ఎక్కువ. ఈ ప్రజలందరికీ ప్రైవేట్ మాధ్యమంలో చికిత్స అందేటప్పుడు అది పాకెట్ కి కన్నం చేస్తుంది. అలాంటి సందర్భంలో, అలాంటి నేపథ్యంలో ఇలాంటి ప్రభుత్వ ఆసుపత్రులు చాలా సేవలను అందిస్తాయి. గత కొన్ని సంవత్సరాల నుండి, దశాబ్దాల నుండి ఈ హాస్పిటల్ ఎన్నో వేల మంది రోగులకు ఉచిత సేవల్ని అందించింది. ఉచిత సేవలను అందించింది. హాస్పిటల్లో విపరీతమైన రద్దీ ఉన్నప్పటికీ సేవలు అందుకున్న రోగులు కొన్ని వేల మంది ఉన్నారు. వైద్యులు కూడా నిరంతరం శ్రమిస్తూ వైద్య సేవలో మునిగి ఉన్నారు. అయితే, ఒక సంస్థ ఎంత గొప్ప సేవ చేసినప్పటికి ఒక పొరపాటు జరిగేటప్పుడు, సభ్య సమాజం భరించలేనంత ఒక నేరం జరిగేటప్పుడు ఆ ఆసుపత్రి ఎన్ని సేవలను అందించినప్పటికి ప్రజలు ఆ నేరం పట్ల ప్రశ్నించడం విడిచిపెట్టరు.

గత 9 ఆగస్టులో ఆర్జి కర్ హాస్పిటల్ సెమినార్ హాల్లో ఒక మెడికల్ ట్రైని హత్యకు గురి కావడం, మానభంగానికి గురి కావడం ఇప్పటికి కూడా ప్రజలు జీర్ణం చేసుకోలేకపోతున్నారు. అత్యంత దారుణంగా, పైశాచికంగా ఒక వైద్యురాలి పట్ల అమానుషమైన చర్య ప్రజలు భరించలేకపోయారు. ఇది రాష్ట్రం మొత్తం మీద కాకుండా, దేశం మొత్తం మీద నిరసన వెల్లువలను రేకెత్తించింది. ప్రపంచంలో కూడా అక్కడక్కడ నిరసనని అందించింది. ఒక విద్యా సంస్థ అయినా, ఒక హాస్పిటల్ అయినా ప్రజలు అత్యంత విశ్వాస భావంతో ఉంటారు. కనీసం ఇక్కడైనా సరే పౌరులు సురక్షితంగా ఉండగలరని భావిస్తారు. అయితే, ఇక్కడ కూడా అన్యాయం జరిగేటప్పుడు, ఇక్కడ కూడా స్త్రీలకు రక్షణ లేనప్పుడు, హాస్పిటల్ లో కూడా ఒక మహిళా డాక్టర్ అత్యంత దారుణంగా హత్యకు గురయ్యేటప్పుడు గుండెల్లో బాధ నింపేస్తుంది. ఆగని కన్నీళ్లు ప్రశ్నిస్తాయి. ఈ కన్నీళ్లు నిస్సహాయమైన కన్నీళ్లు కావు





న్యాయం కోసం ప్రశ్న కోసం వెతుకుతున్న కన్నీళ్లు. అర్థరాత్రి స్వాతంత్ర్యం సాధించుకున్న మనం ఆ అర్థరాత్రి న్యాయం కోసం స్వేచ్ఛ కోసం సమానత్వం కోసం రాక్షసత్వం నుండి విముక్తి కోసం మరల కోల్కతా రోడ్లమీదకు ఈ కన్నీళ్లు వస్తాయి వుయ్ వాంట్ జస్టిస్ అని నినదిస్తాయి. నిరసనతో రాష్ట్రం మొత్తం మీద వేలకొలది విద్యార్థులూ, భారత పౌరులు రోడ్లమీదకు వచ్చారు. స్వాతంత్ర ఉత్సవాలను జరుపుకుంటున్న నేపథ్యంలో మరలా న్యాయం కోసం ముందుకు వచ్చారు. ఇదో మర్చిపోలేని చరిత్ర, కోల్కతాలో రోడ్లమీద మాత్రమే కాదు. హైదరాబాద్, ఢిల్లీ ఇలా దేశం మొత్తం మీద నిరసన స్వరాలు వినిపించాయి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కూడా అత్యంత ప్రతిభావంతంగా నిరసన ప్రదర్శించింది. నీచాతి నిచమైన ఇలాంటి చర్యల పట్ల మానవజాతి విపరీతమైన ఆవేదనకు గురవుతుంది.

హత్య ఒక కోణం అయితే, దాన్ని కప్పి పుచ్చే ప్రయత్నాలు మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి.. ముందుగా ఒక హాస్పిటల్లో ఒక వైద్యురాలు హత్యకు గురి కావడం అన్నది చాలా సిరియస్ విషయం. దానికి తోడు అది ఆత్మహత్యగా అభివర్ణించి కుటుంబ సభ్యులకు ఆది ఒక సాధారణ చర్యగా మార్చేయడానికి ప్రయత్నించడం మరింత ఆశ్చర్యం కలిగిస్తుంది. దాంతోపాటు, అధికారులకు శిక్షలకు బదులు మరో హాస్పిటల్ కి అదే హెూదాలో ట్రాన్స్ఫర్ చేసేయడం అది మరింత ఆశ్చర్యం కలిగిస్తుంది. దాంతోపాటు ఇంత పెద్ద పోలీసు యంత్రాంగం ఉన్నప్పటికీ, ఒక పెద్ద మూక కొన్ని వేల మంది హాస్పిటల్ లోకి ప్రవేశించి విధ్వంసం సృష్టించి సిరియస్ రోగుల్ని, ఉద్యమం చేస్తున్న మెడికల్ విద్యార్థులని భయభ్రాంతులను చేయడం మరింత ఆశ్చర్యం కలిగిస్తుంది. ఏ నేరాలను కప్పిపుచ్చడానికి, ఏ సాక్ష్యాన్ని అంతం చెయ్యడానికి, ఏ అవినితి ముఠాని రక్షించుకోవడానికి ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయని పౌరులకు నేడు ప్రశ్నలు వస్తున్నాయి ఆ ప్రశ్నలకు సరైన సమాధానం అందజేయాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాలదే కదా! ప్రజాస్వామ్య ప్రభుత్వాల నుండి ప్రజలు కనీసం కాస్తంత న్యాయం కోరుకుంటారు. అది దొరకడంలో ఇబ్బంది కలిగినప్పుడు ప్రజల నిరసన పెరుగుతుంది. ప్రజాస్వామ్యాన్ని సరిదిద్దడానికి, అస్తవ్యస్తమవుతున్న మానవ హక్కుల్ని మరల సరిదిద్దడానికి సివిల్ సొసైటీ క్రియాశీల పాత్రలోకి వచ్చేస్తుంది. ఇప్పుడు, అదే జరుగుతుంది. ఈ నేరంలో ఒక సివిక్ వాలంటీర్ ఉన్నట్టు మనకు తెలుస్తుంది. అయితే, అంత అర్ధరాత్రి వేళ ఒక సివిక్ వాలంటీర్ ఒక సెమినార్ హాల్లోకి ప్రవేశించడం ఎలా జరిగిందనే విషయం మరిన్ని ప్రశ్నలకు దారితేస్తుంది. మహిళ పట్ల అత్యంత దారుణమైన కిరాతక చర్య ఒక వ్యక్తి వల్ల సాధ్యమా అనే ప్రశ్నలు కూడా వస్తున్నాయి. హాస్పిటల్ లో ఏదైనా జరగరాని పనులు జరుగుతున్నాయా? విపరీతమైన డబ్బుకు కక్కుర్తి పడి ఏవైనా నేరాలు జరుగుతున్నాయా? వాటిని బాధ్యతగా ఎదిరించడం ద్వారా ఇలాంటి పరిస్థితిని ఒక మహిళ ఎదుర్కొందా? అనే ప్రశ్నలు పౌర సమాజానికి నేడు వస్తున్నాయి. ఈ కేసులన్నీ న్యాయస్థానంలో నేడు ఉన్నాయి. కాబట్టి న్యాయస్థానాలు ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ప్రజలకు న్యాయం ఇవ్వడంలో తమ పాత్రను తాము ఎలానూ నిర్వర్తిస్తాయి? ఈ సివిక్ వాలంటీర్ కి ఉరిశిక్ష వేసేయాలని చాలామంది డిమాండ్ చేస్తున్నారు కానీ చిన్న చేపల వెనక పెద్ద చేపలు ఏవైనా ఉన్నాయా? సంస్థాగతమైన ముఠా దీని వెనక ఏదైనా ఉందా? ఏదైనా నేర ప్రపంచం ఈ ఘాతుక చర్య వెనుక నక్కి ఉందా? ఇలాంటి ఎన్నో విషయాలను పరిశోధన చెయ్యకపోతే ఇలాంటి నేరాలే మరలా పునరావృతం అవుతాయి. కాబట్టి, పరిశోధన చేసే సంస్థలకు పరిశోధన చేసే అవకాశం ఇవ్వాలి. నేరాలను వేరుతో పెకిలించాలి. ఒక వ్యక్తికి శిక్ష వేసినంత మాత్రాన, ఉరి తినిపించినంత మాత్రాన ఈ నేరవ్యవస్థ ఈ అక్రమాల వ్యవస్థ సరిదిద్దుకోదు. నేరం చేసిన వ్యక్తులకు శిక్ష పడడం అవసరం. ఇది కనీస పరిష్కారం. కనీస న్యాయం. కానీ, అంతకంటే ఉన్నతంగా వ్యవస్థాగత మార్పులు జరగాలి.

> **చిన్న చేపల వెనక పెద్ద చేపలు ఏవైనా ఉన్నాయా? సంస్థాగతమైన ముఠా దీని వెనక ఏదైనా ఉందా? ఏదైనా నేర ప్రపంచం ఈ ఘాతుక చర్య వెనుక నక్కి ఉందా? ఇలాంటి ఎన్నో విషయాలను పరిశోధన చెయ్యకపోతే ఇలాంటి నేరాలే మరలా పునరావృతం అవుతాయి. కాబట్టి, పరిశోధన చేసే సంస్థలకు పరిశోధన చేసే అవకాశం ఇవ్వాలి.**

(మిగతా భాగం రేపటి సంచికలో..)

# గల్ఫ్ దేశాల్లో మళయాళీలు

## ఎక్కువ.. కారణమేమిటి?


కేరళ రాష్ట్రంకి చెందిన ప్రజలు అత్యధికంగా గల్ఫ్ దేశాల్లో ప్రవాసం ఉండే విషయం అందరకీ తెలిసిందే. కువైట్‌లో ఉండే విదేశీయుల్లో 80శాతం దాకా మన దేశంలోని కేరళ నుంచి వెళ్ళినవారే. గల్ఫ్ దేశాల్లోని అవకాశాల్ని మొట్ట మొదటిగా గుర్తించి వాటిని అందిపుచ్చు కోవడం వల్ల వారి ఆధిపత్యం అక్కడ అనేక రంగాల్లో అలా కొనసాగుతూనే ఉంది. 1972 నుంచి 1983 మధ్యకాలంలో వచ్చిన గల్ఫ్ బూంని మళయాళీలు బాగా వినియోగించు కున్నారు. అక్షరాస్యత ఎక్కువగా ఉండటం, సాంకేతిక నైపుణ్యం గల కోర్సులు చేయడం వల్ల చాలా మంది క్లర్కులుగా, ఆర్కిటెక్ట్ లుగా, నిర్మాణ రంగంలో సూపర్వై జర్లుగా, ఇంజనీర్లుగా ఇలా మంచి అవకాశాల్ని పొందగలిగారు. మొదటి తరం వారు ఆ తర్వాత తమ బంధువుల్ని, స్నేహితుల్ని ఇక్కడకి తీసుకువచ్చారు.

ప్రస్తుతం వాళ్ళ సంఖ్య గల్ఫ్ దేశాల్లో ఎలా ఉందంటే యు.ఏ.ఈ.లో 7,73,624 మంది, కువైట్ లో 6,34,728 మంది,సౌదీ అరేబియా లో 4,47,440 మంది,ఖతర్ లో 4,45,000 మంది,ఒమన్ లో 1,34,019 మంది,బహ్రైన్ లో 1,01,556 మంది ఉన్నారు. అక్కడి నుంచి వాళ్ళు పంపించే విదేశీ మారకద్రవ్యం వల్ల కేరళ రాష్ట్రం యొక్క ఆర్థిక చిత్రపటం మారిపోయిందని చెప్పాలి. ప్రతి ఏటా రమారమి 60,000 కోట్ల రూపాయలు కేరళ రాష్ట్రానికి వస్తుంటాయి. తాము ఆ దేశాల్లో పనిచేసి సంపాదించిన ధనంలో ప్రతి ఒక్కరు కొంత వెనక్కి తమ కుటుంబాలకి పంపిస్తుంటారు. మిగతా దేశాలతో పోలిస్తే మళయాళీ ప్రజలు గల్ఫ్ లో ఎక్కువ గా ఉండటానికి అనేక కారణాలు ఉన్నాయి. ఎన్నో శతాబ్దాల నుంచి అరబ్బు దేశాలతో కేరళ రాష్ట్రానికి సముద్ర మార్గాల ద్వారా వ్యాపారం జరగడం ప్రధాన కారణం.

కేరళ రాష్ట్రం లో పెద్ద పరిశ్రమలు తక్కువ. పర్యావరణంపై ప్రజల చైతన్యం ఎక్కువగా ఉంటుంది. ట్రేడ్ యూనియన్‌ల ప్రభావం వల్ల పెద్ద పెట్టుబడిదారులు రావడానికి వెనకడుగు వేస్తుంటారు. కాబట్టి మంచి సంపాదన ఎక్కడ ఉన్నా సగటు మళయాళీ ప్రవాసిగా వెళ్ళడానికి సిద్ధంగా ఉంటాడు. యువతులు కూడా దూర ప్రదేశాలు వెళుతుంటారు. కోల్కతా, ముంబాయి, ఢిల్లీ ఇంకా దేశం లో ఎక్కడ అవకాశాలు ఉన్నా వెళుతుంటారు. ముఖ్యంగా నర్సింగ్ వృత్తి పరంగా చూస్తే దేశ విదేశాల్లో కేరళ నర్స్‌లకి మంచి డిమాండ్ ఉంది. దేశంలో ఏ కార్పోరేట్ ఆసుపత్రి ని చూసినా అత్యంత ఎక్కువ సంఖ్య లో కేరళ రాష్ట్రానికి చెందిన నర్సు లే ఉంటారు. గల్ఫ్ సంపద ఎంత ప్రధాన పాత్ర కలిగి ఉందంటే చాలామంది మళయాళీ బిలియనీర్లు ఆ దేశాల్లో నే వ్యాపారం చేసి తర్వాత మిగతా దేశాల్లో తమ బిజినెస్ ల్ని విస్తరించారు.

ముథూట్ గోల్డ్ ఫైనాన్స్ గానీ, జాయ్ అలుక్కాస్ గోల్డ్ కంపెనీ గానీ గల్ఫ్ దేశాల సంపదతో విస్తరించినవే. యూసుఫ్ ఆలీ (లూలూ గ్రూప్) ,షం షేర్ వయలిల్ (విపిఎస్ హెల్త్ కేర్), సన్నీ వర్కీ (జెంస్ ఎడ్యుకేషన్), పిఎన్సి మీనన్ (శోభ గ్రూప్), జార్జ్ ముథూట్ ఇలాంటి మళయాళీ కుబేరులంతా వ్యాపారం గల్ఫ్ దేశాల్లో చేసి ఆ తర్వాత మన దేశం లో విస్తరించినవారే. ఇప్పటికీ వారి ప్రధాన కేంద్రాలు అక్కడే ఉన్నాయని చెప్పాలి. కేరళ ప్రభుత్వానికి రెవెన్యూ ద్వారా ఒక ఏడాదికి ఎంత ధనం వస్తుందో దానికి రమారమి రెండింతలు గల్ఫ్ నుంచి ధనం వస్తుంది. గల్ఫ్ నుంచి వచ్చీ పోయే ప్రయాణీకుల కోసం కేరళలో నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్నాయి. వారి బాగోగులు చూడటానికి ప్రత్యేకం గా ఒక మంత్రిత్వ శాఖ ఉంది. కొచ్చి, కోజీకోడ్, మలప్పురం, కన్ననూర్ వంటి ప్రాంతాలు గల్ఫ్ నుంచి వచ్చే అనేక వస్తువుల్ని ధారళంగా అమ్ముతుంటారు.

గల్ఫ్ నుంచి వచ్చే ధనం వల్ల కన్స్యూమరిజం బాగా పెరిగిందనే ఒక ఆరోపణ ఉన్నది. గల్ఫ్ నుంచి వచ్చిన లేదా అక్కడ పనిచేసే యువకులకి పెళ్ళి విషయం లో మంచి డిమాండ్ ఉన్నది. మరి అక్కడ విషాధ గాధలు లేవా అంటే ఉన్నాయి. స్థానికంగా ఉన్న ఆస్తి తాకట్టు పెట్టి గల్ఫ్ వెళ్ళి అనుకున్న పని దొరక్క పడరాని పాట్లు పడే వారూ ఉన్నారు. అక్కడి పత్రికల్లోనూ, టీ.వి. చానెళ్ళలోనూ అలాంటి వారి కోసం ప్రత్యేకంగా కొంత స్పేస్ కేటాయిస్తారు. ఇటీవల వచ్చిన ఆడు జీవితం (గోట్ లైఫ్) సినిమా అలాంటి వారి బాధల్ని చిత్రించినదన్న సంగతి తెలిసిందే. ఏది ఏమైనా కేరళ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకి దన్నుగా నిలిచి, లక్షలాది మధ్య తరగతి ప్రజలకి ఉపాధి చూపిన గల్ఫ్‌దేశాల చము రు నిల్వలు ఇంకా చాలా కాలం ఉండాలని ఆశిద్దాం.



మూర్తి కెవివిఎస్
78935 41003

## నిత్యసత్యం

వంద తుపానులు వచ్చిన
వికసించాలనుకున్న
పూలు
వికసిస్తూ నే ఉంటాయి
ఎన్ని అవాంతరాలు
ఎన్ని అణిచి వేతలు
ఎదురైన
విప్లవ పతాకాలు
రెపరెప లాడుతునే ఉంటాయి

రేడియమ్
9291527757

## మళ్లీ రావా...

రాత్రి మేడమీద
హాయిగా వీస్తున్న చల్లటి గాలిలో
నిండు పున్నమిలో చంద్రున్ని చూస్తూ..
రాని కునుకు కోసం అలా కనులు వార్చా
ఏవేవో జ్ఞాపకాలు
హృదయ అంతరంగాల్లోంచి
గుచ్చి గుచ్చి నిద్ర లేపుతున్నాయ్..

మెల్లగా కళ్ళు తెరిచా..
ఎదురుగా నింగిలోని చందమామలో
నీ మోము దర్శనమిస్తోంది
తాకాలని చూస్తే..
చేతికి అందనంత దూరం వెళ్లిపోయావ్..
ఎడారిలో ఎండిన చెట్టులా ఉన్న
నా జీవితంలోకి
ఓ వర్షపు చినుకులా వచ్చి
నాలో కొత్త ఆశలు చిగురించేలా చేశావ్
ఆప్యాయతనిచ్చావ్.. అనురాగాన్ని
పంచావ్..
చెలిమిని చూపెట్టావ్..
ప్రేమతో నీ కౌగిలిలో బంధించావ్..
ఏమైందో తెలియదు
మళ్ళీ నన్ను ఒంటరిని చేసి
ఎడారిలో వదిలి వెళ్ళావ్..
నీతో గడిపిన క్షణాలని తలచుకుంటూ
ఉబికి వస్తున్న కన్నీళ్ళతో
నా జీవితాన్ని తడి చేసుకుంటున్నా..
మళ్ళీ రావని నాకు తెలుసు
కానీ నా మనసు కోరిక మేరకు
మళ్ళీ ఒకసారి రావా..



కోనేటి నరేష్
శ్రీ సత్యసాయి జిల్లా
8499847863

## మగతనమా? మానవత్వమా?

సిగ్గూలజ్జా భయం...
పశ్చాత్తాపం...లేశమైన
లేకండా
పశువాంఛతో
రగిలిపోయే
ఈ కామాంధులకు ఇక
భూమిపై
జీవించే హక్కు
ఎక్కడిది..?
మరేం చేయాలి..?
మానవత్వం మరచిన...
బరితెగించిన ఈ
మానవమృగాలను...?
ఏ "మగతనాన్ని"
చూసుకొని గర్విస్తున్నారో...
మత్తులో
మునిగిపోతున్నారో...
విచ్చలవిడిగా
తిరుగుతున్నారో...
విషసర్పాలై బుసలు
కొడుతున్నారో...
వీరంగం చేస్తున్నారో
విర్రవీగుతున్నారో...

పిచ్చికుక్కలై.రెచ్చిపోతున్నారో
ఆ "మగతనాన్ని" రంపంతో
కోయాలి
ప్రపంచమంతా వీక్షిస్తుండగా
బహిరంగంగా
ఉరితియ్యాలి..
అప్పుడే...కీచకుల
క్రూరత్వానికి
బలిలైపోయిన ఆ
అమాయకపు
ట్రైనీ డాక్టర్ మౌమిత
ఆత్మకు శాంతి...
జీవశ్చవాల్లా...బాధితుల్లా
బ్రతికి ఉన్న
కన్నవారికి
కాసింత...ఉపశమనం...
కరుడుగట్టిన కామాంధులకు
కనువిప్పు...

పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్
9110 784502

# తాగునీటికై రోడ్డెక్కిన మహిళలు

- వారం రోజులుగా నీటి సరఫరా బంద్
- వికారాబాద్ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఇదే తంతు
- శ్రావణమాసం పండగ పూట ప్రజలకు నీటి ఇక్కట్లు
- సీఎం జిల్లాలో దుస్థితి



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 19(జనంసాక్షి):**
ఊర్లలో ఉన్న తాగునీరు బోరు బావి చేదుడు బావిలను మూసేశారు. మిషన్ భగీరథ నీళ్లు రాక పాయే. శ్రావణ మాసం పండగల పూట ప్రజలకు నీటి ఇక్కట్లు మొదలాయే. ఇంకేముంది ప్రభుత్వాన్ని ప్రజాప్రతినిధులను అధికారులను నిలదీస్తూ మహిళా లోకం నీటి కోసం కాలి బిందెలతో రోడ్ ఎక్కారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా పెద్దెముల్ మండలంలోని మంబాపూర్ గ్రామంలో జరిగింది. వికారాబాద్ తాండూర్ హైవేపై మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలియజేస్తూ రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్ జామ్ అయింది తాండూరు వికారాబాద్ హైవేపై వాహనాలు నిలిచిపోయాయి పండగ పూట గ్రామాలకు వెళుతున ప్రయాణికులు మహిళలు రోడ్డెక్కి ఆందోళన చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వికారాబాద్ తాండూర్ పరిగి కొడంగల్ నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు వారం రోజులుగా సరఫరా నేర్చుకోవడంతో ప్రజలు తీవ్ర నీటి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. శ్రావణమాసం పండగల మాసం కారణంగా ప్రజలకు నీటి అవసరం అధికంగా ఉంటుంది. వారం రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో ప్రజలు ఖాళీ బిందెలతో రోడ్ ఎక్కారు. పండగల పూట ఏమిటి ఈ దుస్థితి అని ప్రజలు ప్రజాప్రతినిధులపై ప్రభుత్వ అధికారులపై మండిపడ్డారు. ప్రజా అవసరాల దృశ్య అధికారులు నీటి సరఫరా కోసం చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోని నీటి కటకట అధికంగా ఉంది. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో చేదోడుబావులు బోరు బావులు ఉన్నాయి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీటి సరఫరా జరిగిన తర్వాత చేదుడు బావులను మూసి వేశారు బోర్లను పొల్యూషన్ ఉందని నీటి వాడకం చేయకుండా వదిలేశారు. ఇప్పుడు గ్రామంలో నీటి కటకట రావడంతో తాగునీరు లేక కనీస అవసరాలు తీర్చుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ల పాలన సాగుతుంది. వారు ప్రజా సమస్యలను పట్టించుకోని కారణంగా గ్రామాల్లో అనేక సమస్యలు తలె త్తుతున్నాయి నీటి సమస్య వీధి దీపాల సమస్య పరిసరాల పరిశుభ్రత వంటి సమస్యలు తలెత్తుతున్నాయి అంతేకాకుండా గ్రామ పంచాయతీకి సకాలంలో ఎన్నికలు జరగని కారణంగా ప్రజాప్రతినిధులు లేని కారణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధుల విడుదలను నిలిపివేసింది గ్రామపంచాయతీలో నిధుల కొరత కారణంగా స్పెషల్ ఆఫీసర్లు గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని దుస్థితిలో ఉన్నారు. శ్రావణమాసంలో పండగల సీజన్ కొనసాగుతుంది ప్రతి కుటుంబంలో నీటి అవసరం అధికంగా ఉంటుంది బంధువులతో ఇండ్లన్నీ కళకళలాడుతున్నాయి నీటి సరఫరా నిలిచిపోయిన కారణంగా తాగునీరు కనీస అవసరాలకు నీళ్లు లేక వ్యవసాయ బావుల నుంచి నీళ్లు తెచ్చుకొని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు మున్సిపల్ ఏరియాలో పేద ప్రజలు ఆటోల ద్వారా వ్యవసాయ బావుల నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు వారికి రవాణా ఖర్చు భారంగా మారింది ఈ విషయమై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## యదేచ్ఛగా మట్టి తవ్వకాలు

- అంతా నా ఇష్టం అనే రూపంలో పట్టపగలే దర్జాగా దందా
- ప్రభుత్వం తమకు కల్పించిన ప్లాట్ నుండే మట్టి అమ్మకాలు
- నిద్ర మత్తులో అధికారులు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 19 (జనం సాక్షి)**
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో గల ఇండస్ట్రియల్ పార్కులో గత 5 రోజుల అక్రమ మట్టి రవాణా చేస్తున్నారు. ప్రభుత్వం కొందరికి స్మాల్ ఇండస్ట్రియల్ బిజినెస్ చేసుకొనుటకు ప్లాట్లు కేటాయించారు. కొందరు సంబంధిత ప్లాట్ లో స్మాల్ ఇండస్ట్రియల్ ఏర్పాటు చేసుకుంటున్నారు కానీ మరి కొందరు మాత్రం స్మాల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేసుకోకుండా తమకు కేటాయించిన ప్లాట్లలో ఐదు రోజుల నుండి మట్టిని ఇతర ప్లాట్ల వ్యక్తులకు, డబ్బులకు కక్కుర్తి పడి అక్రమంగా అమ్ముకుంటున్నారు. రెవెన్యూ చట్టం ప్రకారం ఐదు పీట్ల కంటే ఎక్కువ తవ్వకాలు జరిపితే అట్టి వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిబంధన ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం నిద్రమత్తులో ఉన్నట్టు, నిమ్మకు నీరెత్తినట్టు, నడుచుకుంటున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. డబ్బులకు కక్కుర్తి పడి, ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఈ అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టాలని స్థానిక ప్రజలు కోరారు.



## రుణమాఫీ కానీ రైతులకై మండల స్థాయిలో ఫిర్యాదు కేంద్రం ఏర్పాటు

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 19 (జనం సాక్షి):**
రుణమాఫీ కానీ రైతులు మండలాల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల కేంద్రాన్ని సంప్రదించాల్సిందిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ తెలిపారు. ఇప్పటివరకు రెండు లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ వర్తించడం జరిగిందని, వివిధ కారణాలవల్ల అర్హులైన లబ్ధిదారులు రుణమాఫీ కానీ ఎడల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో ఏర్పాటుచేసిన ఫిర్యాదుల కేంద్రాన్ని సంప్రదించి తమ సమస్యను తెలుసుకోవాల్సిందిగా తెలిపారు. ఏవేనీ సాంకేతిక కారణాల వల్ల తప్పులు దొరినట్లయితే సరి చూసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు.



## నూతన వ్యవసాయాధికారిగా బాధ్యతలు చేపట్టిన శంకర్ లాల్

**చేవెళ్ల, ఆగస్టు 19 (జనంసాక్షి)**
చేవెళ్ల మండల నూతన వ్యవసాయాధికారిగా బాధ్యలు చేపట్టిన శంకర్ లాల్, చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఫర్టిలైజర్స్ దుకాణాల యజమానులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతరం ఆయనకు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి శంకర్ లాల్ మాట్లాడుతూ.. ఫర్టిలైజర్ దుకాణ యాజమానులు రైతులకు విక్రయించే విత్తనాలు నాణ్యమైనవిగా ఉండాలని తెలిపారు. అదే విధంగా తప్పని సరిగా రషీదులను రైతులకు తప్పని సరిగా ఇవ్వాలని వెల్లడించారు. ఎవరైన నిబంధనలకు విరుద్ధంగా నకిలి విత్తనాలను అమ్మిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు సుధాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, చెన్నకేశవ, శేఖర్, రఘు, తదితరులున్నారు.



## దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 19 (జనం సాక్షి)**
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడి ఓసి సమావేశం హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస రావు, ఆర్డిఓ రామ్ చందర్, వివిధ శాఖ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 19 (జనం సాక్షి):**
అపరిష్కృతంగా ఉన్న సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజవానికి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. రెవెన్యూ సమస్యలపై వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార దిశగా పని చేయాలని అధికారులకు సూచించారు. అర్జిదారుల నుండి స్వీకరించిన రెవిన్యూ సమస్యలపై నేరుగా తహసిల్దార్లతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. రుణ మాఫీపై వచ్చిన దరఖాస్తులను వ్యవసాయ అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ముందుగా రక్షాబంధన్ సందర్భంగా అధికారులకు అదనపు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

# దోమల నివారణకు చర్యలు తీసుకోండి

- ప్రబలుతున్న డెంగ్యూ మలేరియా వ్యాధులు
- ప్రాణాంతక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పల్వాన్ కుమార్



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 19 (జనం సాక్షి):**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ ఒక ప్రకటనలో సీజనల్ వ్యాధుల గురించి తెలిపారు. ప్రస్తుతం ముఖ్యంగా దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని ప్రజలను కోరారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, మెదడు వాపు వ్యాధి, చికున్ గున్యా వంటి వ్యాధులు వ్యాపిస్తాయి. ఈ వ్యాధులు మన ఇల్లు, పరిసరాలలో సాధారణంగా పెరిగే అనాఫిలస్, క్యూలెక్స్ మరియు ఏడిస్ దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయి. ముఖ్యంగా ఈ సీజన్లో అక్కడక్కడ తరచుగా మలేరియా, డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయి. చలి, వణుకుతో కూడిన జ్వరము వస్తుంది. ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించి చికిత్స చేసినట్లైతే మలేరియా వ్యాధి తీవ్రత పెరగకుండా జాగ్రత్త పడవచ్చు. లేనియెడల కొన్నిసార్లు నెలల తరబడి బాధపడాల్సి వస్తుంది. మలేరియా ఫాల్సిపేరం కేసులలో తగు చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకంగా మారవచ్చు. దోమ కాటు లేకుండా మలేరియా వ్యాప్తి కాదు. డెంగ్యూ: డెంగ్యూ వ్యాధి ఏడిస్ దోమ కాటు వలన ఒకరి నుండి మరొకరికివ్యాప్తి చెందుతుంది. ప్రస్తుతం వివిధ ప్రవేట్ ఆసుపత్రుల వారు డెంగ్యూ నిర్ధారణ కాకుండా డెంగ్యూ వ్యాధికి చికిత్స చేస్తూ రోగుల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. ఏ ఒక్కరూ కూడా డెంగ్యూ నిర్ధారణ కాకుండా డెంగ్యూ చికిత్స చేయవద్దని, డెంగ్యూగా అనుమానిస్తే వెంటనే నిర్ధారణ పరీక్షలు రాపిడ్ టెస్ట్ కిట్ల ద్వారా కాకుండా ఎలిసా పరీక్ష విధానం ద్వారా మాత్రమే నిర్ధారణ చేసి డెంగ్యూ చికిత్స ప్రారంభించాలని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులలో డెంగ్యూ నిర్ధారణ అనంతరం చికిత్స అందించినట్లయితే ఆ పేషంట్ వివరాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో తప్పక అందజేయాలి.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19 (జనంసాక్షి)**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (29) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు, తమ సమస్యలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి జిల్లా రెవిన్యూ అధికారి జె ఎల్ బి హరిప్రియకి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ, వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్ లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.



## న్యాయవాదులపై పోలీసుల దౌర్జన్యాలు ఆపాలి

**కొడంగల్ ఆగస్టు19(జనం సాక్షి):**
హైదరాబాద్‌లోని కూకట్ పల్లి కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న పి.సంతోష్ అనే న్యాయవాదిని బోరబండ ఎస్ఐ జమాల్ అనే పోలీస్ అధికారి బనియన్, లుంగీ పైనే ఇంటి నుండి దారుణంగా ఈడ్చుకెళ్లి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ అడ్వకేట్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు కొడంగల్ కోర్టులో న్యాయవాదులు సోమవారం విధులు బహిస్కరించి కోర్టు ప్రాంగణంలో నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లు ఆడుతూ రోజు రోజుకు న్యాయవాదులపై నిత్యం పోలీసుల దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని అన్నారు.ఇటీవల న్యాయవాద దంపతులపైన జనగామ పోలీసుల దాడి చేశారని, అదిమరువ ముందే కూకట్‌పల్లి కోర్టులో న్యాయవాది అయిన సంతోష్‌పై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపించారు.సంతోష్ కుమార్ ను వేధించిన ఎస్సై పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొడంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.వెంకటయ్య, న్యాయవాదులు సుధాకర్ రెడ్డి, కరుణ కర్ రెడ్డి, బస్వరాజు, ఏవీ.ఆనంద్, మురళీ మోహన్, రవీంద్ర నాయక్, కే.రాములు, రామేష్, కృష్ణ పాల్గొనిన్నారు.

# ప్రయాణికులతో రద్దీగా మారిన యాచారం ఆర్టీసీ బస్టాండ్




- సొంత ఊర్లకు వెళ్లే ప్రయాణికులకు పండుగ పూట తప్పని తిప్పలు
- చాలీచాలని బస్సులతో కిరిసిన ప్రయాణికులు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 19 (జనంసాక్షి):**
పండగపూట యాచారం బస్టాండ్ ప్రయాణికులతో రద్దీగామారింది. సొంత ఊర్లకు వెళ్లే ప్రయాణికులకు పండగపూట ఇబ్బందులు తప్పలేదని ప్రయాణికులు వాపోయారు. సోమవారం రాఖీ పండుగను పురస్కరించుకొని నగరం నుండి గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు చాలీచాలని బస్సులతో కిక్కిరిసిన ప్రయాణికులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. హైదరాబాద్ దేవరకొండ ప్రధాన రహదారుల్లో మాత్రమే బస్సులు నడుపుతూ గ్రామీణ ప్రాంతాలకు మరిన్ని బస్సులు నడపాలన్న ఆలోచనను అధికారులు విస్మరిస్తున్నారని అరకొర బస్సులు నడపడమే ఇందుకు నిదర్శనంగా భావిస్తున్నారని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. పిల్లలు వృద్ధులతో వెళ్లేవారు నాన అవస్థలు పడుతున్నారని సీట్ల కోసం ప్రయాణికుల మధ్య ఘర్షణలు, తోపులాటలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని చెప్పుకున్నా సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కుతుండడంతో ఆర్టీసీ ప్రయాణం అంటేనే ఆందోళన కలిగిస్తుందన్నారు. ఒక్కో బస్సులో పరిమితికి మించి ప్రయాణికుల ప్రయాణంతో కండక్టర్లు సైతం ప్రయాణికులకు టిక్కెట్లు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో పెరిగిన రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ అధికారులు తగినన్ని బస్సులు నడపకపోవడంతోనే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురికాక తప్పడం లేదన్నారు. మరోవైపు పండగపూట బస్సుల పరిస్థితి ఇలా ఉంటే సాధారణ రోజుల్లో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల పరిస్థితి దయనీయమవుతుందన్నారు. కరోనా అనంతరం గ్రామీణ ప్రాంతాలకు రద్దుచేసిన బస్సులను నడపాలని ఓ వైపు ప్రయాణికులు కోరుతున్న అభ్యర్థనలు తోసిపుచ్చుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బస్సుల పరిస్థితి ఇలా ఉంటే అన్ని బస్సులు బస్టాండ్ లోకి రాక నేరుగా వెళ్తుండడంతో ప్రయాణికులు చేసేదేమీ లేక తమ ఇబ్బందులు ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా గ్రామీణ ప్రాంతాలకు పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా మరిన్ని బస్సులు నడపాలని బస్టాండ్ ప్రాంగణంలో అన్ని బస్సులను విధిగా నిలపాలని ప్రయాణికులు కోరుతున్నారు.



## మహబూబ్ నగర్ జిల్లాలో ఘనంగా రాఖీ పౌర్ణమి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మహబూబ్ నగర్ జిల్లాలో రాఖీ పౌర్ణమి ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా అక్క, తమ్ముడు, అన్నా, చెల్లెలు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హైదరాబాద్ లో రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కి మరియు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి లకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ఆయన సోదరి శ్రీదేవి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మహబూబ్ నగర్ టీజీఎస్ఆర్టీసీ రీజియన్‌లోని అన్ని బస్ డిపోలలో కండక్టర్లు, డ్రైవర్లు, సిబ్బంది సోమవారం డిపోలలోనే రాఖీ పండుగను జరుపుకున్నట్లు రీజనల్ మేనేజర్ శ్రీదేవి తెలిపారు. రాఖీ పౌర్ణమి రోజు గద్వాల డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సులో కండక్టర్ భారతి, బస్సులో ప్రయాణిస్తున్న ఏఎన్ఎం సహకారంతో నిండు గర్భిణీకి ప్రసవం జరిపించడం అభినందనీయమన్నారు.

# ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

### కార్పొరేటర్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, ఆగస్టు 19 (జనంసాక్షి) :**
మాదాపూర్ డివిజన్‌ను శేరిలింగంపల్లి నియోజకవర్గం సహా గ్రేటర్ హైదరాబాద్‌లోని మొత్తం 150 డివిజన్లో ఆదర్శవంతంగా, అగ్రగామిగా నిలబెట్టడానికి తన సర్వశక్తులు ఒడ్డుతానని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ మేరకు డివిజన్ పరిధి ఆదిత్య నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు పనులను స్థానిక బస్తీ నాయకులతో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరానికి శేరిలింగంపల్లి ఒక తలమానికంగా మారితే... శేర్లింగంపల్లి నియోజకవర్గంలో మాదాపూర్ డివిజన్ కీలకమైన స్థానంలో ఉందని, మున్ముందు దానిని మరింతగా ముందుకు తీసుకువెళ్తానని వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు, అదనపునిధులను మంజూరు చేయించడం ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి వాటిని దశలవారీగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మౌలిక వసతులైన సిసి రోడ్లు, విద్యుత్ సౌకర్యం, రక్షిత మంచినీరు, మెరుగైన రవాణా వసతులు తదితర అంశాలలో ప్రత్యేక దృష్టిని కేటాయించి డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ నుండి నివేదికను తీసుకోవడం ద్వారా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో చర్చించి నిధులను కేటాయింపజేసి ప్రాధాన్యతాక్రమంలో దశలవారీగా వాటిని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మాదాపూర్, హాఫీజ్పేట్ డివిజన్లోతో పాటు నియోజకవర్గ పరిధిలోని ఏ ప్రాంతంలో ఎవరికి ఏ ఇబ్బంది కలిగిన తన దృష్టికి తీసుకొని వస్తే వాటి పరిష్కారానికి తప్పకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు మునాఫ్ ఖాన్, రహీం, అనీఫ్, మహమ్మద్ ఖాజా, షోయబ్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
20 ఆగస్టు 2024

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తున్నాం





### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 19 (జనం సాక్షి)**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన23 మంది దరఖాస్తు చేసుకున్నారని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 23 అర్జీలు రాగా రెవిన్యూ 12 ,సెర్వే ల్యాండ్ రికార్డ్ 01, పంచాయతీరాజ్ 03, మునిసిపల్ శాఖ 05, వ్యవసాయశాఖ 02 వచ్చాయని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పరిష్కారం చేయాలని సూచించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజావాణికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కరించడంలో అలసత్వం వహించవద్దని ఆదేశించారు .ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకాని జిల్లా అధికారులకు షోకాస్ నోట్ జారీ చేయాలని ఏవో పరమేష్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, సంగారెడ్డి ఆర్‌డిఓ వసంత కుమారి, జిల్లా అధికారులు సాయిబాబా, జగదీష్ ,నరసింహ, అఖిలేష్ రెడ్డి, జడ్పీసీఈఓ జానకిరామ్, డిఎంహెచ్ఓ గాయత్రీదేవి, సంబంధిత జిల్లాధికారులు, ఏవో పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

### విజ్ఞప్తులు సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ సమస్యలపై ప్రజావాణికి వచ్చే ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ఫిర్యాదీదారులతో మమేకమై వారి సమస్యలను సావధానంగా పరిశీలించి పరిష్కార దిశగా కృషి చేయాలని, నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. పరిష్కరించుటకు వీలులేని పక్షంలో తదుపరి చర్యల కోసం వారికి అర్థమయ్యే విధంగా సూచనలు అందించాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 63 విజ్ఞప్తులను స్వీకరించారు. అందులో రుణమాఫీ-22, ధరణి -19, పింఛన్- 4 , ఇతర సమస్యలు-22, మొత్తం -63 దరఖాస్తు వచ్చాయి. ఈ ప్రజావాణిలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పంట భూములే..మా జీవనాధారం..!

### ఫార్మాసిటీ కంపెనీకి ఇచ్చే ప్రసక్తే లేదు

**న్యాల్ కల్, ఆగస్టు 19, (జనం సాక్షి)**
తాతలు, ముత్తాతల పూర్వీకుల కాలంగా వచ్చిన, కొనుగోలు చేసిన పట్టా భూమి, పేదల కోసం ఇచ్చిన అసైన్డ్ భూములే తమ ప్రధాన జీవనాధారమని అలాంటి వ్యవసాయ భూములను పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వం లాక్కోవడం ఎంతవరకు సమంజసమని మండలంలోని డప్పూర్, మల్గి, వడ్డీ గ్రామాలకు చెందిన పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రజావాణి" కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో సురేష్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. రైతులకు ఉపాధి అవకాశంగా ఉన్న వ్యవసాయ భూములను ఫార్మాసిటీ ఏర్పాటు కోసం ప్రభుత్వం, అధికార యంత్రాంగం బలవంతంగా లాక్కుంటే చూస్తూ ఊరుకోమని తమ భూములను కాపాడుకునేందుకు దేనికైనా సిద్ధమని రైతుల స్పష్టం చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆయా గ్రామాలకు చెందిన రైతులు రవికుమార్, మారుతి యాదవ్, శివరాజ్, నాగన్న, రామప్ప, ఓంకార్, రవి గౌడ్, మల్లేష్, నరేందర్ రెడ్డి, రవి, ఖదీర్, వీరన్న, నాగప్ప, మల్లప్ప, పాండు, కార్తీక్, అర్జున్, ప్రతాపరెడ్డి, కృష్ణ గౌడ్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరును నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ సర్వే చేయాలని బూతు లెవల్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అదనపు కలెక్టర్లు మయాంకు మిత్తల్, అశోక్ కుమార్‌తో కలిసి తాసిల్దారుల ట్రైనింగ్‌లో మాట్లాడుతూ..యల్ఓల ముఖ్య పాత్ర అన్నారు. జనవరి 1, 2025 ప్రామాణికంగా ఓటర్ జాబితా సవరణ 2025 కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేయాలని, నవంబర్ 28, 2024 వరకు సదరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించాలని అన్నారు.ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18, 2024 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తిరుగుతూ ఓటరు ధృవీకరణ చేపట్టాలని, ఓటరు జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు 100 శాతం వెరిఫికేషన్ మరియు పోలింగ్ స్టేషన్ మార్పు అవసరం ఉంటే చేయాలని అన్నారు. అదేవిధంగా ఓటర్ కార్డుపై ఉన్న పొరపాట్లు పరిష్కరించాలని సూచించారు.



## ఈవీఎంల భద్రత కట్టుదిట్టంగా ఉండాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
ఈవీఎంల భద్రత కట్టుదిట్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నారాయణపేట లోని ఈవీఎం గోదాములను సందర్శించి భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. ఈవీఎం గోదాంలో దగ్గర గట్టి భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవిన్యూ అశోక్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన సేవలు అందించినప్పుడే డాక్టర్లపై నమ్మకం

### జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి):**
నాణ్యమైన సేవలు అందించినపుడే ప్రజలలో డాక్టర్‌లపై నమ్మకం కలుగుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం ఉదయం జిల్లా ఆసుపత్రినీ ఆకస్మిక తనిఖీ సందర్భంగా జిల్లాకలెక్టర్ పేర్కొన్నారు. డ్యూటీలో డాక్టర్ సమయానికి చేరుకోవాలనీ రోగులకు వైద్య సేవలు అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆసుపత్రి లోని వార్డులను పరిశీలించి అక్కడున్న రోగులతో మాట్లాడి వైద్యులు అందిస్తున్న సేవల పై ఆరా తీశారు. రోగులకు అందిస్తున్న డైట్ సమయానికి చేరుతుందా లేదా ఇవాళ్ళ ఉదయం రోగులకు అల్పాహారం అందించార లేదా అనేవిషయన్ని తెలుసుకున్నారు. అక్కడున్న ఓ పాపను అప్యాయంగా పలకరించారు.రోజు వారి ఓ. పి.ఏంత ఉందన్నవిషయాన్ని డాక్టర్ ల ద్వారా తెలుసుకున్నారు.అలాగే రక్త నిల్వ కేంద్రాన్ని పరిశీలించి వివరాలు కనుక్కున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారు వివరిస్తూ ఆగస్టు 1వ తేదీ నుండి ఇప్పటివరకు 263 వైరల్ ఫీవర్ కేసులు నమోదు అయ్యాయని, డెంగ్యూ కేసులు 8 నమోదు అయి కోలుకొని డిశ్చార్జ్ అయ్యారన్నారు. ఇవాళ్ళ డైట్ లో ఉప్మా అందించామన్నారు. అలాగే రోజు ఓ.పి.800 మందిని చూడటం జరుగుతుందన్నారు. రక్తం నిల్వ వివరాలు ఈ రక్త పోష్ యాప్ లో నమోదు చేస్తునామానీ 20యూనిట్ల రక్తం నిల్వ ఉందన్నారు.అనంతరం డాక్టర్ల వివరాలు తెలుసుకున్నారు

## తక్షణ పరిష్కారానికి అధికారుల కృషి చేయాలి

- **ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టరాదు**
- **జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం నాటి ఫిర్యాదులలో భూములకు సంబంధించిన అంశాలు, పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, వ్యక్తిగత విషయాలకు సంబంధించిన ఫిర్యాదులు



ఎక్కువగా వచ్చాయి. ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్షిస్తూ భూములకు సంబంధించిన విషయాలపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున తహసిల్దారులు ప్రత్యేకించి ఈ అంశంపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే పిటిషన్ల పై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల పై సమగ్ర నివేదిక ఇవ్వాలని, ఇప్పటివరకు ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి? ఎన్ని పరిష్కరించబడ్డాయి ? ఇంకాఎన్ని పెండింగ్ లో ఉన్నాయి ? నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి విభాగాన్ని ఆమె ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు వారి పరిధిలో పెండింగ్‌లో ఉన్న వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సోమవారం సుమారు 38 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, డిఆర్ఓ కెవివి రవికుమార్, డిఆర్డిఓ నరసింహులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి,అగస్టు19(జనంసాక్షి):**
జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు సమన్వయం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఐడిఒసి సమావేశ మందిరంలో ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులతో సీజనల్ వ్యాధుల నివారణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు జిల్లాలో ఎక్కడ నమోదు అయిన వెంటనే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో పాజిటివ్ కేసు నమోదు అయినా వెంటనే జిల్లా వైద్య అధికారి వాట్సాప్ గ్రూప్‌లో పోస్ట్ చేయాలని సూచించారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తి పేరు, సెల్ నెంబర్, పూర్తి చిరునామా గ్రూప్‌లో పెట్టాలని చెప్పారు.



పాజిటివ్ వచ్చిన వ్యక్తి కుటుంబ సభ్యులతో పాటు చుట్టూ పక్కల జ్వరం సర్వే చేయడం, రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించడం జరగాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, అధికారులు పాజిటివ్ వచ్చిన ఇంటికి చేరుకొని దోమల వ్యాప్తి ఎక్కడి నుండి జరుగుతుంది అనేది పసిగట్టి నివారణ చర్యలు తీసుకోవాలి. కుటుంబ సభ్యులను బయటకు పంపించి పైరత్రియం స్ప్రే చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో నమోదు అయిన పాజిటివ్ కేసులు జిల్లా వైద్య శాఖకు తెలిస్తేనే నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. జ్వరంతో వచ్చే ప్రతి ఒక్కరి నుండి రక్త నమూనాలు సేకరించి డయగ్నోస్టిక్ కొరకు ఎలిజా సెంటర్‌కు పంపించాలని సూచించారు. కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు ఎక్కువ మొత్తంలో వైద్య ఖర్చులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు వైద్య రేటు తెలిపే సూచిక బోర్డులు ఆసుపత్రి ప్రవేశ ద్వారం వద్ద పెట్టాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో పని చేసే మహిళా డాక్టర్లకు, మహిళా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ భద్రత కలిస్తుందని తెలియజేశారు. జిల్లా వైద్య అధికారి డా. జయచంద్ర మోహన్, అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, డా. సాయినాథ్ రెడ్డి, పిహెచ్‌సిల మెడికల్ డాక్టర్లు, ప్రైవేట్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు అధైర్య పడొద్దు రుణమాఫీ అవుతుంది

### వ్యవసాయ అధికారి వినోద్ కుమార్

**మొగుడాంపల్లి ఆగస్టు 19(జనంసాక్షి)**
రుణమాఫీ కాలేదని రైతులు ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి రైతుకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అవుతుందని వ్యవసాయ అధికారి వినోద్ కుమార్రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఆందోళన చెందే అవసరం లేదని రూ. రెండు లక్ష లు రుణ మాఫీ కాకా పోవడానికి మూడు కారణాలు ఉన్నాయన్నారు. బ్యాంకు అకౌంట్, ఆధార్ కార్డులో పేరు వేరే వున్నవాళ్లకి డబులు జామకాలేవని తెలిపారు. పాట్టదారునికి రేషన్ కార్డు లేక పోవడం వాల్లా డబులు జామకాలేవని, కుటుంబంలో ఒకే రేషన్ కార్డు ఉండి, రెండు లక్షలకు పైన ఋణం ఉండడం వాల్ల వాళ్లకి కూడా రైతు రుణ మాఫీ డబులు బ్యాంకు కాతలో డబులు జామకాలేవని తెలిపారు. వాళ్లు బ్యాంకు అకౌంట్ ఆధార్ కార్డులో పేరులో తప్పుగా ఉండడం ద్వారా డబ్బులు అకౌంట్‌లో జమ అవలేవని తెలిపారు. రేషన్ కార్డ్స్, లేని వారికీ కూడా డబులు జామకాలేవాణి తెలిపారు. ఎవరు కూడా పధైర్య చెందోదని రేషన్ కార్డు లేనివారు పట్టాదారు కుటుంబంలో వున్న వారి ఆధార్ కార్డు కాపీలతో వ్యవసాయ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. కుటుంబంలో రెండు లక్షలకుపై ఋణం వున్న వారి డబులు కూడా రుణ మాఫీ కాలేవు వాళ్లకుపై నుండి సమాచారం రాలేదు కొన్ని రోజులు ఆగాలని కోరారు.

## విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కౌడిపల్లి ఆగస్టు 19 (జనంసాక్షి)**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి బీసీ పాఠశాల, కళాశాలలో ఉన్న ప్రతి విద్యార్థి సమగ్రాభివృద్ధికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలోని తరగతి గదులు, వంట గది, భోజన శాల, డార్మెంటరీలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పాఠశాల, కళాశాలలో



ఉన్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వం నిర్దేశించిన మెన్యూ ప్రకారం పౌష్టికాహారాన్ని ప్రతి విద్యార్థికి అందించాలని, విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని సకాలంలో అందజేయాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై రెగ్యులర్ గా చెక్‌అప్ చేయాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను అదనపు కలెక్టర్ పరీక్షించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిబాబు, తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువుల చదునుకోసం ఎమ్మెల్యే సాయం

**వనపర్తి, ఆగష్టు 19(జనంసాక్షి):**
వనపర్తి పట్టణ పరిసర ప్రాంతాల్లో గల పలు చెరువుల్లోని మట్టిని ఇటుక భట్టీలు ఇతర అవసరాలకు తీసుకెళ్ళడంతో గుంతలు ఏర్పడి మత్స్యకారులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానిక ఎమ్మెల్యేకు తెలిపిన వెంటనే ఆయన సొంత ఖర్చులతో హిటాచీని సమకూర్చారని కాంగ్రెస్ పార్టీ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి తెలిపారు.గత పది రోజుల క్రిందట వనపర్తి పట్టణ మత్స్యకార సహకార సొసైటీ సొసైటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొలెమోనీ కృష్ణయ్య, ఉందే కోటి లక్ష్మయ్య ఎమ్మెల్యేను కలిసి చెరువులలో చేపలు పట్టడానికి వెళ్లిన మత్స్యకారులు గోతులలోకి వెళ్లి మరణించిన సందర్భాలు చాలా ఉన్నాయని చెప్పారని చంద్రమౌళి చెప్పారు. మత్స్యకారుల బాధను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి వెంటనే ఈదుల చెరువును సందర్శించి అక్కడ ఉన్న గుంతలను చూసి మత్స్యకారుల బాధలు విని చాలా బాధపడ్డారని తెలిపారు.తెలుగు మత్స్యకార సోదరులందరూ ఎంతో సంతోషపడి హిటాచి బండికి ఘనంగా పూజలు చేసి చెరువును చదును చేసే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగు మత్స్యకార సొసైటీ అధ్యక్షులు కృష్ణయ్య, కార్యదర్శి లక్ష్మయ్య, సొసైటీ సభ్యులు బలే మోని లక్ష్మయ్య, కాగితాల



లక్ష్మీనారాయణ, నందిమల్ల చంద్రమౌళి, నాగేంద్రం, మెట్టుపల్లి రంగం, మన్యం, గోకం కురుమన్న, రంగం శ్రీను, నందిమల్ల నిఖిల్, చంద్ర బాలరాజు, బలేమోని రమేష్, రంగం కిష్టన్న తదితరులు పాల్గొన్నారు.



## గుర్తింపు లేని వాహనాలకు వేలం

### జిల్లా ఎస్పీ డి. జానకి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
జిల్లా పోలీసు శాఖ తనిఖీలలో పట్టుబడ్డ మరియు దొరికిన వాహనాలను ఎవరు సరైన పత్రాలు తెచ్చి తీసుకుపోనందున ఈనెల 30న వాటిని చట్ట ప్రకారం బహిరంగ వేలం చేయడం జరుగుతుందని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు డి. జానకి తెలిపారు. ఇప్పటివరకు పోలీసు ఆధీనములో 76 వాహనాలు ఉన్నాయని, ఈ వాహనాలకు సంబంధించిన వివరాలను ఫేస్బుక్ / ట్విట్టర్ మరియు ఇతర సామాజిక మాధ్యమాల్లో ఉంచినట్లు తెలిపారు. ఇందులో 1 నాలుగు చక్రాల వాహనాము, 10 మూడు చక్రాల వాహనాలు, 65 ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు వివరించారు. ఈ వాహనాలన్నీ జడ్చర్లలోని పోలీసు శిక్షణా కేంద్రంలో ఉంచినట్లు తెలిపారు. ఈ వాహనము సంబంధించిన ఇంజన్ నెంబర్, చాసిస్ నెంబర్ మరియు రిజిస్ట్రేసన్ నెంబర్‌ల ఆధారంగా గుర్తించి బాధితులకు అప్పగించడం జరుగుతుందన్నారు. వాహనం ఆర్‌సి సర్టిఫికట్లు తీసుకొని జిల్లా కేంద్రంలోని ఎస్‌పి కార్యలయంలో నోడల్ ఆఫీసర్ బి. నగేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎంటిఓ) మహబూబ్ నగర్ సెల్ నెంబర్ (8712659329) కు సంప్రధించాలన్నారు. ఈ వాహనాలను ఎవరూ స్వీకరించని పక్షంలో వాటికి ప్రచురణ జరిగిన 14 రోజుల తరవాత అనగా ఈనెల 30వ తేదీన చట్టప్రకారం బహిరంగ వేలం వేనున్నట్లు ఎస్పీ తెలిపారు.




## సోదర సోదరీమణులు పండుగ.. రక్షాబంధన్



– శోభా లక్ష్మణ్,హైదరాబాద్

రాఖీ పౌర్ణమి విశిష్టత, పండుగ వెనుక ఉన్న చారిత్రక నేపథ్యం గురించి తెలుసుకుందాంరాఖీ పౌర్ణమి, రక్షాబంధన్, రాఖీగా పిలవబడే ఈ పండుగ... సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా భావించి వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకునే పండుగ. సోదర సోదరీమణులు ఒకరికి ఒకరు అండగా ఉంటామని...నీకు నేను ఉన్నాను అని భరోసా ఇచ్చే పండుగ. మానవ సంబంధాలకు, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే పండుగ. ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో... శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. అన్నా చెల్లెళ్ళు , అక్కా తమ్ముళ్ళ మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ..ఈ సంవత్సరం ఆగస్ట్ 31న వస్తుంది. అయితే ఈ ఏడాది ఆగస్ట్ 30, 31తేదీలలో రాఖీ పండుగ జరుపుకోవటంపై గందరగోళం జరుగుతుంది.రాఖీ పౌర్ణమిపై గందరగోళం ఎందుకంటే... భద్రా సమయంలో రాఖీ కట్టరాదని..2023ఆగస్టు 30న రాఖీ పౌర్ణమి ముహూర్తం మొదటి సగం వరకు ఉంటుందని దృక్ పంచాంగ్ పేర్కొంది. ఇది ఆగస్టు 11వ తేదీ రాత్రి 9:31 గంటలకు ముగుస్తుంది. శాస్త్రాల ప్రకారం, భద్రా (రాత్రి) సమయంలో రాఖీ కట్టకూడదు. ఎందుకంటే ఇది హానికరమైన సమయం అని నమ్ముతారు. దీనిలో ఎటువంటి శుభకార్యాలు చేయకూడదు అనిచెప్తున్నారు.రాఖీని ఆగస్టు 30వ తేదీ రాత్రి 9:31 గంటల తర్వాత మరియు 31ఆగస్టు వరకు పూర్ణిమ తిథి సమయంలో అంటే ఉదయం 7:16 గంటల వరకు కట్టవచ్చు. కానీ రాత్రి సమయంలో రాఖీ కట్టకూడదని భావిస్తున్నారు. సూర్యమానం ప్రకారం సూర్యోదయం సమయంలో ఉండే తిథిని ప్రామాణికంగా తీసుకుని... 31వ తేదీ జరుపుకోవాలని కొందరు పండితులు చెప్తున్నారు.ఏదేమైనా ఇది తోడబుట్టిన వారి అనుబంధానికి ప్రతీక.రాఖీ పౌర్ణమి విశిష్టత కూడా ఇదే...దేశవ్యాప్తంగా చాలా ఘనంగా రాఖీ పౌర్ణమి జరుపుకుంటారు. ఒకప్పుడు ఉత్తర, పశ్చిమ భారతదేశాలలోని ప్రజలు మాత్రమే అపూర్వంగా జరుపుకునే ఈ పండుగ... ఇప్పుడు దేశ వ్యాప్తంగా ప్రతీ ఒక్కరు జరుపుకుంటున్నారు. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి... ఎప్పుడూ తన అన్న లేక తమ్ముడు తనకు అండగా రక్షణగా ఉండాలని,అలాగే తాను తన సోదరునికి అండగా ఉండాలని కోరుకుంటుంది.సోదరి కట్టిన రక్షాబంధనాన్ని స్వీకరించిన అన్న... తానెప్పుడూ చెల్లెలికి రక్షగా ఉంటానని రక్షాబంధనం ద్వారా తెలియజేస్తారు. ఇంతటి విశిష్టమైన రాఖీ పండుగను జరుపుకోవటం వెనుక పెద్ద చరిత్రనే ఉంది. ఈ పండుగను జరుపుకునే ఆచారం వెనుక ఆసక్తికరమైన అంశాలు ఎన్నో దాగి ఉన్నాయి.రాఖీ పండుగ వెనుక ఉన్న చరిత్ర ఆవశ్యకతను గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.పూర్వం దేవతలకు రాక్షసులకు మధ్య చాలా కాలంపాటు యుద్ధం సాగింది. దాదాపు పుష్కర కాలం పాటు సాగిన యుద్ధంలో ఓడిపోయిన దేవతలరాజు... దేవేంద్రుడు, అమరావతిలో తలదాచుకున్నాడట. భర్త నిస్సహాయతను చూసిన ఇంద్రాణి... రాక్షసులను ఓడించటానికి తరుణోపాయం ఆలోచిస్తుంది. భర్త దేవేంద్రుడికి యుద్ధం చేయాలనే ఉత్సాహాన్ని కల్పించాలని సంకల్పిస్తుంది.అయితే సరిగ్గా ఆ రోజే శ్రావణ పౌర్ణమి కావడంతో....పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను పూజించి... ఇంద్రాణి రక్షను దేవేంద్రుడు చేతికి కడుతుంది . ఇక దేవతలందరూ కూడా ఆ రక్షలను ఇంద్రుడి చేతికి కట్టి యుద్ధానికి పంపిస్తారు. అలా వెళ్ళిన ఇంద్రుడు యుద్ధంలో గెలిచి...తిరిగి త్రిలోకాధిపత్యాన్ని సంపాదిస్తాడు. ఆ విధంగా ప్రారంభమైంది ఈ రక్షాబంధనం. అప్పటినుండి ఇప్పటివరకు రాఖీ పండుగ ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగగా మారింది.అలాగే...ద్రౌపదీ శ్రీకృష్ణుల కథ... లక్ష్మీదేవి బలిచక్రవర్తుల కథ...దేవదానవుల యుద్ధంతో మొదలైన రాఖీ పండుగ... నాటి నుండే ఆచారంగా కొనసాగుతుంది. ఈ కథ మాత్రమే కాదు రక్షాబంధనం గురించి ఇంకా బోలెడన్ని పురాణ కథలు ప్రచారంలో ఉన్నాయి. శ్రీకృష్ణుడు శిశుపాలుని శిక్షించే క్రమంలో... సుదర్శన చక్రాన్ని ప్రయోగించినప్పుడు శ్రీకృష్ణుడి చూపుడువేలుకు గాయం అయ్యిందట.అది గమనించిన ద్రౌపతి తన పట్టు చీర కొంగును చింపి కృష్ణుడి చేతికి కట్టు కట్టిందట. అప్పుడు శ్రీకృష్ణుడు ఎల్లవేళలా అండగా ఉంటానని ద్రౌపతికి హామీ ఇచ్చారని చెప్తారు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను శ్రీకృష్ణుడు కాపాడారని కూడా ఒక కథ ప్రచారంలో ఉంది. ఇక బలి చక్రవర్తి శ్రీమహా విష్ణువును పాతాళలోకానికి తీసుకువెళ్ళిన సమయంలో... ఆయనను తిరిగి తీసుకు రావటం కోసం లక్ష్మీదేవి బలిచక్రవర్తికి రాఖీ కట్టి రక్షణ కల్పించాలని కోరినట్టు చెప్తారు. అప్పుడు విష్ణుమూర్తిని బలిచక్రవర్తి లక్ష్మీదేవి వద్దకు పంపినట్టు కథ ఉంది.మానవ సంబంధాల మెరుగుదలకు దోహదం చేసే పండుగ రాఖీ.

## రాఖీ రక్షాబంధన్



– రాజేశ్వరి రెడ్డి,నిజాంపేట్

రాఖీ పండగ అంటే చాలు ఒకలాంటి ఉత్సాహం ఉరకలేస్తుంది.ఆగస్టు నెల వచ్చిందంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులంతా రాఖీ ఏ రోజు వచ్చిందా అని క్యాలెండర్ తిరగేస్తారు.సంబంధం ఉన్నా లేకున్నా అక్క తమ్ముళ్లుగా బంధాలను పంచీ పెంచే పండుగ రాఖీ. కులమతాలకతీతంగా చేసుకునే వేడుకే రాఖి.నువ్వే నాకు రక్ష నీ ఎల్లలు ఎరగని వాత్సల్యం అనురాగం ఆప్యాయతలో నేను కలకాలం చల్లగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రతి సోదరి తన సోదరుని రక్త సంబంధాన్ని రక్షాబంధనంతో ముడి వేస్తూ కోరుకుంటుంది.సోదరుని మనికట్టుపై సోదరి కట్టే రక్షాబంధన దారాలు అనురాగాల మొగ్గలు తొడిగి ఆప్యాయత కుసుమాలు వికసించి వాత్సల్య పరిమళాలు వెదజల్లుతుంది. రాఖీ పండగ అనేది ఈనాటిది కాదు.ఇది పూర్వం మహాభారతంలోనే ఉంది.శ్రీకృష్ణుడు శిష్పాలుని చంపే చరిత్రలోను రాఖి సంబంధం ఉంది.అదే రాఖీ బంధనానికి నాందిగా నిలిచింది.తర్వాత యుగంలో ద్రౌపది చీరను లాగి కౌరవులు నిండు సభలో అవమానించాలని అనుకుంటే దానిని అడ్డుకున్నాడు శ్రీకృష్ణుడు.అప్పటినుండి శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమి రోజున అక్క చెల్లెలంతా తమ అన్నదమ్ములకు రాఖీలు కడతారు.అందుకు బదులుగా జీవితాంతం వాళ్లను కంటికి రెప్పలా కాచుకుంటామని వాగ్దానం చేస్తారు సోదరులు ఇదొక్కటే కాదు.రాఖీ ప్రస్తావన అనేక సందర్భాలలో వచ్చింది.దేవదానవ యుద్ధంలో ఇంద్రుడికి విజయం కలగాలని శశిదేవి రక్ష కడుతుంది.చారిత్రకంగా గ్రీకు రాజు అలెగ్జాండర్ తన పెద్ద సైన్యంతో భారతదేశం పై దండెత్తి వస్తాడు.ఈ క్రమంలో జీలం నదికి ఆవల ఉన్న రాజ్యాన్ని పరిపాలిస్తున్న పురుషోత్తముడితో యుద్ధానికి తలపడతాడు.పురుషోత్తముని శక్తి సామర్థ్యాల గురించి విన్న అతని భార్య రుక్సానా పురుషోత్తముణ్ణి శరణు కోరి అతనికి రాఖీ కడుతుంది.

రుక్సానాను సోదరిగా భావించిన పురుషోత్తముడు యుద్ధంలో అలెగ్జాండర్ ఓడిపోయినా అతన్ని చంపకుండా వదిలేస్తాడు. పూర్వకాలంలో రాజ వంశీయులకు యుద్ధంలో ఇబ్బందులు ప్రమాదాలు కలుగుతాయనే కారణంగా వాటి నుంచి రక్షణ పొందేందుకు కట్టుకునే ఆనవాయితీ నుంచి రక్ష బంధనం వచ్చినట్టుగా తెలుస్తుంది.పురాణ కాలంలో రాజుల యుద్ధానికి బయలుదేరే ముందు కార్యం తలపెట్టే ముందు రక్ష కట్టుకొని ఆ తర్వాత కార్యాలను మొదలుపెట్టి గెలుపొందేవారు.రాఖీ పౌర్ణమి రోజు కట్టే రక్షణలో అసామాన్యమైన శక్తి ఉంటుందనేది ప్రజల ప్రగాఢ విశ్వాసం.శ్రావణమాసం శుభములను ఇచ్చే నోముల మాసం.శుక్లపక్ష పౌర్ణమి రోజు రక్షబంధనం రాఖీ పండుగ.అన్ని బంధముల కన్నా రక్తసంబంధం మిన్న.అన్న చెల్లెలు అక్క తమ్ముళ్లు బంధం అన్యోన్యమైనది.ఆడవారికి పుట్టింటి పై మమకారం ఆత్మీయతానురాగం మెట్టినింటికి పోయిన వదులుకోలేని మమకారం. రంగురంగుల రాఖీలు పవిత్రమైన బంధాలు అన్నాచెల్లెలను కట్టిపడేసిన అనుబంధాలు.సంసార సాగరంలో మునిగితేలే ఆడపడుచులకు ఆనందాల హరివిల్లు ఈ రాఖీ కట్టే మమతల ఇల్లు.తీయ తీయని పలుకులతో తీపి తినిపించే చెల్లి రాఖీ కట్టిన కల్పవల్లి.సోదరుని హితవు కోరి సోదరి ప్రేమతో కట్టే రక్ష రక్షాబంధనం. అక్కచెల్లెళ్లను అండదండలుగా రక్షగా అన్నదమ్ములు అభిమానం తెలిపే అనురాగ బంధవ్యాలు తన తోడబుట్టిన అన్నదమ్ములు ఎల్లవేళలా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకునే అక్క చెల్లెలు రక్ష కట్టిన అక్క చెల్లిని రక్షిస్తానని ఒట్టు పెట్టుకున్న సోదరుడు సోదరి కష్టాలలో ఒడిదుడుకులలో అడ్డుకునే అంగరక్షకులు ఈ అన్నాదమ్ములు.అన్నదమ్ముల అక్కాచెల్లెళ్ల అనుబంధాలకు పెద్దపీట ఈ రాఖీ పండుగ.సంప్రదాయం ప్రకారం పొద్దున్నే లేచి తలంటు స్నానం చేసి రక్షను పూజించాలి.ఆ తర్వాత అన్నదమ్ములకు మొదట తిలకం పెట్టాలి.శ్రావణ పౌర్ణమి రోజున మధ్యాహ్నం సమయంలో రాఖీ కట్టాలని శాస్త్రాలు చెప్తున్నాయి.ఆ తర్వాత నోరు తీపి చేయడం సాంప్రదాయం.మనం చేసే ప్రతి పనికి కర్మసాక్షి ఆ సూర్యనారాయణుడు. మధ్యాహ్నవేళ సూర్యకిరణాల తాకిడి ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఆ తేజస్సు రాఖీ లో ఇమిడి ఉంటుందని ఆ సమయంలోనే రాఖీని కట్టించుకోవాలని శాస్త్రం చెప్తుంది.పెళ్లయిన ఆడపడుచులు తమ పుట్టింటికి వెళ్లి రాఖీ కట్టడం పెళ్లయినా కూడా పుట్టింటితో సంబంధాలు చివరి దాకా కొనసాగించడంలో గుర్తుగా కూడా మన సాంప్రదాయంలో ఆచారంగా చెప్పుకోవచ్చు.శ్రావణ పౌర్ణమి రోజున కేవలం రాఖీ పండుగే కాదు దేశవ్యాప్తంగా ఎన్నో పండగలు జరుగుతాయి.చాలా మంది ఈ రోజున కొత్త జంధ్యాలను వేసుకుంటారు. ఈ పౌర్ణమిని జంధ్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు.పశ్చిమ బెంగాల్ ఒడిశా రాష్ట్రాలలో రాధా కృష్ణుల విగ్రహాలను ఊయలలో ఉంచి ఊపుతారు.ఈ పండుగను వారు జూలన్ పౌర్ణమి అంటారు.ఉత్తర భారత దేశంలోని కొన్ని రాష్ట్రాలలో కజరి పౌర్ణమి అని అంటారు.ఈరోజు గోధుమ నాట్లను వేస్తారు.మహారాష్ట్ర కేరళలో అయితే ఈరోజు నరాలి పౌర్ణమి పేరుతో సముద్ర దేవిని పూజలు చేస్తారు.కానీ ఏ రాష్ట్రంలో ఎలాంటి ఆచారాలు ఉన్నా దేశమంతా జరుపుకునే పండుగ మాత్రం రక్షాబంధన్.రాఖీ పండుగ జరుపుకోవడానికి కులమతాల పట్టింపు లేదు.బీద గొప్ప అన్న భేదం లేదు వయసుతో అసలు సంబంధం లేదు.రాఖీ వచ్చిందంటే చాలు దేశమంతా సోదరమయంగా మారిపోతుంది.నువ్వు చల్లగా ఉండాలి సోదరా అంటూ ఆడవాళ్లు రాఖీ కడితే నీ కోసం నేనున్నాను అనే అభయాన్ని సోదరులు అందిస్తారు.పాశ్చాతుల ప్రభావంతో రోజుకో సంబరం వచ్చి పడుతుంది.కానీ ఈ రాఖీ పండగకు మాత్రం ఏ పాశ్చాత్య పోకడలు కూడా బీట్ చేయలేకపోయాయి.రాఖీ పండుగ మాత్రం భాగవతం భవిష్య పురాణం వంటి ప్రాచీన గ్రంథాలలోనే రాఖీ ప్రశస్థి కనబడుతుంది.

## రక్షాబంధన్ కాదు .. రాక్షసుల బంధనం



రాఖీ రా– రాక్షసులు ఖీ– ఖిరాతకులు ఇది ఇప్పుడు మనం జరుపుకోవాల్సిన రాఖీ పండుగకు నిజమైన అర్థం.భారతదేశమంత యెంతో గొప్పగా గర్వం గా చేసుకునే పండుగలలో రాఖీ పూర్ణిమ ఒకటి,ప్రతి అన్న తన చెల్లికి అండగా ఉంటానని తన చెల్లి ఆశీర్వాదం తనకు అండగా ఉంటుందని చిన్న తాడు కట్టి జరుపుకునే గొప్ప పండుగ, అలాంటి ఈ రోజన ఒక ఆడపిల్లకి న్యాయం చేయమని మిగిలినవారు రోడ్డుపైకి వచ్చి అర్థిస్తున్న న్యాయం ఇంకా అందలేదు .చిన్నప్పటి నుంచీ చెపుతున్న ప్రతిజ్ఞ, ప్రమాణాలు ఏమి ఐపోయాయి. భారతదేశం నా మాతృభూమి భారతియులు అందరు నా సహోదరులు అని నేర్చుకున్నా చేసిన ప్రతిజ్ఞలు ఏమయ్యాయి , ఆడపిలని సోదరి లా కాదు కదా కనీసం ఆమెను మనిషి గా కూడా చూడలేనంత గా యెందుకు ఇంత కిరాతకంగా ప్రవర్తిస్తున్నారు . ఎక్కడ న్యాయం, మనదేశంలో న్యాయాదేవత కళ్లతో పాటు అధికారుల కళ్ళకి కుడా గంతలు ఉన్నట్టున్నై అందుకే ఆత్యాచారాన్ని కూడా ఆత్మహత్య అని చెప్పగల్గుతున్నారు.అంతే కాకుండ ఒకరు నేను ఒక ఆత్యాచారని చేసాను ఐతే ఊరి తిస్తారా తీయండి అని అందరి ముందు యేటువంటి గిల్టీ ఫీలింగ్ లేకుండ చెప్తునారు, అంటే యెంత వరుకు మన సమజం దిగజారిపోయిన్దో మనం అర్థంచెస్కోవాలి ఆడపిల్లల మీద జరిగే వారికి కారణం ఆడవారి కట్టుబొట్టు అన్నవారందరు చెప్పండి తెల్లని సదా కోటు లో ఏమి అంత అస్లీలత ఉందని ఆమెకి ఇలా జరిగింది , 3 నేలల పాప ఏమి చూపించిందని తన పైనా ఆత్యాచారం జరిగింది , 60 ఏళ్ళ అవ్వ ఏమి ఎక్స్పోజింగ్ చేసిందని ఆమె పై ఆత్యాచారం జరిగింది, అంత యెందుకు చనిపోయిన శరీరం లో ఏమి అస్లిలత కనిపించింది , ఇలాంటివి అన్నీ మారాలంటే ముందు మనిషి మనిషి లా మారాలి .రోజు రోజుకి ఆడవారిపై జరిగే ఈ దారుణాలు యెప్పటికి అగేది .నిన్న 78 వా స్వాతంత్ర్య దినోత్సవం అని జరుపుకున్నాం కదా దేనికి ఆ స్వాతంత్రం వచ్చింది ఇలా ఆత్యాచారాలు చూడటానికలేక , చేయటానిక ఆనాడే గాంధీ గారు చెప్పరు అర్ధరాత్రి ఒక స్త్రీ ఒంటరిగా రోడ్డుపై నడవగలిగిన రోజు నిజమైనా స్వాతంత్ర్యం అని, అర్ధరాత్రి కాదు కదా పట్టపగలే స్త్రీ ఒంటరిగా వెళ్లలేని ఈ పరిస్థితి ఎందుకు, ఇటువంటి సమస్యలు ఆగాలంటే ముందు మనం చెడు టచ్ గురించి నేర్పించాల్సింది అతనికి ఆమెకి కాదు, ఇంటికి త్వరగా రమ్మని చెప్పాల్సింది అతనికి ఆమెకి కాదు తల్లితండ్రులు వారి పిల్లలకు చిన్నతనం నుంచే మరో స్త్రీ ని ఏవిదంగా చూడాలి అనేది నేర్పించాలి ఆ చైతన్యాన్ని చిన్న వయసులోనే వారికి మనం నేర్పించాలి . కాబట్టీ అలా స్త్రీ ఒంటరిగా అర్ధరాత్రి రోడ్ పై వెళ్లినపుడు, ధైర్యం గా నలుగురిలో నడిచినపుడు మనం గర్వంగా రాఖీ పండుగను జరుపుకుందాం , వాళ్ళకి ఒక రక్షణ కల్పించటానికి యువత అంతా ఈ రక్షాబంధన్ నాడు కదిలి వారి గళం విన్పించాలి.

– ఇట్లు దుర్గ.సోము

## రాఖీ..రక్షణ బంధం

– సునీష,సిద్ధిపేట



రాఖీ పౌర్ణమిరాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు.అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళు ్ళ జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు.ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త యజ్ఞోపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు . రాఖీ కట్టే విధానం రాఖీపౌర్ణమి రోజు మహిళలు వారి సోదరుల ఇంటికి వెళ్తారు.ముందుగా తమ సోదరుడికి కుంకుమ బొట్టు పెట్టాలి.అలాగే కొందరు గంధం పెట్టిన తర్వాత కుంకుమ కూడా పెట్టవచ్చు.కుంకుమ బొట్టు పెట్టిన తర్వాత తలపై అక్షింతలు వేయడం ఆనవాయితి.రాఖీ కట్టే ముందు యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వామభి బద్నామి రక్ష మాచల మాచల" అనే శ్లోకాన్ని చదివి రాఖీ కడతారు.రాఖీ కట్టిన తర్వాత తమ సోదరుడిని ఆశీర్వదీస్తూ అక్షింతలు వేయాలి.రాఖీ కట్టిన తర్వాత సోదరీ హారతి ఇస్తారు.అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటారు. రక్షాబంధన్ ఎలా ప్రారంభమైందంటే పూర్వం దేవతలకు, రాక్షసుల కు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై, తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సాహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది. రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది. సరిగ్గా ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరుల ను, లక్ష్మీనారాయణులను పూజించి రక్షాను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనం.. నేడు రాఖీ పండుగగా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయిఅన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

గోదావరిఖనిలోని గాంధీ నగర్ లోని ఎండిహెచ్డబ్ల్యూ ఎస్ నిస్సహాయుల పిల్లల ఆశ్రమంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, లైఫ్ స్టైల్ బ్యూటీ కేర్ , ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు సురభి శ్రీలేఖ సహకారంతో చిన్నారి సహస్ర చేతుల మీదుగా ఆశ్రమంలోని పిల్లలకు రాఖి కట్టి స్వీట్లు పండ్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్. డాక్టర్,సురభి శ్రీధర్ మాట్లాడారు. ముస్తాబాద్లో ప్రభుత్వ కస్తూర్బా పాఠశాలో ఎస్సైసిహెచ్, గణేష్ మండల పరిధిలోని వివిధ గ్రామాల విద్యార్థిని విద్యార్థులను కలిసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీ మండల.మాజీ కోప్షన్ సభ్యులు షాదుల్ పాపకు మాజీ వార్డు సభ్యురాలు భవిత రాఖీ కట్టారు.ముత్తారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో రక్షాబంధన్ వేడుకలను సోమవారము ఘనంగా నిర్వహించారు. రాయికల్ పట్టణంతోపాటు మండల వ్యాప్తంగా రాఖీ పండుగ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు.




ముస్తాబాద్లో..



ముత్తారంలో..



రాయికల్లో..

## ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రూరల్ మండల ఫోటో,విడియో గ్రాఫర్ అధ్యక్షుడు బొమ్మేన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని శివాలయంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. మండల అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర, గౌరవ అధ్యక్షులు శివన్న తదితరులు పాల్గొన్నారు ముత్తారం మండల కేంద్రంలో ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షుడు వైద్య రాజేందర్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.చందుర్తి మండల కేంద్రంలో ఛాయాచిత్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అద్యక్షులు రాపెల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు వీణవంక మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవన్ని ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సంగేం మోహన్.అధ్యక్షులు తాటిపాముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోదావరిఖని లయన్స్ భవన్లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశ్రామిక సీనియర్ ఫోటోగ్రాఫర్ దబ్బెట శంకర్ ను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. అధ్యక్షుడు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు కమాన్పూర్ మండల కేంద్రంలోని ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవ వేడుకలను కమాన్ పూర్ మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కే. డి. సి. సి బ్యాంక్ మేనేజర్ సుమలత, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్, ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొండి అనిల్, గౌరవ అధ్యక్షులు వడ్లకొండ తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు



వీణవంకలో..



వేములవాడలో..



జమ్మికుంటలో..



మంథనిలో..



ముత్తారంలో..



చందుర్తిలో..

## క్యాబ్ డ్రైవర్ల పరిస్థితి దయనీయం

కుటుంబాన్ని కలిశాను. క్యాబ్ డ్రైవర్లు, డెలివరీ ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్షించా. డ్రైవర్లు అహో రాత్రులు కష్టపడతారు. డ్రైవర్లు ఎలాంటి పొందుపు చేయరు. కుటుంబ భవిష్యత్ కోసం ఏమి కూడబెట్టరు. క్యాబ్ డ్రైవర్ల సమస్యలపై కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన విధానాలు రూపొందించి న్యాయం చేస్తాయి అని' రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. 'డ్రైవర్లకు సామాజిక భద్రత ఉండటం లేదు. రైడ్స్ అంత ఈజీగా బుక్ కావడం లేదు. బుక్ అయిన తక్కువ కమిషన్ వస్తోంది. తక్కువ వేతనంతో జీవనం కొనసాగిస్తున్నాం. ఒకానొక సందర్భంలో సొంత ఊరికి వెళదామని అనుకున్నా. క్యాబ్ నడిపి ఢిల్లీలో జీవించడం కష్టమని తెలిసింది అని' క్యాబ్ డ్రైవర్ సునీల్ ఉపాధ్యాయ్ రాహుల్ గాంధీకి వివరించారు.రాహుల్ గాంధీ రైడ్ ముగిసిన తర్వాత డ్రైవర్ పిల్లలకు బహుమతి అందజేశారు. ఆ మరుసటి రోజు క్యాబ్ డ్రైవర్ కుటుంబంతో రాహుల్ గాంధీ భోజనం కూడా చేశారు. క్యాడ్ డ్రైవర్ల గురించి కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలు డ్రైవర్ల కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాలని అనుకుంటున్నాయి. ఆ విధానం దేశవ్యాప్తంగా అమలు చేయాలని కోరతాం అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. డ్రైవర్ల జీవన ప్రమాణ స్థాయి పెంచేందుకు కృషి చేస్తామని రాహుల్ గాంధీ భరోసానిచ్చారు.

## రేపటి నుంచి కాళేశ్వరంపై బహిరంగ విచారణ

సంబంధించి విజిలెన్స్ విచారణ గురించి ఆయన వివరించారు. మధ్యంతర నివేదిక సిద్ధంగా ఉందని సీవీ ఆనంద్ కమిషన్కు తెలిపారు. మరికొన్ని అంశాల గురించి కూడా సీవీ ఆనంద్ను ఆరా తీసిన జస్టిస్ పీసీ ఘోష్, అదనపు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ప్రాజెక్టు విచారణపై తుది నివేదిక కూడా త్వరగా ఇవ్వాలని కమిషన్ స్పష్టం చేసింది. ప్రాజెక్టుపై విచారణ నిమిత్తం నీటి పారుదల శాఖ నుంచి తీసుకున్న దస్త్రాలు, వివరాలు కూడా కమిషన్ అడిగినట్లు తెలిసింది. వాటిని స్వాధీనం చేయాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్, నీటి పారుదల శాఖకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ఇప్పటి వరకు 57 మంది అధికారులు పీసీ ఘోష్ కమిషన్కు అఫిడవిట్లు దాఖలు చేశారు. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ ఇంకా అఫిడవిట్ దాఖలు చేయలేదని సమాచారం. కమిషన్ నుంచి మరోమారు ఆయనకు నోటీసులు పంపనున్నట్లు తెలిసింది. త్వరలోనే గత ప్రభుత్వ పెద్దలకు నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. ప్రాజెక్టు రీ–డిజైనింగ్, నిర్మాణ స్థలం ఎంపిక, విధానపర నిర్ణయాలు, సంబంధిత అంశాలపై గత ప్రభుత్వ పెద్దలను ప్రశ్నించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
20 ఆగష్టు 2024
తెలంగాణ

# ప్రజావాణి దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**కలెక్టరేట్ సిబ్బంది బయోమెట్రిక్ లో హాజరు నమోదు చేసుకోవాలి**

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లా అధికారులు ప్రజావాణి దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలిసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ, క్లినికల్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు. బయోమెట్రిక్ అటెండన్స్ విధిగా సిబ్బంది అందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ప్రతి రోజు సిబ్బంది అందరూ బయోమెట్రిక్ నందు ఫేస్ రికగ్నేషన్ ద్వారా హాజరు నమోదు చేసుకోవాలని అన్నారు.కార్యాలయంలో సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే అధికారులు పరిష్కరించాలని అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజావాణిలో భూ సమస్యలపై 5, డీఎంహెచ్ఓ 1, డీఏఓ 2, ఆర్ అండ్ బి 1,ఇతర శాఖలు 4, మొత్తం 13 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. సంబంధిత దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరిటెండెంట్స్ పద్మారావు, శ్రీలత, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, జడ్పీ సీఈఓ అప్పారావు, స్త్రీ,శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిసిఓ పద్మ , సీపీఓ శంకర్ తదితరులు పాల్గొన్నారు.






# పల్లె ప్రకృతి వనంలో చెట్లు నరికివేత..

## పచ్చని చెట్లపై గొడ్డలివేటు!

**చింతపల్లి,ఆగస్టు 19(జనంసాక్షి):** పచ్చదనంతో పాటు పర్యావరణ హితం కోసం ఏర్పాటు చేసిన ప్రకృతివనంపై కబ్జా దారుల కన్నుపడటంతో పచ్చని చెట్లు నేల పాలవుతున్నాయి. చెట్లు పెట్టాల్సింది పోయి పల్లె ప్రకృతి వనంలోని చెట్లను నరికి వేస్తున్న సంఘటన చింతపల్లి మండలంలో ని మల్లారెడ్డి గ్రామంలో చోటు చేసుకుంది. మల్లారెడ్డి పల్లి గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలోని సుమారు 80 చెట్లను కొందరు వ్యక్తులు నరికివేశారు. పల్లె ప్రకృతి వనంలో సుమారు 2000 కానుగ, అడవి తంగేడు, ఇతర పండ్ల మొక్కలను సుమారు 5లక్షల రూపాయలు వెచ్చించి 5సంవత్సరాలక్రింద నాటారు. ఆ గ్రామానికి చెందిన వ్యక్తులు అదును చూసి ఆ చెట్లను సోమవారం నరికి వేశారు. ఈ విషయమై గ్రామ కార్యదర్శి కి గ్రామస్తులు సమాచారం ఇవ్వగ పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి అధికారుల ఆదేశాలు లేకుండా చెట్లు నరికి వేసారని నిర్ధారించి..స్థానిక ఎంపీడీవో , ఎంపీఓ, ఏపీఓ కు ఫిర్యాదుచేసినట్టు తెలుస్తోంది..విచారణ జరిపి అట్టి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో కూడా కార్యదర్శికి పిర్యాదు చేసారని సమాచారం... ఈ వ్యవహారం మండలంలో చర్చనీయాంశమైంది.

# నా బిడ్డని చంపేశారు

**భద్రాచలంలో పసికందు మరణం పై వీడిన మిస్టరీ**

**మోసం చేసి, అబార్షన్ చేశారంటూ ముందుకు వచ్చిన గిరిజన మహిళ**



**భద్రాచలం, ఆగస్టు 19 (జనంసాక్షి):** భద్రాచలంలో ఈ నెల 13వ తారీకు బ్రిడ్జి కింద, రాళ్లగుట్టపై మగ శిశువు మృతదేహం లభ్యమైన సంఘటన పాఠకులకు తెలిసింది. ఈ మిస్టరీ సోమవారం తేటతెల్లమైంది. ఆంధ్ర ప్రాంతమైన చింతూరు మండలానికి చెందిన ఒక గిరిజన మహిళ స్పందించింది. బాధిత మహిళ మాటల్లో... సిద్దు అనే వ్యక్తి, నేను రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నాం. ఈ విషయంపై వారి కుటుంబ సభ్యులు పెళ్లి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో నన్ను నమ్మించి ఈనెల 10 తారీఖున ఏవో టాబ్లెట్స్ వేసుకోమని బలవంతం చేయడంతో విధిలేక టాబ్లెట్స్ వేసుకున్నానని ఆమె తెలిపింది. టాబ్లెట్స్ వేసుకున్నాక తాను అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు, ఈనెల 12వ తారీఖున బ్యాంకు స్ట్రీట్ లో ఉన్న ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకుని వెళ్లి అబార్షన్ చేపించాడని,అతనికి ఆసుపత్రి వైద్యులు సహకరించారని ఆమె ఆరోపించారు. తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, తన బిడ్డ మరణానికి కారణమైన సిద్దు పై చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈ విషయం పై పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

**అసత్య ప్రచారాలు చేయొద్దు, ఐఎంఏ భద్రాచలం**

పట్టణంలో ఆదివారం నుండి ఒక ప్రైవేట్ ఆసుపత్రి మీద అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు భద్రాచలం ఐఎంఏ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇట్టి విషయంపై పోలీసుల విచారణ చేపట్టడంతో నిజనిర్ధారణ అయ్యేవరకు ఆసుపత్రితో పాటు వైద్యుల ప్రతిష్ట మీద భంగం కలిగించే విధంగా వీడియోలు లేదా మెసేజ్ లు ప్రచురించకూడదని తెలియజేస్తున్నాం. లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఐఎంఏ భద్రాచలం ప్రకటన ద్వారా తెలిపారు.

# ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**రామన్నపేట, ఆగస్టు 19 (జనంసాక్షి):** ప్రభుత్వ ఆసుపత్రిని అదనపు కలెక్టర్ కే గంగాధర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించి, వార్డులలో పర్యటించి రోగులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు . ఏఏ రకాల మందులు ప్రభుత్వం నుండి సప్లై కావడం లేదో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈనెల 6న మృతి చెందిన కొల్లు మానస సంఘటనపై వైద్యులు వైద్య సిబ్బందితో మాట్లాడారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ బి వీరన్న, వైద్యులు ఈశ్వర్, నాగేశ్వరరావు, వరుణ్ రెడ్డి, లింగాయాదవ్, మాధవచారి వైద్య సిబ్బంది ఉన్నారు.

# యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**నల్గొండటౌన్, ఆగస్టు 19(జనంసాక్షి)** నల్గొండ జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో 185 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని జిల్లా అధ్యక్షులు పసుపులేటి కృష్ణ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ లో జెండాను ఎగురవేసి వందనం తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మరియు డిస్టిక్ ఆఫీసర్స్,డీపీఆర్ఓ వెంకటేశ్వర్లు కలెక్టరేట్ సమావేశ మందిరం కేక్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఫోటో గ్రఫీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి స్వీట్ మెమోరీస్ చిత్రపటాని బహుకరణతో డి పి ఆర్ ఓ ఫోటోగ్రాఫర్ మల్లేష్ వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పుట్ట మోహన్ రెడ్డి , గౌరవాధ్యక్షులు కొత్తపల్లి శ్రీమన్నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, జిల్లా ఉప కోశాధికారి గుమ్మడవెల్లి శ్రీను, సలహాదారు రంగా విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కుందారం శ్రీనివాస్, మీడియా చైర్మన్ అవురోజు మల్లేష్,కార్యదర్శులు శానాల రాంరెడ్డి ,సహాయ కార్యదర్శి జిల్లపల్లి వెంకట్ , కులను వేణుగోపాల్ పట్టణ ఫోటోగ్రాఫర్లు, నగేష్, పల్లె వెంకట్ రెడ్డి, అయిటిపాముల గిరీష్,పల్నాటి లింగారెడ్డి, కంసాని గణేష్ రెడ్డి, బి ఎస్ రెడ్డి నరేందర్ ఉదయ్ ,జగన్ ,కృష్ణ, మణ్ణి,సైదులు శ్రీరాములు ,అజయ్ రెడ్డి, తదితర ఫోటోగ్రాఫర్లు పాల్గొని విజయవంతం చేశారు.

# 50వ రోజుకు చేరిన పాషా దీక్ష



**ఆళ్లపల్లి ఆగష్టు19( జనంసాక్షి)** ఓల్డ్ పెన్షన్ స్కీం, టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో ఎస్ జి టి లకు ఓటు హక్కు కోసం జాకారం హెచ్ఎం పాషా చేస్తున్న ఫలహార దీక్ష సోమవారంతో 50వ రోజుకు చేరిందని పాషా తెలిపారు. ఇప్పటివరకు తనకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా పాషా కృతజ్ఞతలు తెలిపారు. తన దీక్ష మూడవ దశలోకి చేరుతుందని ఆగస్టు 20వ తేదీ నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు నిరాఘాటంగా 58 రోజులపాటు కేవలం ఫలాలను మాత్రమే ఆహారంగా స్వీకరిస్తూ దీక్షను కొనసాగించడం జరుగుతుందని పాషా తెలిపారు. దీక్ష పూర్తయ్యేలోపు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించాలని పాష ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే మందుల సామేలుకు రాఖీ కట్టిన.. మంత్రి సీతక్క..

**మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కు రాఖీ కట్టిన.. గుజ్జ దీపిక యుగంధర్ రావు**





**తుంగతుర్తి ఆగస్టు 19 (జనంసాక్షి) :** రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని అన్న చెల్లెళ్ల అనురాగం ఆప్యాయతలకు గుర్తుగా రక్షాబంధన్ వేడుకల్లో భాగంగా హైదరాబాదులో స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ కు మంత్రి సీతక్క రాఖీ కట్టి చాలా సోదర ప్రేమను చాటుకుని శుభాకాంక్షలు తెలిపారు . అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ కు మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు హైదరాబాదులో రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎడమ కాలువ ఏఎంఆర్పి లోలెవెల్ కెనాల్ ద్వారా సాగునీరు

**అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్**





**నల్లగొండ బ్యూరో,ఆగస్టు20,(జనంసాక్షి):** నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ,ఏఎంఆర్పి లోలెవెల్ కెనాల్ ల ద్వారా సాగు నీటిని అన్ని గ్రామాలకు,రైతులందరికీ అందిస్తామన్న భరోసాను రైతులకు కలిగించాలని అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.సాగు నీటి కోసం ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్న విషయాన్ని మరోసారి,స్పష్టంగా తెలియజేయాలన్నారు. సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో వివిధ అంశాలపై సమీక్షించారు.ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా ఈ సీజన్లో మూడవ విడత జ్వర సర్వే నిర్వహించడంజరుగుతున్నదని, ఇందులోభాగంగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ బృందాలు అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులో తిరిగి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఫీవర్ సర్వేపై ఎప్పటికప్పుడు నివేదికలను పంపించాలని ఆయన వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.వనమహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యాలను ఆయా శాఖల అధికారులు పూర్తి చేయాలని,వానకాలం సీజన్ ముగిసేలోపు నిర్దేశించిన సమయంలోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ప్రతి నియోజకవర్గానికి ఒక ఉన్నత పాఠశాలను, ఆస్పత్రిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడంలో భాగంగా చేపట్టిన అంశాలపై ఆయన సంబంధిత ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించారు.చేనేత,జౌళి వస్త్రాలను ప్రోత్సహించే విధంగా సోమవారం ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించాలని అదనపు కలెక్టర్ కోరారు.ఈ సందర్భంగా ఇటీవలి కాలంలో జిల్లాకు బదిలీపై వచ్చిన పలువురు జిల్లా అధికారులను జిల్లా అధికారుల సంఘం శాలువాతో సన్మానించి స్వాగతం తెలుపగా అదనపు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ పౌర్ణమిని సందర్భంగా నల్గొండ బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం బ్రహ్మకుమారీలు జిల్లా అధికారులకు రక్షాబంధనం చేశారు. అలాగే జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వసతి గృహ విద్యార్థినిలు సైతం జిల్లా అధికారులకు రక్షాబంధనం గావించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ జిల్లా ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,జెడ్పిటిసి ప్రేమ్ కరణ్ రెడ్డి,జిల్లా అధికారులు,తదితరులు హాజరయ్యారు.

# సోదర భావానికి ప్రతీక రక్షాబంధన్

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** తమ సోదరీమణులకు ఏ ఆపద రాకుండా ఎల్లవేళలా అండగా నిలబడతామని సోదరులు భరోసా ఇవ్వడమే రాఖీ పండుగ విశిష్టత అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న బాలసదనం చిన్నారులు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు రాఖీలు కట్టారు.వీరిలో ఏడవ తరగతి చదువుతున్న దివ్యాంగురాలు అనూష కలెక్టర్ కి ఆప్యాయంగా రాఖీని కట్టి శుభాకాంక్షలు తెలిపారు. బాలసదనం చిన్నారులు ఒక్కొక్కరుగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాఖీ పూర్ణిమ పండుగను పురస్కరించుకొని,అన్నా చెల్లెల్లు,అక్కా తమ్ముల ఆత్మీయ అనుబంధానికి రక్ష బంధన్ ప్రతీక గా నిలుస్తుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను తమ సోదరీమణులుగా భావించి, అండగా ఉన్నప్పుడే నిజమైన సార్థకత లభిస్తుందన్నారు.సోదర, సోదరీమణులు ఒకరికొకరు అండగా, అప్యాయతలు నిండుగా చేసుకునే పండుగ రాఖీ పౌర్ణమి అన్నారు. తన సోదరుడు గొప్పగా ఉండాలని, తనకు కొండంత అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ సోదరి కట్టే రక్ష ఈ రాఖీ అని తెలిపారు.అనంతరం పిల్లలను ఆశీర్వదించి మిఠాయిలు అందించారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ నరసింహారావు, డీసీపీయూ రవి కుమార్, చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ మంగతాయి,చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మీరా, కో ఆర్డినేటర్ చైతన్య,సాగర్, కవిత,సఫియా, చైతన్య నాయుడు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం పట్టివేత

- అక్రమ రేషన్ బియ్యం పై సివిల్ సప్లై ఉక్కుపాదం
- పేదలకందాల్సిన రేషన్ బియ్యం అక్రమ వ్యాపారులకు కాసులు



**దేవరకొండ, ఆగష్టు 19 (జనంసాక్షి):** అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం పై దేవరకొండ సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, మరియు పట్టణ పోలీసులు కలిసి శనివారం రాత్రి దాడులు చేశారు. ఈ సందర్భంగా హన్మంతు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పక్కా సమాచారం మేరకు దేవరకొండ మండల కేంద్రంలోని వైదోని వంపు గ్రామంలో నల్లగాసు కొండల్ ఇంట్లో అక్రమంగా 23 బస్తాలలో సుమారు 10 క్వింటల్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. నల్లగాసు కొండల్ రేషన్ బియ్యాన్ని వినియోగదారుల వద్ద తక్కువ ధరకు కొని, బయట బ్లాక్ మార్కెట్లో ఎక్కువ ధరకు విక్రయించే అక్రమ దందాను నడిపిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఎవరైనా రేషన్ బియ్యాన్ని అక్రమ రవాణా చేసినా, కొనుగోలు చేసినా చట్టరీత్యా నేరమని, అటువంటి వారి సమాచారం పోలీసులకు ఇవ్వాలని కోరారు. నిరుపేదలకు చెందాల్సిన పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా ఎవరైనా తరలిస్తే వారి పెట్టిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రేషన్ డీలర్లు ఎవరైనా కార్డుదారుల వద్ద బియ్యం కొంటె వారిపై కేసు నమోదు చేస్తామని, కార్డుదారులు బియ్యం తీసుకొని దళారులకు అమ్మినట్లయితే వారి కార్డు రద్దు చేస్తామని హెచ్చరించారు. సివిల్ సప్లై రేషన్ షాపులపై విస్తృతమైన తనిఖీలు చేయబడుతుందని,బియ్యం అక్రమ రవాణా చేసే వ్యక్తులు ఈ రకమైన వ్యాపారాన్ని వెంటనే మానుకోవాలని, బియ్యం అక్రమ రవాణాలపై పలు కేసులు నమోదైన వారిపై పిడి యాక్ట్ కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# మహిళలందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**మర్రిగూడ, ఆగస్టు 19,( జనంసాక్షి )** మునుగోడు నియోజకవర్గ మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,అన్నా చెల్లెళ్లు అక్కా తమ్ముళ్ళ అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ ను అందరూ ఆనందంగా జరుపుకోవాలి..మహిళల సాధికారతతో పాటు మహిళలను కోటిశ్వరులను చేసే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోంది...మహిళల అభివృద్ధి, సంక్షేమం విషయంలో రాజీపడబోము అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు



# అనంతారంలో వినూత్న రీతిలో వృక్షా బంధన్

**పెన్ పహాడ్ ఆగస్ట్ 19 (జనం సాక్షి):** మండల పరిధిలోని అనంతారం గ్రామంలో సిజీఆర్ ఆదేశానుసారం గ్రామ యువకుల ఆధ్వర్యంలో వినూత్న రీతిలో సోమవారం లివృక్షా బంధన్లినిర్వహించారు మేము చెట్టుకు రక్ష - చెట్టు మాకు రక్ష అంటూ నినాదాలు చేసుకుంటూ చెట్టుకు రాఖీ కట్టారు పర్యావరణ రక్షణ పట్ల అవగాహన పెంచేందుకు చెట్టు కు రాఖీ కట్టి ప్రకృతి కి మనకు సంబంధం మొక్కల గురించి అవగాహన కలిపించి వాటి యొక్క ప్రాముఖ్యతను గ్రామ ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో సిజీఆర్ జిల్లా భాద్యులు మామిడి శంకర్, జినుకల నాగర్జున, పరాందాములు, సైదులు, గోవర్ధన్, శ్రీకాంత్, మహేష్,శ్రీను, నాగయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు...




# సెన్సెక్స్, నిఫ్టీ లాభాలు హుష్‌కాకి

**ముంబై, ఆగస్టు 19 (జనంసాక్షి) :** సోమవారం మంచి లాభాలతో ప్రారంభమైన భారతీయ స్టాక్ మార్కెట్లు చివరికి ఫ్లాట్ ముగింపును చూశాయి. ఇంట్రాడేలో కీలక సూచీల లాభాలు ఆవిరి నమోదైంది. ఈ క్రమంలో నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్స్ సూచీ ఇంట్రాడేలో నిర్మలా సీతారామన్ మీటింగ్ నేపథ్యంలో లాభపడినప్పటికీ నిఫ్టీ బ్యాంక్ సూచీ చివరికి నష్టాల్లో క్లోజ్ అయ్యింది.

మార్కెట్లు ముగింపు సమయంలో బెంచ్ మార్క్ సూచీ సెన్సెక్స్ 12 పాయింట్ల నష్టంతో క్లోజ్ కాగా, మరో కీలక సూచీ నిఫ్టీ 32 పాయింట్ల మేర గెయిన్ అయ్యింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంక్ సూచీ 149 పాయింట్ల నష్టంతో ప్రయాణాన్ని ముగించింది. నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ మంచి పనితీరుతో 105 పాయింట్ల లాభంతో ప్రయాణాన్ని ముగించింది. నేడు మార్కెట్లలో స్మాల్ అండ్ మిడ్ క్యాప్ సూచీలు అద్భుతమైన పనితీరును కనబరిచాయి. ప్రధానంగా మార్కెట్ల ఫ్లాట్ ముగింపుకు ఓలటాలిటీ కారణంగా తెలుస్తోంది. ఎన్ఎస్ఈలో హిందాల్కో, శ్రీరామ్ ఫైనాన్స్, బీపీసీఎల్, టాటా స్టీల్, ఎల్ టిఐఎమ్, కోల్ ఇండియా, డాక్టర్ రెడ్డీస్, టీసీఎస్, ఓఎన్జీసీ, ఎన్టీపీసీ, హీరో మోటార్స్, రిలయన్స్, జేఎస్డబ్ల్యూ స్టీల్, ఏషియన్ పెయింట్స్, దివీస్ ల్యాబ్, విప్రో, పవర్ గ్రిడ్, టైటాన్, టెక్ మహీంద్రా, హెచ్సీఎల్ టెక్నాలజీస్ కంపెనీల షేర్లు లాభాలతో టాప్ గెయినర్లుగా క్లోజ్ అయ్యాయి. ఇదే క్రమంలో మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఆటో, ఇండస్ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎస్బీఐ లైఫ్, టాటా కన్జూమర్, ఎయిర్ టెల్, నెస్లే, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా మోటార్స్, మారుతీ, ఐటీసీ, హెచ్డీఎఫ్సీ లైఫ్, గ్రాసిమ్, సిప్లా, హిందుస్థాన్ యూనీలివర్, ఎల్ టి, ఐషర్ మోటార్స్, అదానీ ఎంటర్ ప్రైజెస్ కంపెనీల షేర్లు నష్టాలతో టాప్ లూజర్లుగా నేడు నిలిచాయి.



| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 452 | ₹ 54 |
| వరంగల్ | ₹ 452 | ₹54 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| | |
|---|---|
| ₹72,770 (24 క్యారెట్లు) | ₹66,700 (22 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹66,700 (22 క్యారెట్లు) | ₹72,770 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 91,000

# అనిల్ అంబానీ స్టాక్ లాభాల విధ్వంసం..

**ముంబై, ఆగస్టు 19 (జనంసాక్షి) :** అనిల్ అంబానీ ప్రస్తుతం తరచుగా వార్తల్లో వినిపిస్తున్నారు. దివాలా తర్వాత మసకబారిన బిలియనీర్ పేరు ప్రఖ్యాతలు ప్రస్తుతం తిరిగి పుంజుకుంటున్నాయి. తన ఇద్దరు కుమారులు వ్యాపార బాధ్యతలు చేపట్టిన తర్వాత అనిల్ అంబానీ కంపెనీ షేర్లు ఎగబాకుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా రిలయన్స్ పవర్ షేర్లు నేడు ఇంట్రాడేలో అప్పర్ సర్క్యూట్ తాకాయి. అంబానీ పవర్ స్టాక్ 5 శాతం అప్పర్ సర్క్యూట్ తాకటంతో షేర్ ధర రూ.32.81 స్థాయికి చేరుకున్నాయి. దీనికి ముందు ఆగస్టు 16 ట్రేడింగ్ సెషన్లో సైతం కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్‌లో లాక్ అయ్యాయి. అయితే ఇక్కడ ఇన్వెస్టర్లు గమనించాల్సిన ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. రిలయన్స్ పవర్ షేర్ల పెరగడానికి అదానీ పవర్‌కి సంబంధించిన ఒక వార్తని తెలుస్తోంది.

రిలయన్స్ పవర్‌కు చెందిన 600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్‌ను కొనుగోలు చేసేందుకు అదానీ గ్రూప్ కంపెనీ అదానీ




పవర్ చర్చలు జరుపుతోందని నివేదికల ద్వారా వెల్లడైంది. అదానీ పవర్ నాగ్‌పూర్‌లోని 600 మెగావాట్ల బుటిబోరి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ను కొనుగోలు చేసేందుకు ఆసక్తిగా ఉందని తెలుస్తోంది.

సీఎఫ్ఎం అసెట్ రీకన్‌స్ట్రక్షన్ రిలయన్స్ పవర్ అన్ని రుణాలను రూ.1,265 కోట్లకు కొనుగోలు చేసింది. అలాగే ప్రస్తుతం ప్రాజెక్ట్‌కు ఏకైక రుణదాతగా ఉంది. ఈ క్రమంలో కంపెనీ కొనుగోలు కోసం అదానీ పవర్ సీఎఫ్ఎం అసెట్ రీకన్‌స్ట్రక్షన్‌తో చర్చలు జరుపుతోందని విషయంపై అవగాహన ఉన్న వ్యక్తి తెలిపారు. ఇంతకు ముందు ఈ పవర్ ప్లాంట్ మొత్తం ఖర్చు దాదాపు రూ.6,000 కోట్లు. ఇందులో రెండు పవర్ ప్లాంట్ యూనిట్లు కూడా ఉన్నాయి. అయితే ప్రస్తుతం ఈ యూనిట్లు మూతపడ్డాయి. దీంతో వాల్యుయేషన్ తగ్గింది. చర్చలకు సంబంధించి ఇప్పటి వరకు అదానీ గ్రూప్, సీఎఫ్ఎమ్ ఎటువంటి అధికారిక ప్రకటన ఇప్పటి వరకు చేయలేదు. ఈ ఊహాగానాలు మార్కెట్లో కొనసాగటంతో నేడు ఇంట్రాడేలో రిలయన్స్ పవర్ షేర్ల ధర పెరిగింది. గడచిన ఏడాది కాలంలో స్టాక్ ధర 98 శాతం, ఆరు నెలల్లో 23 శాతం, ఒక్క నెలలో 16 శాతం మేర ఎగబాకాయి.

# శ్రీసిటీలో 220 కంపెనీల ఏర్పాటుకు అవకాశం

- 4.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- 4 బిలియన్ డాలర్ల ఎగుమతులు సాధించడం గొప్ప
- ఉపాధి, సంపద సృష్టిస్తున్న పారిశ్రామికవేత్తలు
- బిజినెస్ సెంటర్‌లో పలు కంపెనీల సీఈవోలతో చంద్రబాబు భేటీ





**చిత్తూరు, ఆగస్ట్ 19 (జనంసాక్షి) :** శ్రీసిటీలో 220 కంపెనీల ఏర్పాటుకు ఇక్కడ అవకాశం ఉందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకేచోట 30 కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యాం. ఆటోమేటివ్, ఎలక్ట్రానిక్స్, ఎఫ్ఎంసీజీ పరిశ్రమలు వచ్చాయి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటయ్యాయి. 4.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, 4 బిలియన్ డాలర్ల ఎగుమతులు సాధించడం చాలా గొప్ప విషయం అని చంద్రబాబు తెలిపారు. పారిశ్రామికవేత్తలు ఉపాధి, సంపద సృష్టిస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. శ్రీసిటీలోని బిజినెస్ సెంటర్‌లో పలు కంపెనీల సీఈవోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని, ఈ సంపద సంక్షేమానికి దోహదం చేస్తుందని చెప్పారు. 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు మొదలయ్యాయి. పెట్టుబడులు రాబట్టేందుకు పలు దేశాల్లో పర్యటించాను. భారత్‌ను ఐటీ.. ప్రపంచ పటంలో నిలుపుతుందని ఆనాడే చెప్పాను. గతంలో పీపీపీ విధానంలో హైటెక్ సిటీ చేపట్టాను. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారు. ప్రపంచంలో ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒక భారతీయుడు ఉంటారు. ఇందులోని ప్రతి నలుగురిలో ఒక ఏపీ వ్యక్తి ఉంటారు. శ్రీసిటీలో 8 వేల ఎకరాల్లో పారిశ్రామిక జోన్లు ఏర్పాటయ్యాయి. సెజ్, డొమెస్టిక్ జోన్, ఫ్రీట్రేడ్ జోన్‌లు వచ్చాయి. చెన్నై, కృష్ణపట్నం, తిరుపతి ప్రాంతాలకు శ్రీసిటీ దగ్గరగా ఉందని చంద్రబాబు అన్నారు. శ్రీసిటీని అత్యుత్తమ ఎకనమిక్ జోన్‌గా తయారు చేయాలనేది తన ఆలోచనని చెప్పారు. ' శ్రీసిటీ ఐజీబీసీ గో÷-డలెన్ రేటింగ్ గుర్తింపు వచ్చేలా కృషి చేస్తున్నాం. పచ్చదనం కోసం వందశాతం వర్షం నీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటాం. శ్రీసిటీకి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అత్యంత అనుకూల నివాసయోగ్య ప్రాంతంగా మారుస్తాం. సహజంగా చల్లని వాతావరణం కల్పనకు చర్యలు తీసుకుంటాం. వీలైనంత వరకు ఉత్పత్తి, లాజిస్టిక్ ధరలు తగ్గించు కోవాలి. ఆ దిశగా ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతుంది. కొత్త రాజధాని అమరావతి నిర్మాణం చేపడుతున్నాం. రాజధాని కోసం 29వేల మంది రైతులు 34వేల ఎకరాలు ఇచ్చారు. ప్రస్తుతం ఇంటింటికీ నీరు, విద్యుత్, ÷బైర్ నెట్ అందిస్తున్నాం. గ్యాస్ మాత్రమే కాకుండా ఏసీ కూడా పైప్‌లైన్ల ద్వారా తీసుకువచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం. పరిశ్రమలు వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని కోరుతున్నా. 2029 నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది. విజన్ 2047 ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. 2047 నాటికి ఒకటి లేదా రెండు స్థానాల్లో భారత్ నిలుస్తుందని చంద్రబాబు అన్నారు.

# జాతీయం అంతర్జాతీయం

## రాఖీ శుభాకాంక్షలతో సైకత శిల్పం

**భువనేశ్వర్, ఆగస్ట్19 (జనంసాక్షి) :** సోదరి సోదరీమణుల పవిత్ర బంధవ్యానికి ప్రతీక రాఖీ పౌర్ణమి వేడుక. ఎంతో ఆప్యాయంగా తన సోదరుడికి రాఖీ కట్టి, నోరు తీపి చేసి తనకు అన్నీ శుభాలే కలగాలని, వారి బంధం కలకాలం ఇలాగే ఉండాలని ఆకాంక్షిస్తుంది. రక్త సంబంధం ఉన్నా లేకున్నా సోదరి రక్షా బంధనం కట్టి సోదరుడి నుంచి ఆశీస్సులు అందుకుంటుంది. తమ బంధం ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకుంటుంది. ఇంతటి ప్రతీక గల ఈ రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని సోదర సోదరీమణులకు ప్రముఖ సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఒడిశాలోని పూరీ తీరంలో ప్రత్యేక సైకత శిల్పాన్ని రూపొందించారు. ఇది అందరినీ విశేషంగా ఆకట్టుకుంటోంది.




## మమత బెనర్జీపై అభ్యంతరకర పోస్ట్

- డిగ్రీ విద్యార్థిని అరెస్ట్ చేసిన పోలీసులు

**కోల్‌కతా, ఆగస్ట్19 (జనంసాక్షి) :** దేశవ్యాప్తంగా కలకలం రేపిన వైద్య విద్యార్థిని కేసును ప్రస్తావిస్తూ... మాజీ ప్రధాని ఇందిరా గాంధీని కాల్చి చంపినట్లే మమతా బెనర్జీపైనా కాల్పులు జరపాలని సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన ఓ డిగ్రీ విద్యార్థిని పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు సదరు విద్యార్థిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిందితుడు బీకాం సెకండి యర్ చదువుతున్న కీర్తిశర్మగా పోలీసులు పేర్కొన్నారు. విద్యార్థి బెదిరింపు పోస్టు.. రెచ్చగొట్టేదిగా, వర్గాల మధ్య విద్వేషాన్ని పెంచేదిలా ఉందని తెలిపారు. ఈ నెల 9న కోల్ కతాలోని ఓ మెడికల్ కాలేజీలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి బాధితురాలి పేరు, ఫొటోను బయటపెట్టాడని పోలీసులు తెలిపారు. సీఎంపై హత్యాయత్నానికి కుట్ర, అల్లర్లకు రెచ్చగొట్టడం, లైంగికదాడి బాధితురాలి వివరాలను బయటపెట్టడం తదితర నేరాలతో నిందితుడిపై కేసులు నమోదు చేశారు.

## ఇంద్రకీలాద్రి, శ్రీశైలంలకు పోటెత్తిన భక్తులు

**విజయవాడ, ఆగస్ట్19 (జనంసాక్షి) :** ప్రసిద్ధి పుణ్యక్షత్ర ఇంద్రకీలాద్రి కనక దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో పవిత్రోత్సవాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. పవిత్రోత్సవాల సందర్భంగా అన్ని ఆర్జిత సేవలను ఆలయ అధికారులు నిలిపివేశారు. ప్రతి ఏడాది శ్రావణ మాసంలో పవిత్రోత్సవాలు జరుగతుండటం ఆనవాయితీగా వస్తోంది. ఏడాది కాలంలో ఆలయానికి ఎటువంటి అపరివితం జరిగిన వాటిని శుద్ధి చేసే కార్యక్రమంగా పవిత్రోత్సవాలు నిర్వహిస్తుంటారు. అమ్మవారి మూల విరాట్‌తో పాటు ఆలయంలోని దేవతా మూర్తులు అన్నిటికీ పవిత్ర ఉత్సవాల సమర్పణ చేస్తారు. మంగళవారం పూర్ణాహుతితో పవిత్ర ఉత్సవాలు ముగియనున్నాయి. శ్రావణ మాసంలో నూతన వధూవరులకు ఉచిత ఆశీర్వచనం ప్రసాదాన్ని ఆలయ యాజమాన్యం అందిస్తోంది. ఇకపోతే నంద్యాల జిల్లాలోని శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శ్రావణ పౌర్ణమి పైగా సోమవారం కావడంతో భారీగా భక్తజనం

## ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి కృషి

- కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ కీలక సమావేశం



**హైదరాబాద్, ఆగస్టు 19 (జనంసాక్షి) :** కజకిస్తాన్, తెలంగాణ మధ్య ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్, మహేశ్వరంలోలోని బీటీఆర్ గ్రీన్స్ - మ్యాక్ ప్రాజెక్ట్ లో కజకిస్తాన్‌లోని అస్తానా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ మేనేజ్‌మెంట్ బోర్డ్ చైర్మన్ యూసుఫ్ అల్జాదర్‌తో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూసుఫ్ అల్జాదర్ అస్తానా అంతర్జాతీయ విమానాశ్రయం, వివిధ దేశాలలో 12 విమానాశ్రయాలను నిర్వహిస్తున్న టెర్మినల్ హోల్డింగ్స్ యూఏఈ కార్యకలాపాలపై సంక్షిప్తంగా వివరించారు. జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రదీప్ పనికర్, ఏరో, కార్గో, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ ఆశిష్ కుమార్ దేశ, విదేశాలలో తమ కార్యకలాపాలు తెలిపారు. హైదరాబాద్, ఇండియా, కజకిస్థాన్‌లోని అస్తానా మధ్య నేరుగా విమానాలు నడిపే అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశం తరువాత డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్, యూసుఫ్ అల్జాదర్ గౌరవార్థం జూబ్లీ హిల్స్ లోని ఆయన నివాసంలో విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో మధ్య ఆసియా, భారతీయ వంటకాలను అందించారు. ఈ విందుకు హైదరాబాద్‌లో బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ ఓవెన్, హైదరాబాద్‌లోని యూఏఈ కాన్సుల్ జనరల్ ఆరెఫ్ అల్నువై, మధ్య ఆసియా ఐక్యరాజ్య సమితి మాజీ డైరెక్టర్ మొయిన్ కరీం, కెనడా ట్రేడ్ కమిషనర్, హైదరాబాద్‌లోని కెనడా హైకమిషన్ విక్రమ్ జైన్, జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఆశిష్ కుమార్, జైబర్ 365 వ్యవస్థాపకుడు, సీఈవో భారతదేశపు అతి పిన్న వయస్కుడైన బిలియనర్ పెరల్ కపూర్ హాజరయ్యారు.

## 23న ప్రధాని మోదీ ఉక్రెయిన్ పర్యటన



**న్యూఢిల్లీ, ఆగస్టు 19 (జనంసాక్షి) :** రష్యా దండయాత్రతో గత రెండేళ్లకుపైగా యుద్ధ భూమిలో నలిగిపోతున్న ఉక్రెయిన్‌లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన ఖరారైంది. ఆగస్టు 23న ఆయన కీవ్‌ను సందర్శిస్తారని కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇది ఎంతో ప్రాధాన్యత కలిగిన పర్యటన అని తెలిపింది. రష్యా-ఉక్రెయిన్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించేందుకు భారత్ ఎల్లప్పుడూ దౌత్యం, చర్చలను సమర్థిస్తుందని స్పష్టం చేసింది. ఆగస్టు 23న ప్రధాని మోదీ ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీతో భేటీ కానున్నారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలపైనా ఇరువురు నేతలు చర్చించనున్నారు. ఉక్రెయిన్ కంటే ముందు ప్రధాని మోదీ ఆగస్టు 21న పోలండ్‌లో పర్యటించనున్నారు. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య తర్వాత ప్రధాని మోదీ కీవ్ పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. ఇటీవల ఇటలీ వేదికగా జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సులో భాగంగా మోదీ, జెలెన్‌స్కీ భేటీ అయిన విషయం తెలిసిందే. భారత్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన మోదీకి, ఉక్రెయిన్ అధ్యక్షుడు ఫోన్ చేసి అభినందించారు. తీరిక చేసుకొని ఉక్రెయిన్‌లో పర్యటించాల్సిందిగా మోదీని కోరారు. ఈ నేపథ్యంలో మోదీ కీవ్ పర్యటనకు వెళ్లనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

**కస్క్ కోసం దాడులు - ప్రతిదాడులు**

కస్క్ ప్రాంతంలో రష్యా భూభాగంలోకి ఉక్రెయిన్ బలగాలు చొచ్చుకుపోయిన వేళ, మాస్కో నుంచి అంత కంటే ఎక్కువ ప్రతిస్పందన ఎదురవుతోంది. తూర్పు ఉక్రెయిన్‌లోని పోక్రోవ్స్క్‌తో పాటు సమీప పట్టణాలకు రష్యా దళాలు వేగంగా దూసుకొస్తూ తీవ్ర దాడులను చేస్తున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. నగరాన్ని వీడి వెళ్లిపోయేందుకు కొన్ని రోజుల సమయమే ఉందని, పోక్రోవ్స్క్‌తోపాటు సమీప పట్టణాలపై రష్యా బలగాలు తీవ్రంగా దాడులు చేస్తున్నాయని ఉక్రెయిన్ అధికారులు పేర్కొన్నారు. చిన్నారులున్న కుటుంబాలు తప్పనిసరిగా ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఆదేశించారు. మరోవైపు రష్యాలోని కస్క్ ప్రాంతంలో కిలోమీటర్ల కొద్దీ దూసుకెళ్లిన ఉక్రెయిన్ సైన్యం అక్కడే తిష్ఠవేసేలా యత్నిస్తోంది. అందుకే నదులపై ఉన్న వంతెనలను ఉక్రెయిన్ సైన్యం ధ్వంసం చేసింది. తద్వారా రష్యా సైన్యానికి సరఫరా వ్యవస్థల్ని అడ్డుకోవడం, తమ సైనిక దళాలు అక్కడ మరింతగా తిష్ఠవేసేలా చూడడం ప్రస్తుతం తమ లక్ష్యమని ఉక్రెయిన్ భావిస్తోంది. ఇరుదేశాల సైన్యాల పరస్పర దాడులతో కస్క్ రీజియన్‌లో ఇప్పటికే లక్ష మందికిపైగా పౌరులను రష్యా సురక్షిత ప్రాంతాలకు తరలించింది.

## విద్యార్థుల మృతి ఘటన విచారకరం

- ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది
- మాజీ సిఎం జగన్ విమర్శలు



**అమరావతి, ఆగస్ట్19 (జనంసాక్షి) :** అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో కలుషితాహారం తినడం వల్ల విద్యార్థులు మరణించిన ఘటనపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రభుత్వ నిర్లక్ష్యం చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సరైన పర్యవేక్షణ కొరవడిందనడానికి ఈ ఘటన ఉదాహరణగా నిలుస్తుందన్నారు. చికిత్స పొందుతున్న ఇతర విద్యార్థులకు మంచి వైద్య సదుపాయాలను అందించాలని, మరణించిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారాలు, బురద జల్లుడు కార్యక్రమాలు ఇకనైనా మాని వ్యవస్థలపై దృష్టి పెట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికారు. కాగా అనకాపల్లి జిల్లా కైలాస పట్టణంలోని అనాథాశ్రమంలో.. కలుషితాహారం తిని పలువురు విద్యార్థులు అస్వస్థతకు గుర య్యారు. వీరిలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జాషువా, భవాని, శ్రద్ధ మరణించారు. మిగతా 24 మందికి నర్సీపట్నం, అనకాపల్లి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. అనకాపల్లి ఏరియా ఆసుప్రతిలో 17 మంది విద్యార్థులకు చికిత్సం అందిస్తుండగా.. నర్సీపట్నం ఆసుపత్రిలో ఏడుగురు విద్యార్థులకు చికిత్స పొందుతున్నారు.

## ఫైబర్‌నెట్ మాజీ ఎండీ మధుసూదన్ రెడ్డి సస్పెన్షన్

**ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**

**అమరావతి, ఆగస్ట్19 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ మాజీ ఎండీ మధుసూదన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. మధుసూదన్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ సోమవారం నాడు ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫైబర్ నెట్ కార్పొరేష న్‌లో అవినీతిని కప్పి పుచ్చుకునేలా మధుసూధన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని కూటమి సర్కార్ జీవోలో పేర్కొంది. ప్రభుత్వ నిధు లు దుర్వినియోగం చేశారని మధు సూదన్ రెడ్డి మీద అభియోగాలు నమోదు అయ్యాయి. నిబంధన లకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తుల ను ఉద్యోగుల నియామకం చేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. అలాగే మధుసూదన్ రెడ్డి రికార్డులను ట్యాంపర్ చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. సాక్ష్యాలను ధ్వంసం చేస్తున్నారని జీవోలో ప్రభుత్వం పేర్కొంది. మధుసూధన్ రెడ్డి కేంద్ర సర్వీస్ నిబంధనలను ఉల్లంఘించి నట్టు పేర్కొన్న ప్రభుత్వం.. హెడ్ క్వార్టర్సు విడిచి వెళ్లకూడదని స్పష్టం చేస్తూ జీవో జారీ చేసింది. పలువురు ప్రైవేటు వ్యక్తులకు లబ్ది చేకూర్చేలా మధుసూదన్ రెడ్డి వ్యవహారిం చారంటూ ప్రభుత్వం జీవోలో పేర్కొంది. జుబైర్ నెట్ కార్పొరేష నులో రూ. 800 కోట్ల మేర అవినీతి జరిగిందని ఏపీ సర్కార్‌కు ఫిర్యాదు లు వెల్లువెల్తాయి. ఈ క్రమంలో ఫైబర్ నెట్‌లో జరిగిన అక్రమాలపై పూర్తి విచారణకు ఆదేశించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
20 ఆగస్టు 2024

## హిందుస్థానీ అవామ్ మోర్చా (సెక్యులర్) తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా జాగీర్దార్ గ్యార ప్రతాప్ పటేల్



**హైదరాబాద్, ఆగస్టు 19 (జనంసాక్షి) :** కేంద్ర సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి జితన్ రాం మాంఝీ స్థాపించిన హిందుస్థానీ అవామ్ మోర్చా (సెక్యులర్) తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా జాగీర్దార్ గ్యార ప్రతాప్ పటేల్ నియామితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, బీహార్ మంత్రి డాక్టర్ సంతోష్ సుమన్ మాంఝీ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారం, బడుగు, బలహీన అభివృద్ధికి, కార్మిక, కర్షక సంక్షేమానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జాగీర్దార్ గ్యార ప్రతాప్ పటేల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర పగ్గాలు అప్పగించిన వ్యవస్థాపకుడు జితన్ రామ్ మాంఝీ, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ సుమన్ మాంఝీలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని బలోపేతం చేసేందుకు త్వరలో రాష్ట్ర, జిల్లా స్థాయి అడహక్ కమిటీలు వేయనున్నటు ఆయన ప్రకటించారు. కేంద్ర మంత్రి సహాకారంతోసూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి. కార్మికుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు.

## ఆర్టీసీ బస్సులో గర్భిణీకి పురుడు పోసిన కండక్టర్, ఏఎన్ఎం



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** రక్షా బంధన్ రోజు (సోమవారం) ఓ మహిళా కండెక్టర్ , ఏ ఎన్ ఎం తమ మానవత్వాన్ని చాటుకొని ఆర్టీసీ బస్సులోనే నిండు గర్భిణీకి పురుడు పోశారు. సోమవారం ఉదయం గద్వాల్ డిపోకు చెందిన ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు గద్వాల్ నుండి వనపర్తి కి బయలుదేరింది . అదే బస్సులో నిండు గర్భిణీ సంధ్య రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరులతో రాఖీ కట్టించుకునేందుకు వనపర్తికి బయలుదేరింది. బస్సు నాచుపల్లి సమీపంలోకి రాగానే సంధ్య కు పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. బస్సు కండక్టర్ జి. భారతీ వెంటనే స్పందించారు. బస్సును పక్కకు ఆపివేసి మిగిలిన ప్రయాణికులకు దింపేశారు . అదే బస్సులో ప్రయాణిస్తున్న ఏఎన్ఎం సహాయంతో సంధ్యకు పురుడు పోశారు. సంధ్య ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం 108 సాయంతో ఆ తల్లి బిడ్డలను వనపర్తిలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఆ బిడ్డను కండక్టర్ ఎత్తుకున్న ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండీ వి.సి. సజ్జనార్ ఎక్స్ వేదికగా స్పందించారు. రాఖీ పండుగ రోజు బస్సులో గర్భిణికి డెలివరీ చేసి ఒక మహిళా కండక్టర్ మానవత్వం చాటుకున్నారని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. "ఓ మహిళ కండక్టర్ తాను విధులు నిర్వహిస్తున్న బస్సులో గర్భిణికి పురిటి నొప్పులు రాగా, ఆమె వెంటనే స్పందించి బస్సులో ప్రయాణిస్తోన్న ఏఎన్ఎం (నర్సు) తో కలిసి ప్రసవం చేశారు. అనంతరం తల్లీబిడ్డను స్థానిక ఆస్పత్రికి తరలించారు" అని ఆ పోస్ట్‌లో ఆయన పేర్కొన్నారు. టీజీఎస్ఆర్టీసీ బస్సులో గర్భిణికి పురుడు పోసిన వనపర్తి డిపోకు చెందిన కండక్టర్ భారతిని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. సమయ స్ఫూర్తితో వ్యవహరించి తల్లిబిడ్డల ప్రాణాలను కాపాడిన కండక్టర్‌ను ఈ సందర్భంగా పొగడ్తలతో ముంచెత్తారు. మరోవైపు సంధ్య బస్సులో పురుడు పోసుకోవడం , ఆమె ఆడ బిడ్డకు జన్మనివ్వడం , 108 ద్వారా ఆసుపత్రికి తరలించడంపై ఆమె కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## దటీస్ సీఎండీ బలరాముడు!


(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)



ఎస్ ఆయనే మన డౌన్ టూ ఎర్త్ సింగరేణి సీఎండీ ఎన్.బలరాముడు! కష్టాలు, చెమట చుక్క తెలిసిన మనిషి ఆయన! రాత్రి, పగలు అనకుండా సంస్థ, సంస్థ ఉద్యోగుల వృద్ధి, సంక్షేమం కోసం చిత్తశుద్ధి నిజాయితీ తో ఆయన పని చేస్తున్నారు. అద్భుతమైన విజన్ ఉన్న నిఖార్సు అయిన అధికారి ఆయన!స్వాతంత్ర దినోత్సవం కొత్తగూడం లో ఉన్న బలరాం ఆకస్మికంగా అదే రోజు రాత్రి 8 గంటలకు మణుగూరు కు వెళ్లారు. అక్కడ పర్యటించారు. నేరుగా కొండాపురం సిఎస్పిని సందర్శించి పలువురి తో మాట్లాడారు.తెల్లవారు అక్కడనే ఓపెన్ కాస్ట్ గనిని సందర్శించి రక్షణ చర్యలకు సంబంధించి వాకబు చేసారు. ఆగని మేనేజర్ బెజ్జంకి రాజేశ్వరరావు ప్రాజెక్ట్ ఆఫీసర్ చారి లతో కొద్ది సేపు సమావేశం అయ్యారు. ఓసి టు కొత్త సైట్ ఆఫీస్ ఆవరణలో గల క్యాంటిన్లో కార్మికులు, కార్మిక నాయకులు అధికారుల తో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేసారు. టీ టిఫిన్ ల క్వాలిటీ ని పరిశీలించారు.కార్మికుల సమస్యలను, యోగ, క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం చేయాలని, స్పాట్ లోనే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం పివి కాలనీలోని సింగరేణి హైస్కూల్లో జరుగుతున్న విద్యాబోధనను గురించి వాకబు చేశారు. బడి హెడ్మాస్టర్ ను అడిగి పరిస్థితి గురించి తెలుసుకున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి సెంట్రల్ సిలబస్ అమలయ్యే విధంగా చూడాలని అన్నారు.మణుగూరు అంతా కలియతిరిగారు. సంస్థ లో కార్మికుల, వారి కుటుంబాల సంక్షేమం తో పాటు, ఉత్పత్తి, ఉత్పదకత పై, లక్ష్య సాధన పై అధికారుల తో చర్చించి మార్గ దర్శనం చేశారు. బలరాం వెంట సింగరేణి డైరెక్టర్ జి. వెంకటేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

## బమ్మెరవాసికి ఏపీలో అరుదైన గౌరవం

- తెలుగు భాషా దినోత్సవ సంబరాల్లో భుజేందర్ కు పురస్కార ప్రదానం




పాలకుర్తి, ఆగస్టు 19 (జనంసాక్షి) తెలుగు భాష దినోత్సవ సంబరాల్లో మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన మాన్యపు భుజేందర్ కు అరుదైన గౌరవం దక్కింది. ఈనెల 18న ఆంధ్రప్రదేశ్లోని బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అంబేద్కర్ కమ్యూనిటీ భవనంలో శ్రీశ్రీ కళావేదిక ముందస్తుగా నిర్వహించిన 138వ శతాధిక కవి సమ్మేళన తెలుగు భాష దినోత్సవ సంబరాల్లో పాల్గొనాలని పోతన సాహిత్య కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్ కు శ్రీశ్రీ కళావేదిక ఆహ్వానం పలకడంతో తెలుగు భాష దినోత్సవ సంబరాల్లో పాల్గొన్న భుజేందర్ బమ్మెర పోతన స్ఫూర్తితో అమ్మ ఓ తెలుగు తల్లి మమ్ములను క్షమించమ్మా అను శీర్షికతో కవిత గానం చేసి తెలంగాణలోని జనగామ జిల్లా పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామాన్ని ఏపీలో కీర్తి పతాకానికి చాటారు. భుజేందర్ కవిత గానానికి ప్రత్యేక గౌరవం దక్కింది. శ్రీశ్రీ కళామండలి భుజేందర్ కవిత గానానికి స్పందిస్తూ ఘనంగా సత్కరించి పురస్కారాన్ని అందజేశారు. భుజేందర్ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కవిత గానం పట్ల శ్రీశ్రీ కళావేదిక వ్యవస్తాపక జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు కొల్లి రమావతి, జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి మాకే బాలర్జున సత్యన్నారాయణ, డా. పార్ధసారధి, జాతీయ ప్రధాన కార్యదర్శి, జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి జి. ఈశ్వరి భూషణం, జాతీయ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి చిట్టే లలిత, మరియు అమలాపురం శాసనసభ్యులు ఆనంద్ బాబు. శ్రీశ్రీ కళావేదిక జాతీయ, రాష్ట్ర, కోనసీమ జిల్లా కార్యవర్గ సభ్యులు పలు రాష్ట్రాల నుంచి విచ్చేసిన తెలుగు సాహితివేత్తలు, కవులు, కవయిత్రులు పాల్గొని, పురస్కార గ్రహీతలను అభినందించరు.

## రాష్ట్ర వ్యాప్తంగా రాఖీ పండుగ సంబురాలు

- సిఎం రేవంత్‌కు రాఖీ కట్టిన సీతక్క తదితరులు
- కెటిఆర్‌కు రాఖీ కట్టిన బిఆర్ఎస్ మహిళా నేతలు
- చెల్లెలు కవితతో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న కెటిఆర్
- మహిళలకు అండగా ఉంటానన్న ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, ఆగస్ట్ 19 (జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా రాఖీ పండుగ సంబురాలు ఘనంగా కొనసాగాయి. జూబ్లీహిల్స్‌లో నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్కతో పాటు పలువురు రాఖీ కట్టారు. రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సీతక్కతో పాటు ఎంపీ కావ్య, ఎమ్మెల్యేలు పర్ణిక రెడ్డి, రాగమయి, కార్పొరేషన్ చైర్మన్లు బంద్రు శోభారాణి, నేరేళ్ల శారద, కాల్వ సుజాత, తదితరులు రేవంత్ రెడ్డికి రాఖీలు కట్టారు. తనకు రాఖీలు కట్టిన మహిళా నేతలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. సోదరీ సోదరుల మధ్య అనురాగాలకు, ఆప్యాయతలకు ప్రతీక రాఖీ పండుగ అని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాఖీ పండగ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మాయిలను గౌరవించుకోవాల్సిన అవసరాన్ని రాఖీ పండుగ చాటి చెబుతుందన్నారు. మహిళా భద్రతకు పాటుపడదామని రాఖీ పండుగ సందర్భంగా అందరూ ప్రతినభూనాలన్నారు. మహిళలను గౌరవించు కోవడం మన సంస్కృతి అని అన్నారు. ప్రతి అడపడుచు, అన్నదమ్ములతో ఎంతో ఉత్సాహాన్ని, ఆనందాన్ని పంచుకునే పండగ రాఖీ పండగ అని అన్నారు. సోదరులు అందరూ బాగుండాలని ప్రతి ఆడబిడ్డ కోరుకుంటుందని తెలిపారు. సమాజంలో వస్తున్న రకరకాల మార్పులు వల్ల మహిళల పట్ల అనేక రకాల హింస జరుగుతుందన్నారు. ప్రతి సోదరుడు తన సోదరికి సమాజంలో ఎలా సెక్యూరిటీ, గౌరవం పొందాలి అనుకుంటారో.. అలాగే ప్రతి ఒక్కరూ తమ అక్క చెల్లమ్మల మాదిరి సమాజంలో ప్రతి ఆడబిడ్డను గౌరవించాలని అన్నారు. ప్రతి మహిళను మన ఇంటి బిడ్డగా చూస్తే అఘాయిత్యాలు, అత్యాచారాలు జరగవన్నారు. ఆడబిడ్డలకు స్వేచ్ఛగా తిరేగే అవకాశం ఇద్దాం.. ఎదగనిద్దాం అంటూ అందరికీ రాఖి పండగ శుభాకాంక్షలు తెలిపారు. సీఎంకు కూడా రాఖీ కట్టి పండగ శుభాకాంక్షలు తెలిపానని.. చాలా సంతోషంగా ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఇకపోతే తెలంగాణ భవన్‌లో రాఖీ పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మహిళా నేతలు రాఖీ కట్టారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మాజీ విప్ గొంగిడి సునీత, ఇతర నేతలు కేటీఆర్‌కు రాఖీ కట్టి హారతిపట్టారు. మాజీ మంత్రి సత్యవతి.. అక్షింతలు వేసి కేటీఆర్‌ను ఆశీర్వదించారు. రాఖీ పండుగ సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నారు. సాధారణ ప్రజలతోపాటు సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు కూడా రాఖీ వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. జైల్లో ఉన్న తన సోదరి కల్వకుంట్ల కవిత ను ఉద్దేశించి తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఆవేదనతో కూడిన పోస్ట్ చేశారు. తన సోదరి కవిత ఈ రోజు తనకు రాఖీ కట్టలేకపోవచ్చునని, కానీ ఆమెకు ఏ కష్టమొచ్చినా తాను ఎల్లవేలలా అండగా ఉంటానని కేటీఆర్ పేర్కొన్నారు. 'ఈ రోజు నువ్వు రాఖీ కట్టలేకపోవచ్చు. కానీ నీకు కష్టమొచ్చినా నేను అండగా ఉంటా' అని ఆయన పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు లవ్ సింబల్‌ను జతచేశారు. గతంలో సోదరి కవిత తనకు రాఖీ కట్టిన ఫొటోను షేర్ చేశారు. బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. పార్టీ మహిళా నేతలు హరీశ్‌రావుకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీలు కట్టిన సోదరీమణులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. అన్నా చెల్లెళ్ల బంధానికి ప్రతీక రాఖీ పండుగ అని చెప్పారు. పండుగను అందరూ ప్రేమ, అభిమానాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మహిళల శ్రేయస్సు, భద్రత కోసం కృషి చేస్తా నన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## పాముకాటుతో డ్రైవర్ మృతి

**హైదరాబాద్, ఆగస్ట్19 (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పాము కాటుకు గురై ఓ లారీ డ్రైవర్ మృతి చెందాడు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన శాతరాజుల సతీష్ (39) లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కాగా, ఆదివారం రాత్రి కిరాణం షాప్‌కు వెళ్లి వస్తుండగా పాముకాటు వేసింది. కుటుంబ సభ్యులు పెద్దపల్లి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతు మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలిం చారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. సతీష్ మృతితో పాలకుర్తిలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఆలయాలకు శ్రావణశోభ

- గోదావరి తీరాల్లో భక్తుల సందడి

**కరీంనగర్, ఆగస్ట్19 (జనంసాక్షి) :** శ్రావణ మాసం సోమవారం సందర్భంగా గోదావరి తీరంలో భక్తులు పోటెత్తారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, చేయించారు. వేములవాడ మొదలుకుని ధర్మపురి, కాళేశ్వరం, బాసర తదితర క్షేత్రాలకు భారీగా భక్తులు తరలివచ్చారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయించారు. కాళేశ్వరంలో గోదావరి స్నానాలు చేసిన భక్తులు స్వామి దర్శనం చేసుకున్నారు. ధర్మపురిలో కూడా గోదావరి స్నానాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గోదావరి కళకళలాడుతండడంతో ప్రజలు భారీగా తరలి వచ్చారు. బాసరలో కూడా అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వేములవాడలో భారీగా భక్తులు తరలివచ్చారు. గుండంలో స్నానాలు ఆచరించి కోడె మొక్కులు తీర్చుకున్నారు. ఇకపోతే కోటిలింగాల గోదావరి తీరం భక్తులతో నిండిపోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ వాహనాల్లో అధిక సంఖ్యలో తరలివచ్చారు. గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేశారు. ఆలయంలోని శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు.మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని ఏడుపాయల దుర్గామాత ఆలయం భక్తులతో సందడి నెలకొన్నది. వివిధ ప్రాంతాల నుంచి చేరుకున్న భక్తులు మంజీరా నదిలోని పాయల్లో పుణ్యస్నానాలు చేసి దుర్గామాతను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శుక్రవారం అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చనలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఏడుపాయల్లో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా తగిన భద్రత చర్యలు చేపట్టారు. చిట్కుల్ గ్రామ శివారులోని చాముండేశ్వరీ ఆలయంలో భక్తుల సందడి నెలకొన్నది. హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, జహీరాబాద్, నారాయణఖేడ్, సంగారెడ్డి తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయం సమీపంలో ఉన్న మంజీరానదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చన, ఒడిబియ్యం సమర్పించారు. భక్తులు ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రికి రాఖీ కట్టిన వరంగల్ మేయర్



**వరంగల్ ఎంజీఎం ఆగస్టు 19 (జనంసాక్షి):** రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోమవారం హైదరాబాద్ లో రాఖీ కట్టి శుభా కాంక్షలు తెలిపిన గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి. ముందుగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ (సీతక్క) రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు వీరి వెంట వరంగల్ మేయర్ ఉన్నారు. రాఖీ పౌర్ణమి వెన్నెల లాంటిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభివర్ణించారు. అంతకు ముందు రాష్ట్ర మహిళలందరికీ సీఎం రేవంత్ రెడ్డి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## భూ సేకరణ ఎకరం.. ఆలయ నిర్మాణం 10 గుంటలే..

- రద్దీ దృష్ట్యా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలంటున్న భక్తులు




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (జనంసాక్షి) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారి ఆలయ విస్తీర్ణంలో భాగంగా గత ప్రభుత్వం ఎకరం స్థలాన్ని నిర్వాసితుల నుండి గతంలో సేకరించారు. ప్రస్తుతం ఆలయము గుంటన్నర స్థలంలో ఉండడంతో భక్తుల రద్దీ పెరుగుతున్న క్రమంలో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.భక్తుల ఇబ్బందులు తొలగించడంతో పాటు ఆలయ విస్తరణ చేపట్టాలని నిర్ణయించిన గత ప్రభుత్వం సుమారు 40 మంది ఇండ్లను (ఎకరం స్థలాన్ని) సేకరించింది.దీనికి గాను నిర్వాసితులకు రూ 17.50 కోట్ల పరిహారం చెల్లింపులు చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా నాలుగు దిక్కుల్లో నాలుగు రాజగోపురాలు ప్రాకారం ఏర్పాటు చేయడంతో పాటు భక్తులు అమ్మవారికి సమర్పించే బోనాల కొరకు బోనాల మండపం, పట్నాల మండపం, క్యూలైన్లు, బుకింగ్ కౌంటర్లు కొరకు కేవలం 10 గుంటల స్థలంలోనే నిర్మాణం జరుగుతుంది.గతంలో 40 మంది ఇండ్ల నిర్వాసితుల నుండి కొనుగోలు చేసిన క్రమంలో వారి ఉపాధి కోసం ఆలయం విస్తరణ నిర్మాణంలో భాగంగా 36 దుకాణాలు నిర్మించి యధావిధిగా వారికి నామమాత్రపు లీజుకు ఇచ్చేందుకు గత ప్రభుత్వంలోని శాసనసభ్యుడు రమేష్ చెన్నమనేని,విటీడీఏ అధికారులు, ఆనాటి ఆలయ ఈవో సంతకాలు చేసినట్లు సమాచారం.వారి ఉపాధి కోసం 36 షట్టర్ల నిర్మాణం చేపట్టనున్నారు.



కొనుగోలు చేసిన స్థలంలో ఎనిమిది గుంటల స్థలం ప్రధాన రహదారి నిర్మాణంలో పోవడంతో పాటు ఆలయంలో క్యూ కాంప్లెక్స్ వాటికి మరో మూడు గుంటల స్థలము అవసరం ఉంది. ఇండ్ల నిర్వాసితులు నుండి కొనుగోలు చేసిన స్థలంలో కేవలం 10 గుంటల స్థలంలోనే ఆలయ నిర్మాణం జరుగుతున్న క్రమంలో మిగతా 30 గుంటలు ప్రధాన రహదారి, ఆలయంలో భక్తుల క్యూ లైన్ల కాంప్లెక్స్ 36 షెటర్ల నిర్మాణం చేపట్టేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతుంది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆలయ నిర్మాణాన్ని నిర్వాసితుల నుండి సేకరించిన ఎకరం స్థలంలో చేపడితే భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఉంటాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు దీనిపై పూర్తిస్థాయిలో చర్చించి ఆలయ విస్తరణ, అభివృద్ధిపై భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370